RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

epaper.telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి : 17 సంచిక : 75 బుధవారం , జూలై 02 , 2025 , పేజీలు -20 వెల : 5/-

# సిగాచి కంపెనీపై రేవంత్ సీరియస్



- పాశమైలారం ఘటనపై సిఎం సీరియస్
- ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకోండి
- ఇకముందు ఇలా జరక్కుండా చర్యలు తీసుకోండి
- గతంలో ఇలా జరిగిందా అన్నది ఆరా తీయండి
- ప్రమాదస్థలిని పరిశీలించి అధికారులతో సిఎం సమీక్ష

**సంగారెడ్డి,జూలై1 (తెలంగాణ పత్రిక):** పాశమైలారం ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీసారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని, గతంలో ఇలాగా ఎప్పుడైనా జరిగిందా అన్నది తెలుసుకోవా లన్నారు. ప్రమాద స్థలిని సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంఉదయం అధికారులు, మంత్రులతో కలిసి పరిశీలించారు. అనంతరం పరిశ్రమలశాఖ అధికారులు, మంత్రులతో సమీక్షించారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో పరిశ్రమలశాఖ అధికారులు, బాయిలర్స్ డైరెక్టర్స్ తనిఖీలు చేశారా? బాయిలర్లను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు



గుర్తించారా? బాయిలర్ల పనితీరుపై యాజమాన్యానికి ఏమైనా సూచనలు చేశారా? అని ప్రశ్నించారు. పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశ్రమలో గతంలో ఏమైనా ప్రమాదాలు జరిగాయా అని ప్రశ్నించారు. ఊహాజనిత సమాధానాలు చెప్పవద్దని స్పష్టం చేశారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ప్రమాద ఘటనపై నివేదిక కోసం నిపుణులను నియమించాలని

మిగతా 2లో...

## కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

- గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



**హైదరాబాద్,(తెలంగాణపత్రిక):** ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం-బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రైబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన

మిగతా 2లో...

## సిగాచి పరిశ్రమలో 45కు చేరిన మృతుల సంఖ్య

- క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమం
- కొనసాగుతున్న సహాయక చర్యలు



**పటాన్‌చెరు,(తెలంగాణ పత్రిక):** సంగా రెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి ఫార్మాస్యూటికల్ కంపెనీలో జరిగిన భారీ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్నది. రియాక్టర్ పేలుడుతో ఇప్పటివరకు 45 మంది మరణించారు. వివిధ దవాఖానల్లో మరో 31 మంది చికిత్స పొందుతున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే

మిగతా 2లో...

## తెలంగాణకు మరణశాసనం రాసిన కెసిఆర్, హరీష్ రావు

- గోదావరి మిగులు జలాలపై ఎపికి అనుకూలంగా నిర్ణయం
- రాష్ట్ర నీటి హక్కులు కాపాడడంలో కెసిఆర్ పూర్తిగా విఫలం
- కాళేశ్వరంతో లక్షకోట్లు వృధా చేసిన కెసిఆర్
- అది పూర్తి చేయాలంటే మరో 50వేల కోట్లు ఖర్చు చేయాలి
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,(తెలంగాణ పత్రిక):** తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు. రాష్ట్రానికి చెందిన నీటిహక్కులు కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాడుతూనే ఉంటామని

## తెలంగాణ రైజింగ్ – 2047‘ లక్ష్యం దిశగా సమాయత్తం

- సిఎస్‌తో మిషన్ కర్మయోగి బృందం భేటీ
- లక్ష్యసాధనకు ముందుకు సాగాలని సూచన



**హైదరాబాద్,(తెలంగాణ పత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ‘తెలంగాణ రైజింగ్ - 2047‘ లక్ష్యం దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేందుకు విభాగాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశిం చారు.మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివా లయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ ‘మిషన్ కర్మయోగి‘ అధికారుల బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో

మిగతా 2లో...

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

- దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం
- రెవెన్యూ అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,(తెలంగాణ పత్రిక):** తెలంగాణలో భూసమ స్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమ గ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. అన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను

మిగతా 2లో...

## పాశమైలారం ఘటన దురదృష్టకరం



- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి
- సహాయక చర్యలు పరిశీలించి బాధితులకు పరామర్శ
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటన

**సంగారెడ్డి,(తెలంగాణ పత్రిక):** పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటన చాలా దురదృష్టకరమైన సంఘటన అని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు 48 మంది మృత దేహాలు సంఘటన స్థలంలో లభ్యమయ్యాయని చెప్పారు. ఇంకా 11 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందన్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి తెలిపారు. మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని

మిగతా 2లో...

## ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి..

- కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి
- బిజెపిలో పాత, కొత్త భేదం లేదు
- స్థానిక ఎన్నికల నుంచి విజయం నమోదు చేద్దాం
- యువత ,మహిళలు పార్టీలోకి రావాలి
- బిజెపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు




**హైదరాబాద్,(తెలంగాణ పత్రిక):** ఎంతో మంది కార్యకర్తల త్యాగాల ఫలితంతోనే బీజేపీ ఈస్థాయికి చేరుకుందని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాను.. ప్రతి కార్యకర్త గర్వించాలి.. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు. తాను పేరుకే అధ్యక్షుడిని.. నేనెప్పటికీ కార్యకర్తనే.. మీ సేవకుడినే పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జనసంఘ్ అభ్యర్థి పోటీ చేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి.. కమ్యూనిస్టు పార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని

మిగతా 2లో...

## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- మూడేళ్లకే అది కాస్తా కూలేశ్వరంగా మారింది
- నీళ్లు ఫామ్ హౌజ్‌కు.. నిధులు కెసిఆర్‌కు
- నిజామాబాద్ సభలో మంత్రి సీతక్క ఘాటు విమర్శలు



**నిజామాబాద్, (తెలంగాణ పత్రిక):** బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని ఇంఛార్జీ మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. కేవలం కమీషన్ల కోసం కట్టిన ప్రాజెక్ట్ గురించి గొప్పలు చెప్పుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. మంగళవారం నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. 2014 తెలంగాణ

మిగతా 2లో...

## గాజాపై కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు



- తాజాగా 95మంది పాలస్తీనియన్ల మృతి
- దాడుల్లో మహిళలు, స్కూలు పిల్లల మృతి

**గాజా,(తెలంగాణ పత్రిక):** గాజాపై ఇజ్రాయెల్ దళాలు మరోమారు బాంబుల వర్షం కురిపించాయి. మంగళవారం గాజాలోని కేఫ్, పాఠశాల, శరణార్థి శిబిరాలపై వైమానిక దాడులు జరిగాయి. ఈ దాడుల్లో 95మంది పాలస్తీనియన్లు చనిపోయారు.ఈ దాడుల్లో పౌర మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పాఠశాలలు,

మిగతా 2లో...

## నగరంలో జోరువానతో రోడ్లన్నీ జలమయం

- ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డ వాహనదారులు



**హైదరాబాద్,(తెలంగాణ పత్రిక):** నగరంలో మరోసారి వర్షం బీభత్సం సృష్టిస్తుంది. నగరంలోని పలు ప్రాంతాల్లో అకస్మాత్తుగా కుండపోత వర్షాలు కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్,

మిగతా 2లో...

## అధికారుల నిర్లక్ష్యం వల్లనే పాశమైలారం దుర్ఘటన

- బాధిత కుటుంబాలకు కోటి పిరహారం చెల్లించాలి
- సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ




**హైదరాబాద్,(తెలంగాణ పత్రిక):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు సమీపంలోని పాశమైలారంలో జరిగిన పేలుడులో

మిగతా 2లో...

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



(మొదటి పేజీ తరువాయి)

## పాశమైలారం ఘటనపై సీఎం సీరియస్



సూచించారు. నిపుణులతో చర్చించిన తర్వాతే సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. కార్మికులకు బీమా సదుపాయం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమకు అనుమతులు, భద్రతా ప్రమాణాలపై ఆరా తీశారు. సిగాచీ పరిశ్రమకు సంబంధించిన మొత్తం సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పరిశ్రమల్లో తనిఖీలు చేపట్టాని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రమాద సమయంలో మానవత్వంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పరిహారం విషయంలో తీసుకున్న నిర్ణయం చెప్పాలని కంపెనీ ప్రతినిధిని అడిగారు. ప్రమాదంపై కంపెనీ యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిశ్రమలో పనిచేసే వారి నైపుణ్యాల గురించి సీఎం ఆరా తీశారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా యాజమాన్యం ఘటనా స్థలికి రాకపోవడం బాధాకరమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. ప్రమాద ఘటనను కార్మిక, వైద్యశాఖ మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సీఎం వెంట మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహా, వివేక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. నిన్న ఉదయం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో పేలుడు సంభవించిన ఘటనలో ఇప్పటి వరకు 36 మంది మృతి చెందారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

## కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047' లక్ష్యం ...

రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ ఎస్ అధికారులతో సమావేశం అయ్యింది. సమావేశంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి వారిలో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు మిషన్ కర్మయోగి చేపట్టిన శిక్షణ కార్యక్రమాలను, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ అడ్మినిస్ట్రేషన్ సభ్యులు డాక్టర్ అల్కా మిట్టల్ వివరించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ మిషన్ కర్మయోగి సహకారంతో మన రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి పలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆయా శాఖల వారీగా తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి ఈ కార్యక్రమం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు సమర్థవంతంగా అమలయ్యేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఇదివరకే తెలంగాణ రాష్ట్రంలో డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ పోలీస్ అకాడమీ, ఫారెస్ట్ అకాడమీ, ఎక్సైజ్ అకాడమీ తదితర సంస్థలు సమర్థవంతంగా పలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ సిబ్బందికి అధికారులకు మార్గనిర్దేశనం చేస్తున్నాయని సి.ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ తరపున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టామని ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక వివరించారు. అదే విధంగా సమాచార శాఖ అధికారులకు, సిబ్బందికి కూడా వృత్తి నైపుణ్యం పెంచే శిక్షణ కార్యక్రమాలు చేపడుతామని ఆమె తెలిపారు. ఈసందర్భంగా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, జిఏడి కార్యదర్శి రఘునందన్ రావు, రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ సువర్ణ, మహిళా సంక్షేమ కార్యదర్శి అనితా రామచంద్రన్, హెచ్ఎండిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సెర్ప్ సిఈఓ దివ్య, హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## సిగాచి పరిశ్రమలో 45కు చేరిన మృతుల సంఖ్య

అవకాశం ఉంది. అయితే మరణించినవారిలో ఎక్కువ మంది తమిళనాడు, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందినవారే ఉన్నారు. ఇప్పటివరకు ఏడు మృతదేహాలను గుర్తించగా, మరో 20 గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయి. సోమవారం జగన్మోహన్, రామ్‌సింగ్ రాజ్‌భర్, శశిభూషణ్ కుమార్ మృతిచెందినట్టు గుర్తించగా, తాజాగా మరో ఆరుగురి పేర్లను అధికారులు ప్రకటించారు. లగ్నజిత్ దౌరి, బి.హేమ సుందర్, రుక్సానా ఖతూన్, జి.నిఖిల్ రెడ్డి, నాగేశ్వర్ రావు, పొలిశెట్టి ప్రసన్నగా గుర్తించారు. డీఎన్ఏ పరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించే అవకాశం ఉన్నది. అయితే మృతుల సంఖ్య 55కు పెరిగే అవకాశం ఉంది. బాయిలర్ పేలడంతో మూడంతస్తుల అడ్మినిస్ట్రేషన్ భవనం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఆ శిథిలాల కింద 20 మంది కార్మికులు చిక్కుకున్నారు. వారి కోసం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, రెవెన్యూ, హైడ్రా, ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ధ్వంసమైన ఎలాంట్‌ను పక్కకు తొలగించారు. కాగా, ప్రమాదంపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం ఉదయం అధికారిక ప్రకటన చేశారు. మొత్తం 47 మంది గల్లంతయ్యారని, ఇప్పటి వరకు 26 మృతదేహాలు మాత్రమే లభ్యమయ్యాయని తెలిపారు. 20 మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయని చెప్పారు. 27 మంది కార్మికుల ఆచూకీ తెలియాలేదన్నారు. తీవ్ర గాయాలతో 35 మందికి దవాఖానల్లో చికిత్స అందుతున్నదని, అందులో 11 మంది పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. 57 మంది సురక్షితంగా ఇంటికి వెళ్లారని తెలిపారు.

## పాశమైలారం ఘటన దురదృష్టకరం

పాశమైలారంలో ఘటన స్థలాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కొత్త అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావుతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సంస్థ ఫార్మా కంపెనీలకు రా మెటీరియల్ అందిస్తుందన్నారు. గతంలో సైతం ఒక పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్ కారణంగా 11 మంది చనిపోయారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఉన్నతాధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. పరిశ్రమల్లో తనిఖీలు, లంచాల కోసం జరుగుతున్నాయా..? లేక నామ్ కే వాస్తే ప్రకారం జరుగుతున్నాయా..? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ప్రాణం కొనలేం కానీ కోసం వచ్చి.. ఇలా ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 46 మంది చనిపోవటం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు.

# తెలంగాణకు మరణశాసనం రాసిన కెసిఆర్, హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్లపై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ప్రజాభవన్ లో బనకచర్ల ప్రాజెక్టు పైనా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారు. రాష్ట్ర నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారు. కానీ వాళ్లే నష్టం చేశారు. 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని.. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని 2015లో సంతకం చేశారు. 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయి. కృష్ణా పరీవాహక ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ దక్కాలి. ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి వచ్చింది. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఏపీ మాత్రం పూర్తి చేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. నీళ్ళకు తెలంగాణ ప్రజలకు అనుబంధం ఉంది.. నీళ్లలో జరిగిన అన్యాయం పైనే తెలంగాణ ఉద్యమం కొనసాగింది.. నీళ్ల విషయంలో అందరిదీ ఏకాభిప్రాయమే.. తెలంగాణ హక్కులు కాపాడాలనేది మా ఆలోచన అన్నారు. అయితే, కేసీఆర్, హరీష్ రావుల దగ్గరే తొమ్మిదిన్నరేళ్ల పాటు నీటి పారుదల శాఖ ఉంది.. వాళ్ళ మీద పెట్టిన నమ్మకం వమ్ము చేశారు.. వాళ్ళు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకి గుది బండలాగా మారింది.. నికర జలాల మీద కేటాయింపుల్లో స్పష్టత ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇక, కృష్ణా నదిలో 811 టీఎంసీలలో 299 టీఎంసీలు తెలంగాణకు చాలు అని కేసీఆర్ సంతకం చేసి వచ్చిండు అని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. అప్పుడు కూడా మేం అభ్యంతరం వ్యక్తం చేశాం.. పరివాహక ప్రాంతాన్ని బట్టి నీటి కేటాయింపులు చేయాలని మేం వాదించాం.. 2020లో కూడా 299 టీఎంసీలు చాలు అని చెప్పారు.. కేసీఆర్, హరీష్ రావులు నీటి కేటాయింపులు చనిపించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు పూర్తి చేయలేదు.. కేంద్రానికి కూడా శాశ్వత పరిష్కారం ఇవ్వాలని ముందుకు రాలేదు.. కేసీఆర్ తన దాహం తీర్చుకోవడానికి.. కాళేశ్వరం పేరుతో అంచనాలు మార్చాడని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తి షేప్ రావాలంటే.. ఇంకో 50 వేల కోట్లు కావాలి.. లక్ష కోట్లు ఖర్చు చేసి 50 వేల ఎకరాలకు నీరు ఇచ్చారు .. 7 వేల కోట్ల కరెంట్ బిల్లులు అయ్యాయి.. మరో 118 టీఎంసీల నీటిని సముద్రంలో కలిపారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, గోదావరిని పూర్తిగా వాడుదామంటే నీళ్ల కేటాయింపు సమస్య, నిధుల సమస్య వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ చెప్పిన్న అబద్ధాలు.. మీరు జనంలోకి తీసుకెళ్లాలి అని సూచించారు. నదులు పునరుజ్జీవం కోసం కాదు.. బీఆర్ఎస్ పునరుజ్జీవం కోసం ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. అందుకు ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు.. ఫామ్ హౌస్ లో ఉండి క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపించారు. ఉమాభారతి దగ్గరికి వెళ్లి 3 వేల టీఎంసీల నీళ్ళు ఉన్నాయని కేసీఆర్ అన్నాడో అప్పుడే సమస్య మొదలైంది. చంద్రబాబు మేల్కొని.. తెలంగాణని ఇరకటంలోకి నెట్టిండు. చంద్రబాబు వచ్చినా.. జగన్ వచ్చినా.. గోదావరి నీళ్లు తీసుకుపోతామన్నారు.. రోజా ఇంటికి వెళ్ళి.. గోదావరి నీళ్లు ఇస్తామని కేసీఆర్ అన్నారు.. కేసీఆర్ వైఖరి.. మా ఇంటికి వస్తే ఏం తెస్తావు.. మీ ఇంటికి వస్తే ఏం ఇస్తావు అన్నట్లు ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వ విజయమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్న తెలంగాణ ప్రభుత్వ వాదనలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని.. అందుకే బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు తిరస్కరించిందన్నారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయమని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వాదనలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. కాగా, ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు ఇచ్చేందుకు నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని ఆంధ్రప్రదేశ్‌కు తేల్చిచెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబిలిటీ అస్సెస్ చేయాలని పేర్కొంది.

## ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి

సంబరాలు చేసుకుంటున్నామని చెప్పారు.. ఇవాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నామని రామచందర్ రావు తెలిపారు. అయితే, పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ, సిద్ధాంత బలమున్న పార్టీ.. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని తెలిపారు. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయితీ లేదు.. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే అన్నారు. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే అని రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఇక, యువకులారా.. మహిళలారా.. బీజేపీలోకి రండి అంటూ రామచందర్ రావు పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ల ఆమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయి.. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పని చేస్తాం.. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ యూనివర్సిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారు.. స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడదాం.. మీకు దమ్ముంటే.. నేరుగా ఎదురుగా పోరాడదాం.. నేను క్రిమినల్ లాయర్ ను.. ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకు వెనుకాడనని తేల్చి చెప్పారు. రామచంద్రరావు సొమ్మదినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే.. కత్తి దూయడంలో ముందుంటానని చెప్పుకొచ్చారు. ఇక, తెలంగాణ ప్రజల తరఫున అలుపెరగని పోరాటం చేస్తానని తెలంగాణ కమలం పార్టీ అధినేత తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీఎల్ సంతోష్ తదితరులు నాయకత్వంలో వారి సహకారంతో ముందుకెళ్తామన్నారు. 14 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భాజపా ఉంది. అలాంటి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడినయ్యా. తెలంగాణ అధ్యక్షుడిగా నన్ను ప్రకటించడం గర్వంగా భావిస్తున్నా కార్యకర్తగానే పనిచేస్తా. పార్టీలో నాయకులందరి సమష్టిగా పనిచేస్తారు. కొత్తపాత తేడా లేదు.. ఎవరైనా భాజపాలో చేరినప్పటి నుంచే పార్టీ వ్యక్తులు. కొత్తనీరు రావాలి. యువత, మహిళలు భాజపాలో చేరాలి. పార్టీని బలపరచాలి. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి. కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోంది. భాజపా నేతలను ట్రోల్ చేస్తున్నారు. రామచందర్‌రావు సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చా. విద్యార్థుల కోసం పోరాడి పోలీసుల దెబ్బలు తిన్నాను. ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాం. తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. ప్రజలు, కార్యకర్తలు, నేతలు కలిసి రావాలి' అని రామచందర్‌రావు అన్నారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల, డికె అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

నిర్వహించినట్లు వివరించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులు, వాటిని భూభారతి పోర్టల్‌లో నమోదు ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన వాటిని పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని మంత్రి సూచించారు. అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్‌గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో వివరాలను రాతపూర్వకంగా దరఖాస్తుదారులకు పంపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన 8,27,230 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. సర్వే నంబర్లలో లోపాలు పీఓబీ, ఆర్ఓఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అసైన్డ్, కోర్టు కేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలకు చెందిన 8.27 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిధులు, నియామకాలు అని చెప్పి నిధులన్నింటిని కెసిఆర్ కుటుంబసభ్యులు నీళ్లన్నీ ఫాంహౌస్ లోకి తరలించారని ఆరోపించారు. వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని అన్నారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇస్తుందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తోందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో కేవలం 60 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ స్థాయి తగ్గిపోతుందని కార్యకర్తలు, నాయకులను హెచ్చరించారు. ఈ నెల 4 వ తేదిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నూతన పిసిసి నియామకం తర్వాత మొదటి సారిగా రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు.



అందుకు ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపు ఇచ్చారు. ఆ రోజు ప్రతి కాంగ్రెస్ నాయకులను, పార్టీ దిశ నిర్దేశం చేస్తారని తెలిపారు. అందుకే ప్రతి నియోజక వర్గ ఇంఛార్జీలు తమ పరిధి గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులను తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు సురేశ్ షెట్కార్, సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్, మదన్ మోహన్, లక్ష్మీ కాంతారావు, సంజయ్, బల్మూరి వెంకట్, వీరం బొజ్జు, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

## గాజాపై కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు

కేఫ్‌లు, ఆహార పంపిణీ కేంద్రాలు లక్ష్యంగా దాడులు జరిగాయి. 95 మంది పాలస్తీనియన్లు చనిపోగా, వీరిలో చాలా మంది సాధారణ పౌరులు ఉన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఉన్నారు. ఉత్తర గాజాలోని అల్-బఖా కెఫెటేరియాపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 39 మంది మృతిచెందారు. డజన్ల కొద్దీ మంది గాయపడ్డారు.మృతుల్లో ఓ జర్నలిస్ట్ ఇస్మాయిల్, మహిళలు, పిల్లలు ఉన్నారు.ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఈ దాడి చేశాయి. ఈ బాంబు దాడిలో కేఫ్ నేలమట్టమైంది.భూమిలో పెద్ద గొయ్యి ఏర్పడింది. సోమవారం కూడా ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంలోని జీటౌన్ పరిసరాల్లో దాడులు చేశారు. శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ వైమానిక దాడి చేయగా 13 మందని చనిపోయారు. ఇజ్రాయెల్ సైన్యం గాజా నగరంలోని యాఫా పాఠశాలపై కూడా బాంబు దాడి చేసింది. ఇది వందలాది మంది పాలస్తీనియన్లకు ఆశ్రయం కల్పిస్తోంది. ద‌క్షిణ గాజాలోని ఓ ఆస్పత్రిపై కూడా ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడ్డాయి. వేలాది కుటుంబాలు ఆశ్రయం పొందిన దేయిర్ ఎల్-బలాలోని అల్ అక్సా ఆస్పత్రి ప్రాంగణంపై ఇజ్రాయెల్ దళాలు దాడి చేశాయి. హమాస్ మిలిటెంట్లను లక్ష్యంగా దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. పౌరులు ఉన్న ప్రాంతాల నుండి హమాస్ పనిచేస్తోందని అందువల్ల ప్రజల మరణాలకు హమాస్ కారణమని ఇజ్రాయెల్ ఆరోపిస్తుంది. దాడులు చేసే ముందు పౌరులను హెచ్చరిస్తున్నామని ఇజ్రాయెల్ తెలిపింది. ఈ దాడులపై ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. పాఠశాలలు, ఆసుపత్రులు, ఇతర పౌర ఆశ్రయాలపై దాడులు అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన అని మానవ హక్కుల సంస్థలు ,ఐక్యరాజ్యసమితి చెబుతున్నాయి. ఈ సంఘటనలు గాజాలో నెలకొన్న తీవ్ర మానవతా సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేశాయంటున్నారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్లనే పాశమైలారం దుర్ఘటన

మందికి పైగా మృతి చెందారు. ఈ ఘటనపై సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ స్పందించారు. ఈ సందర్భంగా పటాన్ చెరువు కెమికల్ ఫ్యాక్టరీలో మృతులకు కోటి రూపాయల పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ తనిఖీ విభాగాలు సరిగ్గా పని చేయక పోవడం వల్ల ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించక పోవడంతో పాటు నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రమాదం చోటు చేసుకుంది.. ఇది ఫ్యాక్టరీ యాజమాన్యం జరిపిన హత్య.. రాష్ట్రంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీలపై తనిఖీ విభాగాలను ఏర్పాటు చేయాలని సీపీఐ నారాయణ కోరారు.ట్రంప్ ఇజ్రాయిల్ ఒబేసిటీ: ఏజెంట్ ఆఫ్ అమెరికన్: అందుకే పాక్ పహల్గామ్ దాడి చేసింది.. ట్రంప్ వాదన అంతా తప్పు.అలాగే, ఏపీ సీఎం చంద్రబాబుకు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ లేఖ రాశారు. మదనపల్లి హార్సిలీ హిల్స్ రామ్ దేవ్ బాబాకు అప్పగించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. అది పతంజలి కాదు అనైతిక పతంజలి అంటూ విమర్శలు గుప్పించారు. కార్పొరేట్లకు మించిన కార్పొరేట్ రామ్ దేవ్ బాబా.. కార్పొరేట్ ముసుగులో ఉన్న దొంగ బాబాకు హార్సిలీ హిల్స్ ను రామ్ దేవ్ బాబాకు ఇవ్వడం సరైన నిర్ణయం కాదన్నారు. టూరిజం, యోగా అభివృద్ధికి ఇస్తున్నారనడం సరికాదు.. జిడ్డు కృష్ణమూర్తి ఫౌండేషన్ కి ఇచ్చి ఉంటే బాగుండేది అన్నారు. మదనపల్లి హార్సిలీ హిల్స్ రామ్ దేవ్ బాబుకు ఇవ్వడాన్ని సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.. బాబా రామ్ దేవ్ ను ఏపీకి రానివ్వమని కె. నారాయణ తేల్చి చెప్పారు.

## నగరంలో జోరువానతో రోడ్లన్నీ జలమయం

ఫిల్మ్ నగర్, కూకట్‌పల్లి, ఎల్బీ నగర్, మియాపూర్, అమీర్‌పేట, టోలిచౌకి, బీరంగూడ, పటాన్ చెరువు, బీహెచ్ఈఎల్, షేక్ పేట్, మెహిదీపట్నం, లంగర్ హౌస్, కోఠి, గచ్చిబౌలి, అత్తాపూర్ లాంటి ప్రాంతాల్లో వర్షానికి ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించిపోయింది. అయితే, వర్షం కురవడంతో ఐటీ కారిడార్ లోని ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైకి వరద నీరు వచ్చి చేరడంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయింది. రోడ్లపైకి నీరు రావడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షానికి వాహనాలు స్లోగా ముందుకు కదలడంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. మరి కొన్ని గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే, జీహెచ్ఎంసీ టాస్క్‌ఫోర్స్, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లు రంగంలోకి దిగాయి.

## 76వసంతంలోకి వెంకయ్యనాయుడు

### శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

**అమరావతి,జూలై 1:** ఏ హోదాలో ఉన్నా ప్రజాసేవే పరమావధిగా భావించడం వెంకయ్య నాయుడి ప్రత్యేకత అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారు. విశిష్ట వ్యక్తిత్వమే వెంకయ్యకు రాజకీయాల్లో ప్రత్యేకతను తెచ్చి పెట్టిందన్నారు. 76వ వసంతంలోకి అడుగు పెట్టిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లో ప్రవేశించి దేశ అత్యున్నత స్థానానికి చేరిన అరుదైన వ్యక్తి అని కొనియాడారు. వెంకయ్య మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, మరింతగా ప్రజాసేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఎక్స్‌లో సీఎం తెలిపారు.

## బాలికల హాస్టల్‌ను సందర్శించా

### అందుకే సస్పెండ్ చూస్తూ ఆదేశించాం: అనిత

**విజయనగరం,జూలై 1:** పాయకరావుపేట బీసీ బాలికల కాలేజ్ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనితకు ఊహించని ఘటన ఎదురైంది.. హాస్టల్‌లో బాలికలతో కలిసి భోజనం చేస్తుండగా.. అన్నం తన ప్లేట్ వైపు చూసి.. కొంత ఆశ్చర్యానికి గురయ్యారు.. దీంతో, విద్యార్థులు అలా నవ్వారు.. అయితే, ఇక్కడే హోంమంత్రి అనిత భోజనం చేస్తుండా.. ఆమె భోజనంలో బొద్దింక వచ్చిందనే ప్రచారం జరిగింది.. ఆ వార్తలపై హోం మంత్రి అనిత.. క్లారిటీ ఇచ్చారు.సోమవారం రోజు తాను పాయకరావుపేట బీసీ బాలికల కాలేజీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశానని తెలిపిన అనిత.. విద్యార్థులకు మంచి వసతులు కల్పించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.. పాయకరావుపేట హాస్టల్ లో మెనూ పాటించలేదు. వార్డెన్ అందుబాటులో లేరు.. హాస్టల్ లో సెక్యూరిటీ కూడా లేరు.. దీంతో, వార్డెన్ ను సస్పెండ్ చేశామని తెలిపారు.. అన్ని హాస్టల్స్ ను తనిఖీలు చేయమని అధికారులను ఆదేశించామన్నారు..

# వినూత్న ఆగ్రోటెక్ కంపెనీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**జగిత్యాల రూరల్ (తెలంగాణ దినపత్రిక) జూలై 1:** ప్రపంచ వ్యవసాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వినూత్న అగ్రోటెక్ ఎల్ ఎల్ పి కంపెనీ ప్రతినిధులు రైతుమిత్ర ఫెర్టిలైజర్స్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు ఉప్పరిపేట గ్రామ రైతులతో ఏర్పాటు చేయడం జరిగింది.వి ఏఎల్ సంస్థ జిల్లా సేల్స్ ఆఫీసర్ అనూక్ మాట్లాడుతూ రైతు సోదరులు విరివిగా రసాయన ఎరువులు వాడడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని, పంట చీడపీడలు తట్టుకునే శక్తి తగ్గిపోతుందని, దిగుబడుల పై ప్రభావం చూపుతుందని తెలియజేశారు.నేల సారం తగ్గిపోవడమే కాకుండా రైతులపై ప్రభుత్వాలపై అధిక వ్యయ భారం పడుతుంది కావున,ప్రతీ రైతు యోధ సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని, రసాయన ఎరువులు వాడ కం వ్యవసాయ అధికారులు సూచించిన మో తాదులోనే వాడుకోవాలని తెలిపారు. నారు మ డిలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై చర్చించారు.ఈ కార్యక్రమం లో రైతుమిత్ర ఫెర్టి లైజర్ ఇమ్మడి నాగస్వామి, వి.ఏ.ఎల్. సంస్థ అ నూక్, యాదేశ్గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

# కోరుట్ల త్రిశక్తి మాత ఆలయంలో ఆషాడ మాసం అమ్మవారికి బోనాలు





**కోరుట్ల (తెలంగాణ పత్రిక) జూలై 1:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా సోమవారం రోజున అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు.ఉదయం అమ్మవారికి పంచ అమృతాలతో అభిషేకాలు నిర్వహించారు.

డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించుకున్నారు.

అమ్మవారి సన్నిధిలో ప్రతిరోజు భక్తులు వచ్చి తమ కోర్కెలు తీర్చాలని కోరుకున్న భక్తుల కోరికలు తీర్చిన అమ్మవారికి భక్తితో నైవేద్యంగా బోనం సమర్పించుకున్నారు.కోరుట్ల పట్టణంలో పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని అందరి పట్ల అమ్మవారి దయ ఉండాలని భక్తులు కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్ ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్ కోశాధికారి అడువాల ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ కార్యకర్తలు కటుకం గంగారాం, చింత కింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

- ఆర్.పి.ఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్



**కరీంనగర్‌టౌన్,జూలై1(తెలంగాణపత్రిక) :** రాష్ట్రంలో నిరుపేదల కోసం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పనిచేస్తుందని. నిరుద్యోగుల కోసం, మహిళల హక్కుల కోసం, రైతు సమస్య లపై, విద్యార్థి సమస్యలపై, కార్మిక హక్కులపై నిరంతరం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్రంలో పోరాటం చేస్తుందని, సామాజిక న్యాయం కోసం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఏర్పడిందని ప్రతి ఒక్కరికి రాజ్యాంగ హక్కులు అందించే విధంగా పార్టీ పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ అన్నారు. ఈనెల 30 న కరీంనగర్ లో రాష్ట్ర సదస్సును నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కరీంనగరలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసారు. సామాజిక న్యాయం కోసం నిరుపేద ప్రజల కోసం పనిచేసే పార్టీకి అందరూ మద్దతు ఇవ్వాలని సదస్సును విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, పార్టీ అనుబంధ మహిళ సంఘాలు, కార్మిక సంఘాలకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలోరిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాజిల్లా అధ్యక్షుడు కాసిపాక అజేయ్,ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కే.శ్రీనివాస్,తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు చంటి శ్రీనివాస్, అడ్వకేట్ సుద్దాల సురేష్,సుంకే గంగయ్య, రమేష్తదితరులు పాల్గొన్నారు

# పామ్ ఆయిల్ మొక్కలు ఆయిల్ ఫెడ్ అధికారుల చే పంపిణీ



**చర్ల జులై 1 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం దానవాయి పేట గ్రామంలో ఆయిల్ ఫెడ్ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం పామ్ ఆయిల్ మొక్కల పంపిణీ చేశారు.మెగా ప్లాంటేషన్ డే సందర్భంగా జిల్లా హార్టీ కల్చర్ అధికారి కిశోర్, డివిజన్ అధికారి రాధాకృష్ణల ఆదేశాల మేరకు ఆయిల్ ఫెడ్ అధికారులు చర్ల మండలంలోని రైతులకు 100 శాతం సబ్సిడీ పై పామ్ ఆయిల్ మొక్కల పంపిణీ చేసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. చర్ల మండలంలో దాదాపు 300 ఎకరాలు సాగులో ఉండగా, విస్తీర్ణం భారీగా పెంచేందుకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలను వినియోగించుకోవాలని ఆయిల్ ఫెడ్ అధికారులు తెలిపారు. మొక్కలకే కాకుండా డ్రిప్ ఇరిగేషన్ పరికరాల పై కూడా సబ్సిడీ వస్తుందని తెలిపారు. అంతే కాకుండా ఎకరానికి రూ 4,200 లు ప్రోత్సాహకం ఇవ్వటం జరుగుతుందన్నారు. అంతర్గత పంటలపై అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారులు వికాస్ పీఏసీఎస్ చైర్మన్ ఎం శ్రీనివాసరాజు, ఆదర్శ రైతు సాగి శ్రీనివాసరాజు, రైతులు చలపతి, వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చల్లూరు పీహెచ్సీలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

- ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి గుండేటి మహేష్



**వీణవంక ప్రతినిధి, జులై 1( తెలంగాణ పత్రిక):** వీణవంక మండలం చల్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రమంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా చల్లూరు పిహెచ్సి వైద్యులు డాక్టర్ సుచిత్ర ని మర్యాదపూర్వకంగా కలుసుకోని, వైద్య సిబ్బంది సమక్షంలో షాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్ ఎస్ యూ ఐ జిల్లా కార్యదర్శి గుండెటి మహేష్ మాట్లాడుతూ.. వర్షాకాలం పట్ల సీజనల్ వ్యాధులు గురించి గ్రామాలల్లో అవగాహన కల్పించడం, ప్రజలు వ్యాధుల తగిన జాగ్రత వుండడం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలనిసూచించారు. నిత్యం గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ, వైద్య సేవలు అందిస్తున్నారని,ఆశ వర్కర్లు కరోనా సమయంలో వారు అందించిన సేవలు అమోఘమని, వెలకట్టలేమని వారి సేవలపై హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తూ, ఆశా వర్కర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పర్మిలా, ఆయుర్వేదిక్ డాక్టర్ వెంకటేశ్వర్లు,వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, దరిపెల్లి అంజలి, తోటి యువలకు మంతెన నవీన్,గుండేటి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివ పేట పట్టణమునకు చెందిన ప్రముఖ జ్యోతిష్య,వాస్తు పండితులు,పురోహితులు,దైవజ్ఞ కే శ్రీనివాసమూర్తి పంతులుకు చెన్నైకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ అందజేశారు




**సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) జూలై 1 :** గత 20 సంవత్సరాలుగా పురోహితునిగా జ్యోతిష్య,వాస్తు శాస్త్రాల ద్వారా ప్రజలకు చేస్తున్న విశేష సేవలను గుర్తించి యూనివర్సిటీ వారు శ్రీనివాసమూర్తి పంతులకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయడం జరిగింది, జూన్ నెల 28వ తేదీ చెన్నైలో మైలాపూర్ గల భారతీయ విద్యా భవన్లో జరిగిన గౌరవ డాక్టరేట్ ప్రధాన ఉత్సవ సభలో శ్రీనివాసమూర్తి పంతులకు వివిధరంగాలకు చెందిన ప్రముఖుల చేతుల మీదగా గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు, 2010సంవత్సరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఎంఏ జ్యోతిష్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సును పూర్తి చేశారు, అంతకు ముందు నుండి కూడా జ్యోతిష్య వాస్తు శాస్త్రాల ద్వారా పురోహితు నిగా సేవలు అందిస్తూనే ఉన్నారు, గత 20 సంవత్సరాలుగా సదాశివపేట పట్టణంలో మరియు పరిసర గ్రామ ప్రజలకు హైదరాబాద్ పట్నానికి చెందిన ప్రజలకు జ్యోతిష్య వాస్తు శాస్త్రాల ద్వారా పురోహితునిగా విశేష సేవలు అందించారు, గతంలో అనేక సంస్థల ద్వారా అవార్డులను శ్రీనివాసమూర్తి పంతులు పొంది ఉన్నారు జ్యోతిషరత్న,వాస్తు ప్రవీణ,జ్యోతిష్య విశారద వంటి అనేక బిరుదులు పొందినారు అంతర్జాతీయ జ్యోతిష్య ఫెడరేషన్ సంస్థలో సభ్యులుగా కొనసాగుతున్నారు, శ్రీనివాసమూర్తి పంతులకు ప్రముఖ అంతర్జాతీయ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు మరియు పరిసర గ్రామ ప్రజలు పలువురు అభినందనలు తెలియజేశారు, ఈ అవార్డు ప్రధానోత్సవ సభలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ మాజీ జడ్జి కే వెంకటేశన్, చీఫ్ జనరల్ మేనేజర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆటమిక్ ఎనర్జీ ఎన్ సెల్వరాజన్, స్పెషల్ కమిషనర్ ప్రిన్సిపల్ సెక్రటరీ రిటైర్డ్ తమిళనాడు రాష్ట్రం కే సంపత్ కుమార్, ఇండి యన్ ఆర్మీ రిటైర్డ్ లెఫ్టినెంట్ కల్నల్ గణేషన్, అడిషనల్ సూ పర్డెంట్ ఆఫ్ పోలీస్ సైబర్ క్రైమ్ రిటైర్డ్ డి తంగరాజు, అం బాసిడర్ లండన్ యూకే పరవేందర్ సింగ్ ఇంకా తదితరులు ప్రము ఖులు ఈ అవార్డు ప్రధాన సభలో పాల్గొన్నారు వారి చేతు ల మీదగా గౌరవ డాక్టరేట్ను శ్రీనివాస్ మూర్తి పంతులు అందుకున్నారు,

# చిట్టిల పేరుతో ఘరానా మోసం నలుగురు నిందితుల అరెస్ట్

- ఇద్దరు నిందితులు పరారీలో
- నిందితుల నుండి 50 ప్రామిసరీ నోట్లు స్వాధీనం
- అధిక వడ్డీలు అత్యాశకు ప్రజలు మోసపోవద్దు
- సీఐ జె.సోమనర్సయ్య



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జులై 1:** మిర్యాలగూడ డివిజన్ పరిధిలో అమాయక ప్రజలను టార్గెట్గా చేసుకొని చిట్టిల పేరుతో అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి డబ్బు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారు అలాంటి వారి పట్ల జాగ్రత్త ఉండాలని మిర్యాలగూడ టూ టౌన్ సిఐ సోమనర్సయ్య తెలిపారు.వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులను నమ్మదగిన సమాచారం మేరకు జూన్ 30 సోమవారం ఉదయం 9 గంటల సమయంలో ఫంక్షన్ హాల్ ప్రదేశానికి పోలీసులు వెళ్లగా వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించిన వ్యక్తులను పట్టుబడి చేసి విచారించగా కటకం సైదిరెడ్డి (49) అనే నిందితుడు గత కొంతకాలంగా మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ సంతోష్ రెడ్డి తదితర ఏరియాలలో బియ్యం వ్యాపారం చేస్తూ ప్రజలకు మాయమాటలు చెప్పి అధిక వడ్డీ వస్తది అని ఆశ చూపి పెద్ద మొత్తంలో చిట్టీలు కట్టించుకుని చిట్టి డబ్బులను తన సొంత ఖర్చులకు అప్పులు తీర్చుకొనుటకు వాడుకొని పథకం ప్రకారం కష్టమర్లను మోసం చేసి ముగ్గురు వ్యక్తుల సహకారంతో ఐపి పెట్టి పథకం ప్రకారం ప్రజలను చీటింగ్ చేసి పారిపోదామని భావించిన నిందితులను టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు: కటకం. సైదిరెడ్డి (49) స్వగ్రామం బొత్తలపాలెం, ప్రస్తుత నివాసం శాంతినగర్ మిర్యాలగూడ. కటకం వెంకటరెడ్డి (51) శాంతి నగర్. మామిళ్ళ వెంకన్న (40) ముత్తిరెడ్డి కుంట. గుణగంటి జానయ్య ( 52) రాంనగర్ మిర్యాలగూడ.మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు.నిందితుల నుండి 50 ప్రామిసరీ నోట్లో సుమారు 78 లక్షలు, 42 మంది బాధితుల నుండి సుమారు 58 లక్షలు వసూలు.. ప్రామిసరీ నోట్లు స్వాధీనం.ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన టూ టౌన్ పోలీసులను మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో మిర్యాలగూడ టూ టౌన్ సిఐ జే.సోమనర్సయ్య ఎస్సైలు బి.రాంబాబు డి.హరీష్ రెడ్డి, స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# స్వర్ణకారు వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి డిమాండ్

- మలబార్ గోల్డ్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వ మద్దతును ఉపసంహరించుకోవాలి
- స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 1:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మలబార్ గోల్డ్ కార్పొరేట్ సంస్థ సుమారు రూ"700 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న కర్మాగారం రాష్ట్ర ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభించబోతుండడాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం తీవ్రంగా ఖండిస్తున్నాం. విలేకరుల సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలా చారి గారు మాట్లాడుతూ చేతి వృత్తులకు చేయూతను అందించవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంటూ తరతరాలుగా కులవృత్తులను నమ్ముకున్న స్వర్ణకారుల బ్రతుకులను చిన్నాభిన్నం చేసే ఇలాంటి నిర్ణయాల వల్ల మా స్వర్ణకార వృత్తిదారులు ఇంకా పనులు కోల్పోయే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు.

ఓవైపు కా ర్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా వృత్తులు కోల్పోయి మా స్వర్ణకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఓవైపు పెరు గుతున్న బంగారం ధరల మూలంగా పనులు లేక ఇప్పటికే అనేకమంది స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్న తరు ణ ంలో ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి చర్యలను మేము తీవ్రం గా ఖండిస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ జ్యువెలరీ వ్యవ స్థకు అందించదలచుకున్న మద్దతును ఉపస ంహరించుకొని స్వ ర్ణకార వృత్తిదారులకు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది.

# జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- ఆశా వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి
- ఆషా వర్కర్స్ సమ్మె నోటీసు
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్



**సదాశివపేట, జూలై 1, (తెలంగాణ పత్రిక) :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ స్కీం వర్కర్స్ కు పిలుపు ఇచ్చారు.మంగళవారం రోజు సదాశివపేట పట్టణంలో ఉన్న వైద్యాధికారి కి ఆషా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇచ్చారు.ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని స్కీం వర్క్ ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆశా వర్కర్ల పట్ల సమ్మతితల్ల ప్రేమ చూపిస్తుంది అన్నారు ఆశా వర్కర్లకు పని భారం ఎక్కువై పనికి తగ్గ ప్రతిఫలం రావడం లేదు అని అన్నారు అదనపు పనితో ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి కార్మిక హక్కులు కాపాడాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఈనెల తొమ్మిదో తారీఖున దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్స్ అందరూ పాల్గొని ప జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

కార్యక్రమంలో ఆషా వర్కర్స్ యూనియన్ లావణ్య స్వప్న శ్రీవాణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గుప్పుమంటున్న నాటు సారా

- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు



**తల్లాడ, (తెలంగాణపత్రిక) జూలై -1:** మండలంలో ఆగని నాటు సారా మారుమూల ప్రాంతంలో నాటు సారా విచ్చలవిడిగా తయారు చేస్తున్నారు తక్కువ ధర లభించుటతోపాటు ఎక్కువ మత్తును ఇస్తాడంతో మద్యానికి బానిసలు అవుతున్నారు దీనివలన ప్రజల ఆరోగ్యం దెబ్బతినే ఎక్కువ అవకాశం ఉంది ఈ విక్రయాలుకల్లూరు మండలం హనుమా తండలో జోరుగ నాటు సారా విక్రయిస్తున్నారు అక్కడి నుంచి తల్లాడ మండలం లో పాయపూర్ ప్లాస్టిక్ కవర్లు ద్వారా సప్లై చేస్తు న్నారు. పట్టించుకోని ఎక్సైజ్ శాఖా నాటుసారా ఇంతల తయారు చేస్తుంటే పట్టించుకోని వైనం ప్రజలకు అనుమానలు ఎక్కువ మొత్తంలో ముడుపులు అందుకుంటున్నారు అని ప్రజల లో ఆరోపణలు.దీని పై ఎక్సైజ్ శాఖ అధికారులు దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# తహసిల్దార్ కు సన్మానించిన విశ్వకర్మ సంఘంసభ్యులు



**రాయికల్ జులై 1 (తెలంగాణ ప్రతిక):** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ శ్రీరాముల నాగార్జున కు శాలువాలతో ఘన ంగా సన్మానించారు.. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సం ఘం అధ్యక్షులు చందనగిరి రమేష్, ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి ఎదురుగట్ల రవీందర్, కార్యవర్గ సభ్యులు కొడిమ్యాల శంకరయ్య, మండ లోజీ శ్రీని వాస్, కొమురవెల్లి రాజేందర్, శ్రీపాద లక్ష్మీనారాయణ, కడార్ల చంద్రశేఖర్, ఇనుగుర్తి రవీందర్, కొడిమ్యాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ నిస్తారు



- మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు

**రాయికల్ జులై 1(తెలంగాణ ప్రతిక):** తల్లిదండ్రులు జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మ నిస్తారని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు.మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శశికాంత్ రెడ్డి,డాక్టర్ సురేందర్,డాక్టర్ అనిల్,డాక్టర్ సృజన, డాక్టర్ ఉదయ్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ బెక్కం తిరుపతి,ఆర్.ఎం.పి మండలోజు శ్రీనివాస్ లను సాల్వాల ,మెమోటోలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యరంగంలో డాక్టర్ల నిస్వార్థ,అమూల్యమైన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచిం చారు. అనంతరం నూతన లయన్స్ క్లబ్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా జెండా ఆవిష్కరించి సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. నేషనల్ పోస్టల్ వర్కర్స్ డే, చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా రాయికల్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగస్తులను, చార్టెడ్ అకౌంటెంట్లను సాల్వాల,మెమెంటో తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్, ప్రధాన కార్యదర్శి బొడగం అంజిరెడ్డి రెడ్డి,కోశాధికారి బెక్కం తిరుపతి,ఉపాధ్యక్షులు వాసం



స్వామి,మాజీ జడ్ సీలు బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్, కాటిపెల్లి రామ్ రెడ్డి,మాజీ అధ్యక్షులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్, కొమ్ముల ఆదిరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు వాసం ప్రసాద్,కటుకం కళ్యాణ్,నిమ్మల వెంకట్ రెడ్డి,కట్ల నర్సయ్య,కనపర్తి శ్రీనివాస్,జిల్లాల సూర్యం,మోర రామ్మూర్తి,బాలే నిఖిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్

# దేవత మూర్తుల ప్రతిరూపాలే వైద్యులు

- ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు
- వైద్యులకు ఘన సన్మానం
- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి







**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 1:**మి ర్యాలగూడ పట్టణంలో జాతీయ వైద్యుల దినో త్సవ వేడుకలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు.పలువురు సీనియర్ ప్రభుత్వ ప్రైవేటు,వైద్యులను సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి ఎమ్మెల్యే సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద వానికి మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కనిపించే దేవులుగా వైద్యులను ప్రజలు నమ్ముతారని వారి నమ్మకాన్ని ఉమ్ము కాకుండా నిస్వార్థ సేవలు అందించి పేదవారికి మెరుగైన వైద్యం అందేలా కృషి చేయాలన్నారు.కోవిడ్ సమయంలో కన పడని శత్రువుతో యుద్ధం చేసిన యోధులు వైద్యులని కొనియాడారు. మిర్యాలగూడ నియో జకవర్గంలో ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మెరుగైన వైద్యం పేదలకు అందేలా ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలిపారు.ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేసే క్రమంలో వంద పడకలతో నిర్మిస్తున్న నూతన భవనాన్ని తాము అధికారంలోకి వచ్చిన తరువాత 200 పడకల ఆసుప తిగా పెంచి నిర్మాణం భయ పడుతు న్నామన్నారు.నియోజకవర్గంలో పీజీ కళాశాల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ పెద్దలను ఒప్పించి తెప్పించామన్నారు....బ్లడ్ బ్యాంక్ ఏర్పా టుకు అనుమతులు తీసుకువచ్చా మని,త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. వైద్యు లకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మిర్యా లగూడ చరిత్రలోనే మొట్టమొదటిసారి డాక్టర్స్ డే ను నిర్వహించి సీనియర్ వైద్యులను సన్మాని ంచడం పట్ల వైద్యులు ఎమ్మెల్యేను అభినం దించారు.ఈ కార్యక్రమంలో నియోజ కవర్గం లోని ప్రైవేట్,ప్రభుత్వ వైద్యులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలతోనే పార్టీ విస్తరణ సిపిఎం శ్రేణులు ప్రజలతో మమేకంకావాలి

- అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి
- రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య



**పినపాక,, జూలై 01(తెలంగాణ పత్రిక) :**మతోన్మాదం కార్పొరేట్ రాజకీయ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు మణుగూరు శ్రామిక భవనం లో మండల స్థాయి శిక్షణా తరగతులు రెండవ రోజు మంగళవారం పార్టీ నిర్మాణం పని పద్ధతులు అంశంపై బోధించారు సంద ర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు తద్వారా పార్టీ విస్తరణ పెరుగుదల ఉంటుందన్నారు ప్రజా సమస్యలపై ప్రజలను ఐక్యం చేయాలన్నారు మతం పేరుతో జరిగే విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాలలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు బిజెపి మతం పేరుతో ప్రజలను విభజించు పాలించు అనే బ్రిటిష్ విధానాన్ని అమలు చేస్తుందని విమర్శించారు ప్రతి అంశాన్ని మతం రంగు పులిమి తమ పార్టీ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకుంటూ ప్రజల మధ్య చీలికలు తెస్తున్నారని ,దేశ సంపదను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతూ పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు ప్రస్తుత రాజకీయాలు వ్యాపారం అయిపోయిన సందర్భంలో కులమత రాజకీయాలు ముందుకు వస్తున్న నేపథ్యంలో స్వచ్ఛమైన రాజకీయాల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు రాజకీయాలలో విలువలు బతికే ఉన్నాయని నమ్మకం ప్రజలకు కల్పించాలన్నారు రాజకీయాలలో విలువలకు నిలువుటదంగా కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయని విశ్వాసాన్ని ప్రజలలో రేకెత్తించాలని తెలియజేశారు వర్గ పోరాటాలకు ఆటంకంగా ఉన్న మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాన్ని ఐక్యం చేయాల్సిన బాధ్యత వారిలో మతోన్మాదానికి వ్యతిరేకంగా సైద్ధాంతిక అవగాహనను పెంపొందించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందని గుర్తు చేశారు మత రాజకీయాలపై ప్రజలను విభజించాలని చూస్తున్న వారికి ప్రజా సమస్యలను తీసుకొని పోరాటల ద్వారా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు స్థానిక సమ స్యలపై పోరాటాలు చేస్తూ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా పోరాటకాలు చేయాలని పిలుపునిచ్చారు ఇందిరమ్మ ఇల్లు ప్రచార ఆర్భాటమే తప్ప ఆచరణ కనబడట్లేదని ఆరోపించారు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసేదాకా పోరాటాలను నిర్వహించాలన్నారు మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు కొడిశాల రాములు మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న పిట్టల నాగమణి మడి నరసింహారావు బొల్లం రాజు కార్యవర్గ సభ్యులు తోట పద్మ కోండ్రుగౌరీ పల్లపు నాగేశ్వరరావు కుంజరాజు గుండె భీమయ్య నాయకులు తాటి నరసింహారావు ఆర్ శ్రీను మాజీ ఉపసర్పంచ్ బోడా నాగమ్మ దొడ్డి నిర్మల సారిక రామగిరి రమాదేవి నైనారపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## మానవాళికి ప్రాణవాయువుని అందించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య పుట్టినరోజున



**తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జులై 1 :**శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో మొక్కలు నాటిన ఖమ్మం నరసింహారావు ఖమ్మంలోని స్థానిక ఆర్టీవో కార్యాలయ ఆవరణంలో కోటిమొక్కల స్ఫూర్తి ప్రదాత వనజీవి రామయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరి ంచుకొని శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ వారి తో కలిసి కార్యాలయ సిబ్బందితో ఆర్డీవో నరసింహారావు . తాప్సిల్ హుస్సేన్ అర్బన్ సైదులు శ్రీకాంత్ మరి యు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ ప్రధాన కార్య దర్శి మొగిలిచర్ల వెంకటేష్ గౌరవ అధ్యక్షులు నాంపల్లి పాపారావు గౌరవ సలహా దారువిద్యా సంస్థల చైర్మన్ దారిపల్లి కిరణ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్ సమన్వయకర్త కొత్తపల్లి సరవయ్య సలహాదారు కాంపాటి హను మంతరావు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షులు రాచర్ల రాజు యూత్ సభ్యులు కానుగుల వేణు ఆర్డీవో కార్యా లయ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగ రామయ్య సేవలు పలువురు అధికారులు స్మరించుకున్నారు

## ఘన్ముక్ల లో మందుబాబులకు అడ్డగా మారిన వైకుంఠధామం ఖాళీ మద్యం సీసాలతో దర్శనమిస్తున్న స్మశాన వాటిక



**వీణవంక ప్రతినిధి, జులై 1( తెలంగాణ పత్రిక):**వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామ పరిధిలో కిలోమీటరాన్నర దూరంలో, మోడల్ స్కూల్ కు ఎదురుగా కూతవే టు దూరంలో 12 లక్షల 60 వేల రూపాయలతో అంగరంగ వైభవంగా నిర్మించిన వైకుంఠధామం, నిరుప యోగంగా మారి, మందుబాబులకు అడ్డాగా మారింది. గ్రామస్తులు మాట్లాడుతూ.. నిరుపయోగంగా మారడానికి కారణం.. గ్రామానికి కిలోమీటరాన్నార పైగా దూరం ఉండడమే కారణమని, అంతేకాక, వైకుంఠధామాలకు రక్షణలు కరువయ్యా అని, లక్షలు పెట్టి లక్షణంగా నిర్మించారని, తాగుబోతులకు, విలాసాలకు అడ్డగా మారాయని, ప్రభుత్వ అధికారులు, వైకుంఠధామాల రక్షణలో గేట్లకు తాళాలు ఏర్పాటు చేయాలని, ఉపయోగంలోకి తీసుకు రావాలని, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో గ్రామాధికారులకు సూచనలు,సలహాలు చేస్తూ, వైకుంఠధామాలను సంరక్షణ చేస్తూ,మందు బాబుల అడ్డాలను నిరోధించాలని, అవసరమైతే పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని,గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ షాక్ తో గేద మృతి

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 1 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన పెంజర్ల ఎల్లయ్య అనే రైతు యొక్క పాడి గేదె సోమవారం రోజున ప్రమాదవశాస్తు విద్యుత్ షాక్ తో మృతి చెందింది బాధితుడు బోరున విలపిస్తూ తన కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నాడు



# స్కంద షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్యం స్వామికి అభిషేకాలు




**వేములవాడ, జులై 01 తెలంగాణ దినపత్రిక:** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మ ణ్యస్వామికి స్కంద షష్టి సందర్భంగా అర్చకులు అభిషేక పూజ నిర్వహించారు. భక్తులు రూ.251 రుసుము చెల్లించి అభిషేక పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో చేసినట్లు భక్తులు తెలిపారు. ఈ ప్రత్యేకమైన మంగళవారం రోజు సుబ్రహ్మణ్యేశ్వరునికి అభిషేక పూజలు చేస్తే కోరిన కోర్కెలు తీరుతాయని అర్చకులు పేర్కొన్నారు.

## ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాశీలో వేములవాడ సత్రం



**వేములవాడ జూలై 01 తెలంగాణ దినపత్రిక :**ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాశీ లో "వేములవాడ సత్రం " నాలుగవ వ స్లాబ్ నిర్మాణం విజయవంతంగా వేయడం జరిగింది అని తెలియజేస్తూ సత్ర కమిటీ సమిష్టి కృషి తో మరియు దాతృ ఓత్వం కలిగిన బూరీ విరాళం దాతల సహకారంతో ఆ రాజ రాజేశ్వర స్వామి అనుగ్రహం తో ఆ కాశీ విశ్వేశ్వరుని ఆశీస్సులతో గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ బ్రిక్ వర్క్ పనులు కూడా చురుకుగా వుత్సహంగా కొనసాగుతుంది అని తెలియజేస్తూ పాలక వర్గ సభ్యులకు కార్యవర్గ సభ్యుల కు కో ఆప్షన్ సభ్యులకు నిత్యాన్న దాతలకు, ముఖ్యంగా చొప్పున అఫ్ రూం దొనర్స్ ,ఫుల్ రూం డోనార్స్ లకు గది నిర్మాణ. దాతలకు శాశ్వత నిత్యాన్న దాతలకు స్థల దాతలకు గురు డైనింగ్ హాల్ దాతలకు మీకు మీ కుటుంబ సభ్యులకు ఈ సారి ఈ రోజు కార్యక్రమం లో పాల్గొన్న సత్రం అధ్యక్షులు కృషి రత్న బుస్స శ్రీనివాస్ గారు , నిర్మాణ కమిటీ కో చెర్మెన్ కాసనగొట్టు గౌరయ్య నిర్మాణ కమిటీ సభ్యులు కటుకం సత్తెన్న మన బిల్డర్ మిశ్రా కాశీ సత్రం ఇంఛార్జి జూలూరి మహేందర్ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది అని తెలియజేస్తూ సత్ర అభివృద్ధి లో కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ఆ రాజ రాజేశ్వర స్వామి అనుగ్రహం కలిగి ఆ కాశీ విశ్వేశ్వరుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని లైఫ్ టైమ్ జీవిత కాలం మీరు చేసే ప్రతి పని విజయవంతం కావాలని సత్ర కమిటీ తరపున

మీ ఆశీస్సులు కోరుకుంటూ , కృషి రత్న మీ బుస్స శ్రీనివాస్ అధ్యక్షులు

ఎస్ ఆర్ ఆర్ కె ఆర్యవైశ్య వాసవి నిత్యా న్న సత్రం వేములవాడ

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- అందజేసిన తూడి లచ్చన్న



**గంగాధర(తెలంగాణపత్రిక,జులై,01) :**కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మల్లాపూర్ గ్రామనికి చెందిన కోలేపాక మల్ల య్య, గ్రామపంచాయతీ సిబ్బంది అనారోగ్యం తో మరణించడం జరిగింది విషయం తెలు సుకున్న తుడి లచ్చన్న, దహన సంస్కారాల కోసం ఆ కుటుంబానికి తనవంతు సహాయంగా 5000 రూపాయలు అందించారు.

# వేగంగా ఇందిరమ్మ ఇండ్ల పనులు

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారి ఆదేశాల మేరకు



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ-జులై 01 :-**ఉట్నూర్ మండలం దంతానపల్లి గ్రామం లోఇందిరమ్మ లబ్ధిదారులు జెల్ల లక్ష్మి ప్రసన్న కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే కి,రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన ఇందిరమ్మ లబ్ధిదారులు భూమి పూజా చేసిన టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మొహమ్మద్ ముబీన్ గ్రామపంచాయతీ కార్యదర్శి అరవింద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మతిన్ ముజహిద్ ప్రవీణ్ అర్బజ్ ఖాన్ లక్ష్మారెడ్డి పోలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 170 మంది విద్యార్థుల చేరికల సంబరాలు



**కోదాడ : జూలై 01 ( తెలంగాణ పత్రిక) :**ప్రైవేటు బడి వద్దు, సర్కారు బడి ముద్దు అంటూ పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 170 మంది విద్యార్థులు చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఘనంగా సంబరాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు బి.సుశీల బాయ్ మాట్లాడుతూ గత సంవత్సరం విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభను కనబరిచినందుకు గాను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మంచి విద్యను బోధించిన ఫలితమే చేరికలకు నిలవెత్తు సాక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 1 :**జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలో మంగళవారం రోజున జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్ పలు ఎరువుల దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు అందులో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్స్ పోతారం, పిఎసిఎస్ గంభీర్ పూర్, పిఎసిఎస్ పోసానిపేట, పిఎసిఎస్ దూలూరు, గ్రోమోర్ సెంటర్ కథలాపూర్ నందు తనిఖీ చేసి ఎరువుల నిల్వలను గమనించి తగు సూచనలు చేశారు రిజిస్టర్లు మరియు బిల్ బుక్కులు తనిఖీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారులతో పాటుగా మండల వ్యవసాయ అధికారి పాల్గొనడం జరిగింది

# చినుకు పడితే కరెంట్ కట్

- విద్యుత్ శాఖ అధికారులు

**ఏన్కూర్ (తెలంగాణ పత్రిక)జూలై 01:**మండల కేంద్రానికి దగ్గరలోనే వున్నా ఇందిరానగర్ కాలనీ లో ఈదురు గాలులతో దుమారాలతో చినుకు పడితే కరెంట్ కట్ రాత్రి అయితే చాలు ఏక్షను కరెంటు తీస్తారో తెలియని అయోమయంలో , ఒక్కోసారి రాత్రంతా విద్యుత ఉండకపోవడంతో ప్రజలు జాగారం చేయాల్సి దుస్థితి నెలకొంటుంది .చిన్న పిల్లలతో దోమలతో ఇబ్బందులు పడుతున్నామని ప్రాంతంలో కరెంటు సమస్యలు వస్తే విద్యుత్ శాఖ పట్టించుకోవడం స్థానికులు తెలిపారు ఏది ఏమైనా అప్పటికి విద్యుత్ సమస్యని పూర్తిస్థాయిలో పరిష్కారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అసిస్టెంట్ పులి లచ్చయ్య ఉద్యోగ విరమణ



**కొడిమ్యాల జూలై 01 తెలంగాణ పత్రిక :**కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పూడూరు సబ్ సెంటర్ లో విధులు నిర్వహిస్తున్న మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పులి లచ్చయ్య ఉద్యోగ పదవి విరమణ సన్మాన మహోత్సవం.ఈరోజు ఉద్యోగ పదవి విరమణ పొందిన పులి లచ్చయ్య మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ నరేష్, డాక్టర్ పరమేశ్వరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, సూపర్వైజర్లు వెంకట నరసమ్మ,అలివేలు ఫార్మసీ ఆఫీసర్, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్,హెల్త్ అసిస్టెంట్లు వేణు,విష్ణువర్ధన్,సుదర్శన్ ఏఎన్ఎంలు,ఆశాలు మరియు రహీం,సిబ్బంది అందరూ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

# ఘనంగా ఏఎస్ఐ రవి, కోర్టు పిసి శ్రీనివాస్ కు ఆత్మీయ వీడ్కోలు పలికిన వీణవంక పోలీసుల బృందం




**వీణవంక ప్రతినిధి, జులై 1( తెలంగాణ పత్రిక) :**వీణవంక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రవి, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా తమ యొక్క విశిష్ట సేవలు అందించి, సోమవారం పదవీ విరమణ పొందారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మి నారాయణ , వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, పోలీస్ సిబ్బంది, వారి యొక్క కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ లు పాఠశాలలను తనిఖీ చేయాలి డీఈఓ వెంకటేశ్వర్లు



**సంగారెడ్డి జూలై 1 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి :**ప్రభుత్వ పాఠశా లాలను ఎంఈవోలు రెగ్యులర్గా తనిఖీలు చేయాలని జియో వెంకటేశ్వర్లు సూచించారు. సంగారెడ్డి లోని కార్యాలయంలో ఎంఈఓ లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. కొత్తగా పాఠశాలలో చేరిన విద్యార్థుల వివరాలను ఆన్లైన్లో వెంటనే నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా చూడాలని పేర్కొన్నారు. అలాగే నాణ్యమైన భోజనం వసతి సౌకర్యాలు కూడా చూసుకోవాలని ఎంఈఓ లకు తెలపడం జరిగినది. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో రెగ్యులర్గా తనిఖీలు చేసి ఎంఈవోలు వెంటనే సమయపాలన పాటించి ఉపాధ్యాయులు ఎలా పని చేస్తున్నారు అనేది ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని ఆయన తెలిపారు. కొత్తగా చేరిన విద్యార్థులను మంచి చదువు నేర్పేందుకు ఉపాధ్యాయులు సహకరించాలని ఆయన సూచించారు.

## ప్రభుత్వ వైద్యాధికారికి ఘన సన్మానం
### లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి ఆధ్వర్యంలో



**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 1:** కోటగిరి మండల కేంద్రంలోని లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి అధ్యక్షులు పత్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ 320 డి గవర్నర్ అమర్నాథ్ పిలుపుమేరకు మంగళవారం నాడు డాక్టర్స్ డే సందర్భంగా కోటగిరి మండల ప్రభుత్వ వైద్య అధికారికి డాక్టర్ సుప్రియతో పాటు ఏఎన్ఎం ప్రమీలకు శాలువాతో ఘనంగా సన్మానించి జాతీయ వైద్యుల దినోత్సవ (డాక్టర్స్ డే) శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లైన్స్ క్లబ్ ఆవరణలో శ్రమదానం చేసి ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్ల పంపిణీ చేశారు. వన మహోత్సవంలో భాగంగా లైన్స్ క్లబ్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ చైర్మన్ కూచి సిద్దు లైన్స్ క్లబ్ గోగినేని సభ్యులు హనుమంతరావు నార్ల శ్రీనివాస్ నిశాంత్ గుప్తా అనిల్ కుమార్ ఉదయ్ భాస్కర్ బీర్కూర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై ఎమ్మెల్యే మట్టా దంపతుల దిగ్భ్రాంతి



**సత్తుపల్లి, జులై 01 (తెలంగాణ పత్రిక) :**సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని ఓ రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదం పై ఎమ్మెల్యే మట్టా రాగమయి దయా నంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తుల యొక్క కుటుంబాలకి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కష్టపడే కార్మికులు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం మమల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది అన్నారు. తీవ్రగాయాలపాలైన క్షతగాత్రులకు ప్రభుత్వ మెరుగైన వైద్య చికత్స అందిస్తుందని అని కోరారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 01 (తెలంగాణ పత్రిక) :**జాతీయ వైద్యుల దినోత్స వాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి సూపరింటెండెంట్ స్వప్న రాథోడ్ తో పాటు ఇతర వైద్యులను సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ వైద్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రజలందరి ప్రాణాలను కాపాడడానికి,ప్రజల ఆరోగ్యాలని ఎల్లప్పుడూ కాపాడేందుకు ఎంతోగానో శ్రమించేది వైద్యులే అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు రామకోటేశ్వరరావు, స్వప్న,సంతోష్,ఆరోగ్య మిత్ర కాటమయ్య గౌడ్,సీనియర్ జర్నలిస్ట్ దూడల సాగర్ గౌడ్, సిబ్బంది గణేష్, ఊర్మిల, ప్రమీల ,లక్ష్మారెడ్డి, జయమ్మ, అనిత,శ్రావణ్ ,మైల నాగరాజు,కొలనుపాక మాజీ వార్డ్ మెంబర్ పుప్పాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరిలో ఘనంగా డాక్టర్స్ డే





**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 1 :**కోటగిరి మండల కేంద్రంలో అభయహస్తం సొసైటీ, భవాని లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరి ంచు కొని సంజీవని ఆసుపత్రి వైద్యురాలికి శాలు వాతో ఘనంగా సన్మానించి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వ్యవసాయ మహిళా రైతుల పొలాల వద్దకు వెళ్లి టిఫిన్ టీ ని పంపిణీ చేశారు.నేడు రైతంగానికి వ్యవసాయ రైతు కూలీలే ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్ మండల సిపిఐ పార్టీ కార్యదర్శి విట్టల్ గౌడ్ భవాని లైన్స్ క్లబ్ అధ ్యక్షుడు అశోక్ గౌడ్ కార్యదర్శి సాయిబాబా గౌడ్ ట్రెజరర్ బర్ల మధు సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గుర క శంకర్ గౌడ్ అభయ హస్తం ఫౌండేషన్ యూత్ సభ్యులు చిత్తరి నరేందర్ హస్గుల విజయ్ ఇందూరు సాయిలు పడిగేల సాయిబాబా హంగార్గ శ్రీకాంత్ ప్రవీణ్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానించిన మట్టా దంపతులు



**సత్తుపల్లి, జులై 01 (తెలంగాణ పత్రిక) :**సత్తుపల్లి పట్టణ పరిధిలోని కృషి బైపాస్ రోడ్డు లో ఉంటున్న డాక్టర్ మట్టా దయానంద్ మిత్రులు నాచారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యా యులుగా పనిచేసి ఇటీవల పదవీ విరమణ పొందిన పుచ్చకాయల సత్యనారాయణరెడ్డి ని సత్తుపల్లి వారి నివాసంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగ మయి దయానంద్ గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు. వెంకటేశ్వర టాకీస్ రోడ్డుకు చెందిన గండుగులపల్లి జిల్లా పరిష త్ పాఠశాల ఉపాధ్యాయునిగా పనిచేసి ఇటీవల పదవి విరమణ పొందిన నరసింహారావు ని వారి నివాసంలో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# నిరుపయోగంగా డంపింగ్ యార్డులు

- కానరాని సేంద్రియఎరువులు,వానపాముల ఉత్పత్తి
- ప్రజాధనం వృథా పట్టించుకోని అధికారులు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 1 :**ప్రభుత్వ పథకం ఏదైనా రూపకల్పన జరగాలంటే ఆ పథకంపై ప్రభుత్వ శాఖల్లోని ఎందరో మేధావుల మేధో మథనం అనంతరం సాధ్యాసాధ్యాలు, కలిగే లాభ నష్టాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి అమలు పరుస్తుంది. ఇక ఆ పథకం అమలు పరచడం తో పాటు ప్రజా క్షేత్రం లోకి తీసుకువెళ్లడం, పథకాల అమలు తో లబ్ధి పొందడం పూర్తిగా సంభందిత శాఖల పై స్థాయి అధికారుల నుంచి అట్టడుగు స్థాయి వారి పై ఉంటుంది.అలాంటి పథకం గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు పరిచి అటు ప్రజలకు ఇటు రైతులకు లబ్ధి చేకూర్చింది.అప్పటి ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ఇంటింటి నుంచి చెత్తను సేకరించేందుకు ట్రాక్టర్లను అందించి ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డు తో పాటు సెగ్రిగేషన్ షెడ్లను ఏర్పాటు చేసింది.రోజూ లేదా రోజు విడిచి రోజు ప్రతి ఇంటి నుంచి సేకరించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా సెగ్రిగేషన్ షెడ్డు కు తీసుకువెళ్లి తడి పొడి చెత్తను వేరు చేయడంతో పాటు కంపోస్టు ఎరువు తయారీకి రూపకల్పన చేసి అమలు పరుస్తూ మంచి ఫలితాలను రాబట్టింది.ఈ ప్రక్రియలో తడి చెత్తను షెడ్డులో డీకంపోస్టు చేయడం తో చెత్త రెండు రోజుల్లో పూర్తిగా కుళ్లి పోతుంది.దీనిని సెగ్రిగేషన్ షెడ్డులో ఉన్న బెడ్ పై వేయడంతో అప్పటికే బెడ్ లో ఉన్న వానపాములు చెత్తను సేంద్రీయ ఎరువులు గా మారుస్తాయి.సేంద్రీయ ఎరువుల తయారీకి ఉపయోగపడే వాన పాములకు పోషకాలను కూడా అందిస్తారు.వానపాములు తడి చెత్తను పూర్తిగా సేంద్రీయ ఎరువుగా మారుస్తాయి. ఇలా వారంలో దాదాపు ఒకటి నుంచి 2 క్వింటాళ్ల సేంద్రీయ ఎరువు తయారవుతుంది. తయారు చేసిన సేంద్రీయ ఎరువులను 20,50 కిలోల బస్తాలలో విక్రయిస్తారు అలాంటి సెగ్రిగేషన్ షెడ్లను ఉపయోగంలోకి తీసుకు రావాలని రైతులకు లాభాలు చేకూర్చే సేంద్రియ ఎరువుల తయారీ పునరావృతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి
## సిఐటియు మేడ్చల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



**మేడ్చల్ జూలై 01 (తెలంగాణ పత్రిక):** జూలై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు మేడ్చల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించిన నాయకులు. ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ చెంద్రశేఖర్ లు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఎ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నదని. కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకొన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కొడ్లను ముందుకు తెచ్చి, వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్ళుగా కార్మికవర్గం చేస్తున్న ఆందోళనా, పోరాటాలతో లేబర్ కొడ్లు అమలు 5 సంవత్సరాలు ఆలస్యమైనా, ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నది. 2025-26 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని సామాజిక సంక్షేమానికి కోతలు పెడుతూ సామాన్యులపై భారాలు మోపి, కార్పొరేట్ గుత్త సంస్థలకు, పెట్టుబడిదారులకు వేల కోట్ల రాయితీలు ప్రకటించిందని అన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా, ఈ సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చే ఆర్థిక విధానాలను విచక్షణారహితంగా అమలు చేస్తున్నదని కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించు కొనేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు 2025 జులై 09న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయి అని అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మికవర్గం జులై 09న జరిగే సమ్మెకు సమాయత్తం కావాలని, సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు, ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వలన 5%గా వున్న పెట్టుబడిదారుల వద్ద 70% ఆదాయం పోగుపడగా, 50% ప్రజల వద్ద కేవలం 3% మాత్రమే వుండి రోజు గడవడమే కష్టంగా మారిందని పేదరికం 17% పెరిగిందని, పెరిగిన ద్రవ్యోల్బణం, పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు కార్మిక, పేద ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 12,790 గ్రామ పంచాయితీల్లో సుమారుగా 60,000 మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డ్రైనేజి, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంఠ ధామాలు తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారీగా పనులు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా సేవలందిస్తున్నారు. ఏళ్ళ తరబడి పనిచేసిన వారికి పని భద్రత, పర్మినెంట్, కనీస వేతనాలు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, ప్రమాదబీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను సమర్థవంతంగా నడిపేందుకు, మారుమూల ప్రాంతాల ప్రజల సమస్యలను సులభంగా పరిష్కరించేందుకు, ప్రభుత్వ ఫలాలను అందరికీ అందించేందుకు స్థానిక సంస్థలను ఏర్పాటు చేశారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన స్థానిక సంస్థల అభివృద్ధికి, జనాభా ఆధారంగా నిధులు కేటాయించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయి అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఎంపీ. నరేష్, దేవేందర్, సుధాకర్, బాణ్య, లక్ష్మణ్, పరశురామ్, నర్సింహా, కృష్ణ, వెంకటేష్, నర్సింగ్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి : జస్టిస్ షమీమ్ అక్తర్





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 01 (తెలంగాణ పత్రిక) :**వివిధ రోగాలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ అన్నారు.మంగళవారం రోజు చౌటుప్పల్ మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు .హాస్పిటల్ లోని మెడికల్ ,క్యాజు వాలిటీ, ఐసీయూ,మెడికల్ కేర్,జనరల్ సర్జికల్ వార్డు, మెడికల్ స్టోర్, డయాలసిస్,ఎక్స్ రే తది తర వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న ఇన్ పేషెంట్,అవుట్ పేషెంట్,తదితరులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఆసుపత్రి లో కావలసిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచిం చారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచా లన్నారు.నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ హస్పటల్ స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.హాస్పటల్ ను పరిశీలి ంచిన తర్వాత సంతృప్తి వ్యక్తం చేశారు.హాస్పిటల్ నిర్వహణ తీరు మంచిగా ఉందని కొనియాడారు.నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ తో మాట ్లాడారు.కాంట్రాక్టర్ కమిషనర్ కు నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయని త్వరగా పనులు పూర్తి చేసి ఇవ్వడం జరుగుతుందని కాంట్రాక్టర్ వివరించారు.వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మనోహర్, హాస్పిటల్ సూపర్డెంట్ చిన్నా నాయక్, డిప్యూటీ డి.ఎం.హెచ్ .ఓ యశోద సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వైద్యులకు ఘన సన్మానం





**కోదాడ : జూలై 01( తెలంగాణ పత్రిక ):** జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో వైద్యులు వంగవీటి భరత్ చంద్ర, వంగవీటి కళ్యాణి లను వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు శాలువాతో సన్మానించి. వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐపిసి చల్లా విజయ శేఖర్, డిపిఓ.బండారు శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు గుడుగుంట్ల సాయి, ఆర్యవైశ్య నాయకులు గరిణే శ్రీధర్, వంగవీటి శ్రీనివాసరావు,ఆర్య వైశ్య మహిళా నాయకులు డోగుపర్తి హైమావతి శ్రీనివాస రావు, గన్నవరపు కనకమాలక్ష్మి పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో డాక్టర్ లకు ఘన సన్మానం

- అధ్యక్షులు స్వామి పుల్లయ్య



**కోదాడ : జూలై 01 ( తెలంగాణ పత్రిక):** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులు స్వామి వెంకటేశ్వర్లు, సీఏ శ్రీరంగం లక్ష్మణ్ లకు వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ కోదాడ ఆధ్వర్యంలో అధ్యక్షులు స్వామి పుల్లయ్య, కార్యదర్శి తోట రమేష్ బాబు, కోశాధికారి శ్రీకాకుళపు బ్రహ్మానందం, గౌరవ సలహాదారులు శిరంగి నరసింహారావు లు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్య క్రమ ంలో ఐపీసీ వంగవీటి లోకేష్, ఆర్సి బె లిదే భరత్, డిపిఓ బండారు శ్రీనివాస్ రా వు, రాయపూడి వెంకటనారాయణ లు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము వానమామలై లోకాచార్యులు, పాచక పదవి విరమణ



**హుజురాబాద్ జూలై 01 (తెలంగాణ పత్రిక):** శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము నందు గత 25 సం.రముల నుండి పాచక వృత్తిలో కొనసాగుతున్న శ్రీ వానమామలై లోకాచార్యులు తేది: 30-06-2025 తో పదవి కాలం ముగియడముతో నేటి రోజున పదవి విరమణ కార్యక్రమం జరుపడమైనది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా ఆలయ కమిటి చైర్మెన్ శ్రీ ఇంగిలే రామారావు, కమిటి సభ్యులు రవికిరణ్, పరమేశ్వర్, శ్రీనివాస్, కిషన్ రెడ్డి, రాజేందర్, చిరంజీవి, మల్లేష్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, మధూకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నాగరాజు హాజరై సదరు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె. సుధాకర్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శేషం వంశీధరాచార్యులు, మడికొండ నవీన్ శర్మ వానమామలై లోకాచార్యులు, పాచక కి వేదాశశీర్వచనం చేసి శాలువాతో ఘనంగా సత్కరించినారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది. గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- చింతల్ ఠాణా ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం తనిఖీ



**వేములవాడ, జూలై, 01, తెలంగాణ పత్రిక :** విద్యాలయాల్లోని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.వేములవాడ మండలం చింతల్ ఠాణా ఆర్ ఎండు ఆర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా తరగతి గదులను, అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. పాఠశాల భవనం అంతస్థు పైన కిచెన్ షెడ్ నిర్మించాలని, వెంటనే పనులు ప్రారం భించి, సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో నిత్యం చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి సారించి, నిత్యం అభ్యసన చేయించాలని కలెక్టర్ సూచిం చారు. డెస్క్ లు తక్కువగా ఉండడంతో, వేరే పాఠశాల నుండి తెప్పించాలని పేర్కొ న్నారు. విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

**అంగన్వాడీ కేంద్రం అకస్మిక తనిఖీ**

చింతల్ ఠాణా ఆర్ అండ్ ఆర్ కాలనీలోని



అంగన్వాడీ కేంద్రంలో కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఎంత మంది చిన్నారులు ఉన్నారు? ఈరోజు ఎంత మంది వచ్చారు అనే వివరా లను ఆరా తీశారు. అర్హులైన పిల్లలందరికీ బాలామృతం, కోడిగుడ్లు అందరికీ అందిం చాలని నిర్వాహకులకు సూచించారు. చిన్నారుల ఎత్తు, బరువును కొలిచి పరిశీలి ంచారు. చిన్నారుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్, రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేదించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ బద్ది పోచమ్మ అమ్మవారి కి బోనాలు సమర్పించి నా అంబేద్కర్ కాలనీ వాసులు



**వేములవాడ, జూలై, 01, తెలంగాణ పత్రిక :** వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో బద్ది పోచమ్మ అమ్మవారికి, రేణుక ఎల్లమ్మకు అంబేద్కర్ సంఘం తరఫున బోనాలు తీయడం జరిగినది. మహిళలు నెత్తిన బోనాలు తో డబ్బు చప్పట్లు మధ్యలో ఊరేగింపుగా పోయి అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. అమ్మ అందరు చల్లగా ఉండాలి అని వేడుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# సరైన సమయం లో రైతులకు ఎరువులను ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్న హాకా ఫార్మర్ సెంటర్

■ఎరువులను రైతులకు కాకుండా గుట్టు చప్పుడు కాకుండా నల్ల బజార్ కు
■చోద్యం చూస్తున్నా మండల మరియు జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారులు
■బి జే వై ఎం మండల నాయకులు



**వాంకిడి జూలై 1 (తెలంగాణ పత్రిక) :**వాంకిడి మండల కేంద్రంలో ఖరీఫ్ సీజన్ లో ఎరువుల కొరతతో రైతుల తీవ్ర నిరాశ ఎదురైంది. ఈ సంవత్సరం మే నెల లోనే వర్షం కురవడంతో దుక్కులు దున్నిన రైతులకు సరిపడ ఎరువులు మరియు మందులు అందుబాటులో లేక పోవడంతో రైతులు ఎరువుల కోసం ఎదురు చూస్తున్నారు. మరోవైపు డీలర్లు మరియు దళారులు ఎరువులపై కొరత ను సృష్టిస్తున్నారు. మండలం లో సహకార సంఘం, హాకా ఫార్మర్ సెంటర్లకు సరిపడా ఎరువులు సరఫరా కాక పోవడం తో మండలం లోని రైతులు ఇబ్బంది పడుతున్నారు. శనివారం ఖమాన హాకా ఫార్మర్ సెంటర్ నుంచి రాత్రి 11 గంటలకు వాంకిడి టోల్ గేట్ దగ్గర 107 ఎరువుల బస్తలతో ఒక ఐచర్ ను పట్టుకొని డ్రైవర్ నీ నిలదీయగా అతను అక్కడి నుండి పారిపోయాడు. తరువాత హాకా సెంటర్ నిర్వాహకులు దొంగ బిల్లులను సృష్టించి వాంకిడి టోల్ గేట్ వద్ద ఎరువులు అమ్మినట్టు రశీదులు తీసుకొని 12 గంటలకు వచ్చారు. ఈ సమాచారాన్ని మండల వ్యవసాయ,రెవిన్యూ మరియు పోలిస్ పోలీసులకు సమాచారం ఇచ్చిన, ఏ సంభందిత అధికారులు ఎవరు కూడా సకాలంలో స్పందించ లేదు.మరియు హాకా ఫార్మర్ సెంటర్ పేరిట రైతులను మోసం చేస్తున్నారని హాకా ఫార్మర్ సెంటర్ ను సీజ్ చేసి ఫార్మర్ సెంటర్ నిర్వాహకులపై జిల్లా జిల్లా ఉన్నతాధికారులు కఠినం గా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కొందరు డీలర్లు విత్తనాలు మా దగ్గర కొంటేనే ఎరువులు, పురుగుల మందులు ఇస్తామని డీలర్లు రైతులను భయ భ్రాంతులు చేస్తున్నారు .మరియు మన రాష్ట్రం లో నిషేధం ఉన్నా గడ్డి మందు మహారాష్ట్ర నుంచి విచ్చల విడిగా మండల కేంద్రంలోని ప్రైవేట్ వ్యాపారస్తులు అక్రమంగా రవాణా చేసి తమ దుకాణాల లో అమ్ముతున్నారని కాని అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు .జిల్లా వ్యవసాయ అధికారుల హస్తంతోనే ఈ మొత్తం మాఫియా జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు.రైతులను మోసం చేస్తే సహించే లేదని దీనిపైన మండల ,జిల్లా కేంద్రం లో రైతులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని మండల బీజేవైఎం నాయకులు , మరియు బి జే వై ఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ మండల జిల్లా వ్యవసాయ అధికారులను మీడియా ద్వారా హెచ్చరించారు.

# సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సేవా సమితి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

■ ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ 21 వ వార్డు ఇన్చార్జి కోయల్ కార్ మస్తాన్



**వేములవాడ, జూలై,01, తెలంగాణ పత్రిక :** వేములవాడ పట్టణంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,మహాలక్ష్మి వీధి పాఠశాలలో, సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సేవా సమితి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు, పెన్నులు మరియు పెన్సిల్స్ అంద చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కోయల్కార్ సుజాత మస్తాన్, ఎద్దండి సరళ రాజు , బోడిగే రజనీ రాజు,తోట రాజు, కొండ శేఖర్,,వేముల సతీష్ ,భూతల సాయి మరియు పాఠశాల ప్రధానఉపాధ్యురాలు జయ శ్రీ, ఉపాధ్యాయుడు(కిషన్),అంగన్వాడి టీచర్ సరళ, ఇతరులు పాల్గొన్నారు.

# వేములవాడ డిపో బస్సు వయా పూడూర్ జగిత్యాల పునరుద్ధరణ



**కొడిమ్యాల జులై 01 తెలంగాణ పత్రిక :** కొడిమ్యాలమండలంలోని పూడూరు గ్రామం లో ఈరోజు కొడిమ్యాల మండల పరిసరాల ప్రజల కోరిక మేరకు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చొరవతో వేములవాడ డిపో బస్సు వయా పూడూర్ జగిత్యాల బస్సు పున రుద్ధరణ జరిగింది. పరిసర గ్రామాల నాయకులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.దీనితో పూడూరు వేములవాడ వెళ్లే ప్రయాణికులు,విద్యార్థులు,సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, నాయకులు కడారి మల్లేశం,అజయ్ రెడ్డి,మాజీ ఎం పీపీ రామస్వామి,మాజీ సర్పంచ్ లు పి డుగు ప్రభాకర్ రెడ్డి.లక్ష్మారెడ్డి ,రామ్ రెడ్డి, ఐల య్య,యూత్ నాయకులు మహేష్ మధు, తిరు పతి,స ంతోష్ .మల్లేశం.ఆర్టీసీ అధికా రులు పాల్గొన్నారు

# నోటీసులు ఇచ్చారు చర్యలు మరిచారు

■ రియాల్టర్లకు అధికారలు కొమ్ముకాస్తున్నారా
■ పత్రికలో కథనం ప్రచురించినప్పటికీ పట్టించుకోని వైనం
■ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న పంచాయతీ కార్యదర్శి
■ పంచాయతీ కార్యదర్శి తీరుపై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న స్థానికులు







**పాలకుర్తి,తొర్రూరు(తెలంగాణ పత్రిక) :** మండలం గోపల గిరి గ్రామం శివారు బాల మైసమ్మ దేవాలయం వెనుక భాగంలో, సర్వే నెంబర్ 44//1/1/1/1/2, సుమారు రెండు ఎకరాల పైచిలుకు, వ్యవసాయ భూమిలో ఎలాంటి ప్రభుత్వ పరమైన అనుమతులు లేకుండా అక్రమ వెంచర్ ఏర్పాటు చేసి కొందరు రియాల్టర్లు, అమాయక ప్రజలకు గుంటల చొప్పున అమ్మకాలు చేసి, లక్షల్లో కూడా పెట్టుకుంటున్నారని, పత్రికలో కథనం ప్రచురించినప్పటికీ. వెంచర్ పై ఎలాంటి చర్యలు చేపట్టకుండా, పంచాయతీ కార్యదర్శి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడంతో చర్చిని అంశంగా మారింది. దీనికి కారణం, పంచాయతీ కార్యదర్శికి రియాల్టర్లతో చీకటి ఒప్పందమే కారణమా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రియాల్టర్లు పనిచేస్తుంటే, వాటిని నిలువరించవలసిన కార్యదర్శి" కంచ చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా" పనిచేయడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీని వెనక రియాల్టర్ ల నుండి పంచాయతీ కార్యదర్శికి, చేతివాటం ముట్ట చెప్పారని వదంతులు వినిపిస్తున్నాయి, కానీ స్థానికులు మాత్రం ఇది నిజమే అంటున్నారు. ఇలాంటి అధికారుల తీరుమూలంగానే, రియాల్టర్లు అక్రమ వెంచర్లను ఏర్పాటు చేసుకొని అమాయకులను మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు బావాటంగా చర్చించుకుంటున్నారు ఇలాంటి రియాల్టర్లపై. ప్రభుత్వ అధికారులు బాధ్యతగా ఉండవలసింది పోయి, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ అక్రమ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారు అనేదానికి ఇదే సాక్ష్యంగా మిగలడం విశేషం. పత్రికా ప్రతినిధి ఈ అంశంపై కార్యదర్శిని చరవాణి ద్వారా వివరణ కోరగా, నోటీసులు ఇచ్చిన కూడా వారి నుండి ఎలాంటి స్పందన లేదని చెప్పడం హాస్యాస్పదంగా మారింది. కావున జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి తీరుపై అక్రమ వెంచర్ నిర్వాహకుల, అరాచకాలపై, విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకొని ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి న్యాయం చేకూర్చాలని కోరుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే?

# డాక్టర్ల సేవలు వెలకట్టలేనివి మానవ హక్కుల సంఘ రాష్ట్ర చైర్మన్ సలీం



**ఎల్లారెడ్డి, జులై1(తెలంగాణ పత్రిక):**డాక్టర్ల సేవలు వేల కట్టలేనివని, గ్రామీణ ప్రాంతంలో గ్రామీణ వైద్యులు గ్రామాల్లో ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ రాత్రినక, పగలనక కష్టప డుతున్నారని డాక్టర్లు దైవంతో సమానమని రాష్ట్ర మానవ హక్కుల సంఘ చైర్మన్ యం. ఏ. సలీం అన్నారు. మంగళవారం వైద్యుల దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల ్లారెడ్డి గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వృత్తి అనేది కత్తి మీద స్వాము లాంటిదని, ప్రతి ఒక్కరూ డాక్టర్లను గౌరవించాలన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్లు లేకపోతే సమాజంలో మానవ మనగడకు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఆర్ఎంపీ డాక్టర్ల సేవలు వెలకట్టలేనివని ఆయన అన్నారు. పల్లెల్లో సకాలంలో వైద్య సేవలు అందిస్తూ అభాగ్యులేందరిరినో మానవసేవయే మాధవ సేవగా భావించి కరోనాకాలం నుండి నేటి వరకు డాక్టర్లు అంకితభావంతో పనిచేస్తూ ముందుకెళ్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు డాక్టర్లను గౌరవించాలన్నారు. ఆర్ ఎం పి డాక్టర్లు నరసింహచారి, ఆకుల ఆంజనేయులు, తిరుపతి రమేష్, వడ్ల ఆంజనేయులు, బి. సత్యనారాయణ, కుమ్మరి శంకర్, రవి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఇక శ్రీనివాసరావు, శ్రీమాన్ స్వామి, కుమ్మరి శీను, కాలమెల్ల శంకర్, సాధక్ అలీ, మాధురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 4లేబర్ కోడ్ ల రద్దుకై పోరాడుదాం కార్మికుల హక్కులను కాపాడుకుందాం

■ ఐసిడిఎస్, ఎన్.హెచ్.ఎం ప్రైవేటీకరణ ఆపాలి
■ అంగన్వాడీ, ఆశా వర్కర్స్ కు కనీస వేతనం చెల్లించాలి
■ జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం
■ కరపత్రం విడుదల చేసిన దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి



**చెన్నూర్, తెలంగాణ పత్రిక, (మంచిర్యాల జిల్లా స్టాఫర్), జులై 1:** చెన్నూరు పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం రోజున అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్, ఆశా వర్కర్స్ లతో జులై 09న జరిగే దేశ వ్యాప్త సమ్మె కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్, మినీ టీచర్స్ ను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలని అనేక పోరాటాలు నిర్వహించాము. 2013లో జరిగిన 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశం లో అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఐసిడిఎస్ ప్రైవేటీకరణ చేయకూడదని నిర్ణయం చేసింది. అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చట్టం 1972ను వర్తింపచేయాలని 2022లో సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. 2024లో గుజరాత్ హైకోర్టు అంగన్వాడీ టీచర్లు 3వ తరగతి, హెల్పర్స్ 4వ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని జడ్జిమెంట్ ఇచ్చింది. వీటిని అమలు చెయ్యాలని, అందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లు పెంచాలని అంగన్వాడీలు నిరంతరం పోరాటం చేస్తున్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదు. ఐసిడిఎస్ ను సంస్థాగతం చేయాలని సుప్రీంకోర్టు, కాగ్ నివేదిక, యునిసెఫ్ తదితర జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో పాటు 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ కూడా నిర్ణయం చేసింది. అయినా కేంద్ర ప్రభుత్వం ఈ పథకం యొక్క ప్రాధాన్యతను గుర్తించడం లేదు. పైగా ఈ స్కీమ్ను పూర్తిగా వదిలించుకునే ప్రయత్నం చేస్తున్నది. ప్రైవేటీకరణలో భాగంగా ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ ఎన్ఈపి చట్టాన్ని తెచ్చింది. పిఎం శ్రీ, మొబైల్ సెంటర్స్ తదితర విధానాలను ముందుకు తెస్తున్నది. ఐసిడిఎస్ నిర్వహణ ఖర్చులో కేవలం 60% మాత్రమే రాష్ట్రాలకు చెల్లిస్తున్నది. ఐసిడిఎస్ అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ పెంచడం లేదు. ఈ చర్యలు ఐసిడిఎస్ నిర్వీర్యానికి తోడ్పడుతున్నాయి. దేశంలో ఆకలి, పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, గౌరవప్రదమైన వేతనాలు లేకపోవడం, రక్త హీనత, పోషకాహార లోపం తీవ్రమౌతున్న దశలో ఐసిడిఎస్ సేవలు మరింత అవసరమని ఈ అంశాలు తెలియజేస్తున్నాయి. ఐసిడిఎస్ కు నష్టం కల్గించే చర్యలు తక్షణమే ఆపి నిధులు పెంచి బలోపేతం చెయ్యాలి.కావున పై సమస్యల పరిష్కారం కోసం 2025 జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ మరియు ఆశా వర్కర్స్ అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని తెలిపేశారు .ఈ కార్యక్రమంలో దేవులవాడ సెక్టార్ ఇందిరా, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు, శ్రీలత రాజేశ్వరి, శారదా ప్రవీణ అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు, సంకె రవి సీఐటీయూ మాజీ జిల్లా కార్యదర్శి, బోడేంకి చందు వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం, రామప్ప,లక్నవరం, మల్లూరు ఆలయం యాత్రకు ప్రత్యేక బస్ సౌకర్యం

■ హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్



**హుజురాబాద్ జూలై 01 (తెలంగాణ పత్రిక):** మేడారం, రామప్ప, లక్నవరం, మల్లూరు నంసింహ స్వామి ఆలయం హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం ఈనెల 6న కలదని హుజురాబాద్ డిపో నుండి ఉదయం 5:00 గంటలకు బయలుదేరి సాయంత్రం 6:00 గంటలకు హుజురాబాద్ కి చేరుకోబడును , ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని హుజు రాబాద్ డీఎం రవీంద్రనాథ్ తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సుకు చార్జి పెద్దలకు రూ.800/-, పిల్లలకు రూ.500/- గా నిర్ణయించబడినదని, అడ్వాన్స్ బుకింగ్ కొరకు ఈక్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. 9959 225924, 9704833971, 92471 595 35, 9177 324963 కి ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కుడా ఉన్నదని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

# విద్యుత్ శాఖ ఎస్ ఇ కి శుభాకాంక్షలు తెలిపిన టి ఆర్ వి కె ఎస్ నాయకులు



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 1:** జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ రథసారథి ఎస్ ఇ సుదర్శనం బదిలీపై జగిత్యాలకు విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విద్యుత్ కార్మిక సంఘం టి ఆర్ వి కె ఎస్ యూనియన్ తరపున కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వివిధ కార్మికుల సమస్యలపై చర్చించడం జరిగింది.
ఎస్ ఇ సానుకూలంగా స్పందించారు త్వరలో సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఇందులో జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేణు,జిల్లా కార్యదర్శి రాజవీరు, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు సతీష్,
కార్యదర్శి మధు,
మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు దేవరాజు ,కార్యదర్శి శ్రీధర్ ,సిటీ సర్కిల్ ప్రెసిడెంట్ సతీష్ ,కార్యదర్శి చంద్రశేఖర్ సంధ్య,లావణ్య కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**మునగాల:జూలై01(తెలంగాణ పత్రిక ) :**నేడు విద్యుత్ అంతరాయం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నూతన పవర్ ట్రాన్స్ఫార్మర్ నేలమర్రి సబ్ స్టేషన్ లో మరమతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుంది కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని మునగాల ఏఈ ప్రకటనలో తెలిపారు.

# జాతీయ డాక్టర్ డే సందర్బంగా భరత్ కుమార్ సన్మానించిన స్టేట్ ఎస్ బి ఐ మేనేజర్ శ్రావణ్ కుమార్





**వనపర్తి జిల్లా జులై 01:** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని శ్రీ సరోజిని మల్టీస్పెషల్ హాస్పిటల్ యజమాని, డాక్టర్ భరత్ కుమార్'ని జాతీయ డాక్టర్ల దినోత్సవం పురస్కరించుకొని ఈ సందర్భంగా పట్టణ కేంద్రానికి చెందిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకు మేనేజర్ శ్రావణ్ కుమార్'కు భరత్ కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ కేంద్రంలోని శ్రీ సరోజినీ మల్టీ స్పెషల్ హాస్పటల్ లో ఉచిత సేవలు దయాలసిస్, ఆరోగ్యశ్రీ, వంటి సేవలను అందిస్తున్న హాస్పిటల్ బృందని అభినందించారు.

# రాజీవ్ యువ వికాస్ పేరుతో యువతను మోసం చేసిన ప్రజా ప్రభుత్వం

■ బిఆర్ఎస్వి సీనియర్ నాయకులు వోల్లాల శ్రీకాంత్



**వీణవంక ప్రతినిధి, జులై 1( తెలంగాణ పత్రిక):** తెలంగాణలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న ఇదిగో పథకం, అదిగో పథకం అని ప్రజలను మోసం చేస్తుందని,బిఆర్ఎస్వి సీనియర్ నాయకులు వోల్లాల శ్రీకాంత్ మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం పబ్బం గడుపుతూ.. యువతకు నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస్ పేరుతో దరఖాస్తులు తీసుకొని మూడు నెలలు గడిచిన ఏ ఒక్కరికి కూడా ఒక్క రూపాయి ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల యువత జేబులు చిల్లుపరిచి ఇన్కమ్, క్యాస్ట్, రెసిడెన్సి సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు గురిచేసి దరఖాస్తులు పెట్టుకొని మూడు నెలలు గడిచిన ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా కాలం వెళ్లబుచ్చుతూ యువతరాన్ని నిరుద్యోగులను నిరాశపరిచే దిశగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని వెంటనే వారు ఇచ్చిన హామీల్లో భాగ ంగా రాజీవ్ వికాస్ పేరుతో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసి నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సభను విజయవంతం చేయాలి

- భారత రాజ్యాంగాన్ని కాపాడేందుకు
- కాంగ్రెస్ సైనికులకు దిశా నిర్దేశం చేయడానికి విచేస్తున్న
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 1:** నిజామాబాద్ పట్టణంలోని ఈవిఎం ఫంక్షన్ హాల్లో ఉమ్మడి నిజామాబాద్ జహీరాబాద్ పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ ఈ సందర్భంగా షబ్బీర్అలీ మాట్లాడుతూ..జై బాపూ జై భీమ్. జై సంవిధాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా. గట్టిగా తీసుకువెళ్దాం మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాంగాంధీ కుటుంబం మోదీ కుటుంబం మధ్య జరుగుతున్న సమరం ,మాది అందరిని ఏకం చేసి ప్రేమ నీ పంచె నినాదం, వారిది రెచ్చగొట్టి విడదీసి విద్వేషాన్నిపెంచే నినాదం మల్లికార్జున కార్గే సభను కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలన్నారు.బిజెపి అధికారంలో లేని ప్రాంతాన్ని చిన్న చూపు చూడడం దురదృష్టకరమన్నారు,
తెలంగాణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుంటే ,ఈ పథకం మాదే అని బిజెపి చెప్తోంది మరి బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు పంపిణీ చేయడం లేదు,ప్రభుత్వాలను పడగొట్టే ఆలోచన అభివృద్ధి చేయడంలో లేదన్నారు,చార్ సౌ పార్ అన్నారు చేతికిల పద్దారు పొత్తులతో ప్రభుత్వం నడిపిస్తున్నారు అని అన్నారు.రాష్ట్రం అప్పుల్లో ఉన్న పేదలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం . రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలు అమలు చేస్తున్నారు అని అన్నారు.తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద రైతులకు ఖాతాలోజమ చేసి రైతులను ఆదుకున్నాము,
రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసాం ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరయ్యాయి, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,2 లక్షల రుణమాఫీ రైతు భరోస అందజేస్తున్నాం,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నాం. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ చెక్కులను సకాలంలో అందజేస్తున్నాం.ఇవన్నీ కార్యక్రమాలు ప్రజల్లో తీసుకెళ్లి సంస్థగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందే విధంగా కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, లక్ష్మీ కాంతారావు,మదన్ మోహన్ రావు, వెడమ బజ్జు,సంజయ్ రావు, బలమూరి వెంకట్,జీవన్ రెడ్డి, ఈరవత్రి అనిల్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ఇన్చార్జిలు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు.పాల్గొన్నారు

# స్థానిక సమరానికి సిద్ధం కండి

- కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో. ఎంపి రామసహాయం పిలుపు
- సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి
- లక్ష్మిదేవిపల్లి మండలంలో ఖమ్మం ఎంపి ఆర్ఆర్ఆర్ విస్తృత పర్యటన





**కొత్తగూడెం ఆర్ సి జూలై 1 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవిపల్లి :- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఖమ్మం ఎంపి రామ సహాయం రఘు రాంరెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండలం బంగారు చెలక, మైలారం, గట్టుమల్ల, రేగళ్ల, లక్ష్మీదేవిపల్లి, చాతకొండ, సీతారాంపురం, తెలగరామవరం, హేమచంద్రాపురం ఉమ్మడి పంచాయతీల పరిధిలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రాంరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్లమురళీ, తూము చౌదరి, పెద్దబాబు లతో కలిసి పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ఎంపి కి ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఎలా బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సహకారం ఇచ్చారో అదే రీతిలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు పలికిన వారిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని, 55 లక్షల ఇండ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి 4 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో పదేళ్లు ఉన్న బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిందేమీ లేదని.. కుంగిన, కూలిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, మాజీ పాక్స్ డైరెక్టర్ కూచిపూడి జగన్, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, రైల్వే బోర్డు మెంబెర్ శ్రీనివాస్ రెడ్డి, టెలికం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు వరుస నరసింహారావు, పెట్టి ఎంకన్న, పూసమ్ సత్యనారాయణ, బుర్ర శంకర్, పాయం లక్ష్మీనరసు, బరపాటి శ్రీను, పట్టాభి, రమణారెడ్డి, బట్టు రమేష్, నరేష్, దేవరగట్ల ప్రసాద్, కొంపల్లి వీరయ్య, దయ్యాల సమ్మయ్య, ఉబ్బని రాజు, వజ్జా చందు, బోయిన్పల్లి రాము, మైనార్టీ నాయకులు అయూబ్ ఖాన్, అప్సర్ ఖాన్, అంతడుపుల కృష్ణ, సూరిబాబు, జరీనా, రమ, కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు బాలపాసి, బాలిశెట్టి సుందర్ రాజ్, పోస్ట్ ఆఫీస్ శ్రీను, గొల్ల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు తాటి పవన్, కసనబోయిన రామ్మూర్తి, మాజీ సర్పంచ్ లు చింతా సుజాత, బాధవత్ అనూష, పూనెం సంధ్య, పద్మ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎల్
## విశ్వనాథం ఆశయాల సాధనకై పోరాడుదాం

- నేడు కామ్రేడ్ ఎల్. విశ్వనాథం, ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన,కార్మికులు





**కొత్తగూడెం ఆర్ సి జులై 1 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ విశ్వనాథం ఆయన పోరాడిన ఆశయాలు సాధనలో కార్మిక వర్గం ముందు వరుసలో నిలబడి పోరాడాలని ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి సంజీవ్ లు పిలుపునిచ్చారు.
ఈరోజు కామ్రేడ్ ఎల్ విశ్వనాథం ప్రథమ వర్ధంతి సందర్భంగా కొత్తగూడెంలోని రైటర్ బస్తి కార్యాలయం నందు జిఎల్బి కేస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కామ్రేడ్ సంజీవరావు, అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో వారు ప్రసంగిస్తూ కామ్రేడ్ విశ్వనాథం ఇల్లందు మండలం రొంపేడులో జన్మించి విప్లవోద్యమంలో పనిచేసుకుంటూ అనేక ఆటుపోట్లని ఎదుర్కొని యూనియన్ చెప్పిన పనిలో భాగంగా కంకణం కట్టుకొని కొత్తగూడెం కు వచ్చి పని చేశాడని వారు అన్నారు.కార్మికులు పడుతున్న అవస్థలు చూసి ఈ వ్యవస్థ మార్పు కోసం ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడని ఆయన అన్నారు. యూనియన్ లో పనిచేస్తున్న క్రమంలో అనేకమంది శత్రువులు దాడులు చేసిన ఎన్ని నిర్బంధాలు వచ్చినా మొక్కవోని ధైర్యంతో పనిచేశాడని వారు అన్నారు. కామ్రేడ్ ఎల్వి అన్న మరణించి సంవత్సరం అవుతున్న ఇంకా మన మధ్యనే ఉన్నట్టుగా ఆయన జ్ఞాపకాలు మన కళ్ళ ముందే కనబడుతున్నాయని వారన్నారు.కామ్రేడ్ ఎల్వి అన్న ఏ కార్యక్రమాల కోసం ఏ కార్మికు ఉద్యమం కోసం ఈ కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేశాడో ఆశయ సాధనలో కార్మికులంతా పోరాడాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని వారన్నారు. అనంతరం కార్మికులంతా కామ్రేడ్ ఎల్.వి చిత్రపటానికి పూలు జల్లి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కే వాసు,శరత్,ఎస్ సి సి డబ్ల్యూ నాయకులు సంధ్య, కంఙణ,కృష్ణ,నరసింహారావు, శ్రీను,వెంకన్న,కళ్యాణి,లక్ష్మి,రాధా,గంగ, వెంకటేశ్వర్లు,పూర్ణ,ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.
విప్లవాభినందనలతో
ఎన్ సంజీవ్. ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి.

# రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జన్మదిన సందర్భంగా

- పాండురంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత
- పాఠశాలలో. ప్యాడ్లు, పెన్నులు పెన్సిల్లు అందజేసినా
- కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్






**కొత్తగూడెం ఆర్ సి జూలై 1 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాలవంచ మండల కేంద్రంలోని. పాండురంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో.కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్, ఆధ్వర్యంలో, ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జన్మదిన సందర్భంగా, పాండురంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవతరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహకంగా పాడ్లు పెన్నులు పెన్సిల్లు వితరణ చేయడం జరిగింది,
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకుని తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, ఊరి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా లక్ష్యాలను సాధించాలని, పేద విద్యార్థులకు విద్యకు అవసరమైతే తనను సంప్రదించాలని, వారి విద్యాభివృద్ధికి తమవంతు సాయం చేస్తానని అన్నారు,
అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం( టి యు ఎఫ్ ) జిల్లా అధ్యక్షులు ఎండీ మంజూర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నదే భవిష్యత్తరాలు అంటే మీ గురించేనని, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ విద్యార్థులకు, నిరుద్యోగులకు అన్యాయం జరిగిందనే, పోరాటం చేసి, ఆత్మబలిదానాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నదే మీ గురించని, పోటీతో చదివి లక్ష్యాలను సాధించి, ఉన్నత జీవితం గడపాలని అన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవభక్తుని శ్రీనివాస్ గారు, సురేష్ గారు పాఠశాల ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరామయ్య గారు, అంకయ్య గారు, బీసీ సెల్ మండల అధ్యక్షులు సోమయ్య గారు, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బాషాగారు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగరాజు, జోషి, కౌశిక్, తదితరులు పాల్గొన్నారు,

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు
## సమాజంలో డాక్టర్స్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది






**తెలంగాణ పత్రిక జులై 01 ఖమ్మం స్టాఫర్/ వైరా :**సమాజంలో వైద్య వృత్తికి ప్రత్యేకమైన స్థానం ఉందని జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు తెలిపారు వైరా లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా లగడపాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ సమాజంలో డాక్టర్ వృత్తి ప్రజలకు దైవంతో సమానమని చెప్పారు సమాజంలో వైద్య వృత్తికున్న ప్రాధాన్యత ఇతర వృత్తులకు లేదని వైద్య నారాయణ హరి అన్నట్లుగా వైద్యులు రోగులు పట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు సామాజిక దృక్పథంతో వైద్యులు రోగులకు సేవలందించాలని కోరారు. వైరా కి చెందిన ప్రముఖ వైద్యులు మురళీకృష్ణ హాస్పిటల్ చైర్మన్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ పీఎంజేఎఫ్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చంద్రకళ దంపతులను సీనియర్ వైద్యులు డాక్టర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి కవిత దంపతులను లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఆప్తాల మీస్ట్ ఉండు శ్యాంబాబు డాక్టర్ రవిచంద్ర లను లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం మరియు గాట్ టీం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు జిల్లా ఉమెన్స్ సెలబ్రేషన్స్ కోఆర్డినేటర్ ఉంద్రు వరలక్ష్మి లైసెన్ విత్ లక్ష్మీనారాయణ కట్ల సురేష్ అబ్బూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా సిగాసి ఫ్యాక్టరీ ప్రమాదంపై సమగ్ర న్యాయవిచరణ జరిపించాలి

- మృతి చెందిన కుటుంబాలకు రెండు కోట్ల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి
- ( ఐఎఫ్టియు ) రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కట్ల విశ్వనాథ్,
- కందగట్ల సురేందర్ డిమాండ్




**కొత్తగూడెం ఆర్ సి జూలై 1 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఐ ఎఫ్ టి యు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక యూనియన్ జి ఎల్ బి కే యూ ( ఐ ఎఫ్ టి యు ) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కట్ల విశ్వనాథ్, కందగట్ల సురేందర్,లు పాల్గొని మాట్లాడుతూ,సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని పాశం మైలారంలోని సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో పదుల సంఖ్యలో కార్మికులు మరణించడం అనేకమంది తీవ్ర క్షతగాత్రులైన సంఘటనపై సమగ్ర న్యాయచారణ జరిపించాలని గోదావరి లోయ బొగ్గుగని కార్మిక యూనియన్ ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ సంఘటనకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని, ఈ దుర్ఘటనకు ఫ్యాక్టరీలో తగిన రక్షణ చర్యలు చేపట్టకపోవడం, లేబర్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణ ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ల ఇన్స్పెక్షన్ లేకపోవడం వలన జరిగిందని జి ఎల్ బి కే యు. అభిప్రాయపడుతుంది. మరణించిన క్షతగాత్రులైన కార్మిక కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకోవాలని కూడా డిమాండ్ చేస్తుంది. సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తక్షణమే ప్రాసిక్యూట్ చేసి, సెక్షన్ 304 కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మరణించిన కార్మికులకు ఒక్కొక్కరికి 2కోట్ల రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లి%ూ%చి కుటుంబానికి ఒక ఉద్యోగాన్ని ఇవ్వాలని, తీవ్రంగా క్షతగాత్రులైన కార్మికులకు ఒకరికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, కార్పొరేట్ స్థాయి లో వైద్యాన్ని ప్రభుత్వ పరివేక్షణలో యాజమాన్యం మరియు ప్రభుత్వం పూర్తిస్థాయిలో వారు( కార్మికులు) సంపూర్ణంగా కోలుకునే వరకు వైద్యం అందించాలని జి ఎల్ బి కే యు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కట్ల విశ్వనాథ్ కందగట్ల సురేందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వైద్యోనారాయణో: హరి వైద్యులు దేవునితో సమానం
## రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**కొత్తగూడెం ఆర్ సి జూలై 1 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.వైద్యులు దేవునితో సమానం అనీ, ప్రాణాలను కాపాడే దేవుళ్లను గౌరవించండం మనందరి కర్తవ్యమని,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం,డాక్టర్స్ డే సందర్భంగాలి పాల్వంచ మండలం పరిధి,జగన్నాధపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,డాక్టర్లను,కొత్వాల, కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. కొత్వాల, తోపాటు కాంగ్రెస్ నాయకులు డాక్టర్లను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల,మాట్లాడుతూ కరోనా సమయంలో డాక్టర్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా లక్షలాదిమంది రోగుల ప్రాణాలు కాపాడారన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ డాక్టర్లను గౌరవించడం సామాజిక భాధ్యత అనీ,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో,వైద్యులు డాక్టర్ రాజు, డాక్టర్ సుందరం, డాక్టర్ మెహర్ క్రాంతి, డాక్టర్ బి,ప్రసాద్, డాక్టర్ కృష్ణ ప్రసాద్, కృష్ణయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఆర్టిఏ, మెంబెర్ బాదర్ల జోషి కుమార్, పెద్దమ్మగుడి డైరెక్టర్ పెండ్లి రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య, మాలోత్ నందా నాయక్, బానోత్ బాలాజీ నాయక్, దంలోజి కామచారి, ధర్మసోత్ చిన్న రాములు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం, లు, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ప్రభుత్వ పీఎచ్ సి వైద్య అధికారిని శిఖర పాల్ ను సన్మానించిన సిబ్బంది



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 01:** నిజామాబాద్ నగరంలోని చంద్రశేఖర్ కాలనీ లోని పిఎచ్ సి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శిఖర పాల్ వైద్య సిబ్బంది కేక్ కట్ చేయించి ఘనంగా సన్మానించారు. నేటి సమాజంలో వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని వారి సేవలను ఈ సందర్భంగా సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# జగిత్యాల విద్యుత్ శాఖ ఎస్ ఈ గా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్

**జగిత్యాల పట్టణం,(తెలంగాణ పత్రిక) జూలై 01:**జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ రథసారథి ఎస్ ఈ సుదర్శనం బదిలీపై జగిత్యాలకు విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విద్యుత్ కార్మిక సంఘం టీ ఆర్ వి కె ఎస్ యూనియన్ తరపున కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వివిధ కార్మికుల సమస్యలపై చర్చించడం జరిగింది. ఎస్ ఈ సానుకూలంగా స్పందించారు త్వరలో సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఇందులో జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేణు జిల్లా కార్యదర్శి రాజా వీరు జగిత్యాల డివిజన్ అధ్యక్షులు సతీష్ కార్యదర్శి మధు మెట్పల్లి డివిజన్ అధ్యక్షులు దేవరాజు కార్యదర్శి శ్రీధర్ సిటీ సర్కిల్ ప్రెసిడెంట్ సతీష్ కార్యదర్శి చంద్రశేఖర్, సంధ్య లావణ్య,కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# ఎల్ హెచ్ పి ఎస్ 29వ వార్షికోత్సవం లో ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 01 జులై( తెలంగాణ పత్రిక ):** కొత్తగూడెం బస్టాండ్ ఏరియాలో ఒక చిల్డ్రన్స్ పార్క్ ముందు ఈరోజు ఉదయం 11 గంటలకి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎల్ హెచ్ పి ఎస్ 29వ వార్షికోత్సవ సభను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు కురుమేల్ల శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎల్ హెచ్ పి ఎస్ ఆవిర్భావం నుండి ఈనాటి వరకు ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో తండాలు గ్రామపంచాయతీలుగా ఆవిర్భవించడమే కాకుండా ఎస్టి జనాభా దామాషా ప్రకారం గా 10% రిజర్వేషన్లు సాధించుకోవడం జరిగిందని తెలియజేస్తూ మరీ ముఖ్యంగా ఈరోజు మనం అనుభవిస్తున్న ఫలితాలను 18 శతాబ్దంలోనే మహాత్మ జ్యోతిరావు పూలే కలలు గన్నారని వారు చేసిన విద్య ఉద్యమ పోరాట ఫలితంగా ఈరోజు రాష్ట్రంలో దేశంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో ముందడుగు వేస్తున్నారని తెలియ జేసినారు టాను నాయక్ గురించి చెబుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందుండి పోరాడిన తాను నాయక్ జీవితం ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో బహుజన ఉద్యమానికి ఊపిరి పోసిన మారోజు వీరన్న ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని గుర్తు చేశారు

ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథం ఎస్టి సంఘాల ఐక్యవేదిక నాయకులు వాసం రామకృష్ణ దొర ఎమ్మార్పీఎస్ చాతకొండ నాయకులు కొప్పుల రమేష్ తుమ్మల శ్రీనివాస్ కు రిమెళ్ళ దుర్గయ్య వెంకన్న ఇంకా అనేకమంది బంజారా సోదరులు విద్యార్థులు సైతం పాల్గొని ఆ మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకుపోతామని అభివాదం చేశారు

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావుకి శుభాకాంక్షలు తెలిపిన

■ ఎమ్మెల్యే ధన్ పాల్




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఆగష్టు1:** భారతీయ జనతా పార్టీ వేద కన్వెన్షన్ లో నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నారపరాజు రామచందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ శాలువతో సత్కారించి,పుష్పగుచ్చం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, " రామచందర్ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయ కులని. పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంలో అనుభవం కలిగిన నేతని అన్నారు. రామచందర్ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధిక సీట్లు సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేసారు.రామచందర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే దిశగా పార్టీ ముందుకు సాగుతుందనే విశ్వాసం ఉందని" అన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే బాధ్యతను నూతన అధ్యక్షుడు విజయవంతంగా నెరవేరుస్తారని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

## కార్మిక చట్టాల పరిరక్షణకై పోరాడుధాం: ధనావత్ నెహ్రూ



**మఠంపల్లి, జూలై 1(తెలంగాణ పత్రిక) :**తక్షణమే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కన్వీనర్ ధరావత్ నెహ్రూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మఠంపల్లి మండలం మంచ్య తండ గ్రామ మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల కోసమే ఖర్చు చేయాలని పెండింగ్ క్లైములకు నిధులు తక్షణమే విడుదల చేయాలని, సిఎస్సి హెల్త్ కేర్ పేరుతో వృధాగా ఖర్చు పెడుతున్న స్కీముని బోర్డు నుండి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన లేబర్ కోడులను ఉపసంహరించుకోవాలని చేస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జూలై 9న జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా పల్లె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా వాంకుడోత్ సందీప్,ప్రధాన కార్యదర్శిగా అమరారపు సోమయ్య,సహాయ కార్యదర్శిగా సపవట్ రంగా ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, సాక్రూ, సైదులు, హనుమ,జేతు, మూడ ంగోవల్,నతీష్,శ్రీను,రాములు,జమ్మ, వీరమ్మ,విజయ, బుల్లి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందుబాటులోకి డెస్కులు




■ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు చింతల్ ఠాణా ఆర్ ఎండ్ ఆర్ కాలనీలోని స్కూల్ కు తరలింపు

■ ఉదయం సందర్శన మధ్యాహ్నం సౌకర్యాల కల్పన

**వేములవాడ, జూలై,01, తెలంగాణ పత్రిక :**వేములవాడ మండలం చింతల్ ఠాణా ఆర్ ఎండ్ ఆర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులకు మరిన్ని డెస్క్ లు అందుబాటులో ఉంచాలని ఆదేశాలు

తక్షణమే అమల్లోకి వచ్చాయి.డెస్క్ లు వేరే పాఠశాల నుంచి తెప్పించాలని విద్యాలయం సందర్శించిన సందర్భంగా సూచించగా, విద్యా శాఖ అధికారులు తరలించారు.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా డెస్క్ లు ఏర్పాటు చేయడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాల పునర్నిర్మాణం, మరమ్మత్తులకు నిధులు మంజూరు





**వేములవాడ జులై 1 తెలంగాణ దినపత్రిక :**ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సహకారంతో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో నిధులు మంజూరుకథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలోని రేణుక ఎల్లమ్మ, శ్రీ రాజరాజేశ్వర స్వామి, మేడిపల్లి మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి, వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయాలకు 1 కోటి 95 లక్షల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన అధికారులునిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులులివేములవాడ నియోజకవర్గం పరిధిలోని పలు దేవాలయాల అభివృద్ధి మరియు పునరుద్ధరణ కోసం కింద రూ 1 కోటి 95 లక్షల మంజూరు చేస్తూ దేవాదాయ శాఖ అధికారులు జారీ చేశారు.. వేములవాడ నియోజకవర్గం పరిధిలోని కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి 50 లక్షలు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి 50 లక్షలు, మేడిపల్లి మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయానికి 45 లక్షలు, వేములవాడ అర్బన్ మారుపాక గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయనికి 50 లక్షలు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.. ఈ నిధులతో ఆయా దేవాలయాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, పునర్నిర్మాణం, మరమ్మతులు చేపట్టనున్నారు.. ఇప్పటికే వేములవాడ పట్టణంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 150 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే.. నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంక్షేమంతో పాటు నియోజకవర్గంలోని పలు దేవాలయాలను అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు వసతులు కల్పించడానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.కాగా అడగగానే ఆయా దేవాలయానికి నిధులు మంజూరుకి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి గ్రామ ప్రజలు భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు

# పసుపు రైతుల కల ఎక్కడ నెరవేరింది అమిత్ షా గారు

■ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

■ ఈ నెల 4న ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి పెద్ద ఎత్తున తరలి రావాలి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జులై 01:** గత నెల 29వ తేదీన పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా పసుపు రైతుల కల నెరవేరిందని సభలో అన్న విషయం తెలిసిందే. నిజామాబాద్ జిల్లా, జగిత్యాల జిల్లా పసుపు రైతుల కల ఇక్కడ నెరవేరిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతిరెడ్డి అమిత్ షా ను కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో అన్నారు. పసుపు మూడు కార్యాలయాన్ని ఇప్పటికే మూడుసార్లు ప్రారంభించారని, పసుపు రైతులకు బీజేపీ ప్రభుత్వం ఏం చేసిందని అన్నారు. ఇంతవరకు పసుపు బోర్డు లో కార్యవర్గం లేదని ఎద్దేవా చేశారు. గతంలో పసుపు రైతులు ఉద్యమాలు చేస్తే ఇప్పటివరకు వారి పైన కేసులు ఉన్నాయని అన్నారు. పసుపు రైతుల పైన ఉన్న కేసులను కేంద్రం ఎందుకు కొట్టేయలేదని అన్నారు. నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు పేరు పైన అమిత్ షా రావడం స్థానిక సంస్థల స్టంటేనని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. పసుపు రైతులను మభ్యపెట్టే ప్రయత్నం బిజెపి చేస్తుందని, నిజామాబాద్ జిల్లా పసుపు రైతులు బిజెపి చెప్పే మాయ మాటలు నమ్మరని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థాయి సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ముఖ్యఅతిథి హాజరై ఈ సందర్భంగా మాట్లాడినారు.ఈ నెల 4న జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృస్థాయి సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే వస్తున్నారని, పార్లమెంట్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎల్బీ స్టేడియంలో జరిగే సమావేశానికి భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అన్ని విభాగాల అనుబంధ సంస్థల అధ్యక్షులు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు సమావేశానికి హాజరుకావాలని అన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ,బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు, డిసిసి అధ్యక్షులు మోహన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలి:పోలీస్ కమిషనర్ వెల్లడి




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 1:**నిజామాబాదు ప్రజలకు ఒక ప్రకటన ద్వారా పోలీస్ కమిషనర్ నిబందనలు తెలియజేసారు లిప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారి ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది.

లిఎక్కువశబ్దంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.లిఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి. జేలు. సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమిషనరేటు పరిధిలో నిషేదం గలదు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమిషనర్ అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమిషనర్ అనుమతి తీసుకోవాలి.లిమాల్స్, సినిమా థియేటర్స్, హొటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్దతిని తప్పనిసరి పాటించాలి.

లిడ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ,ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. లిజిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్ పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ,అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

లినిజామాబాద్ జిల్లాలో " ఎ " (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లను అనుమతించరాదు. లిబహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తన ను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగింది.

ముఖ్యగమనిక : పైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయినఅతిక్రమించినయెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు / ఎస్.ఐ లకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., అధికార ఉత్తర్వులను జారీచేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది:01-07-2025 నుండి తేది 15-07-2025 వరకు అమలులో ఉంటుంది. కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరు.

## డాక్టర్స్ డే సందర్బంగా మెగా హెల్త్ క్యాంపు




**బోయినపల్లి (తెలంగాణ పత్రిక, జులై, 01):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లిమండలం లో డాక్టర్స్ డే సందర్భంగా బోయినిపల్లి మండల కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఐఎంఏ సిరిసిల్ల, ఎఫ్ ఓ జి ఎస్ ఐ కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బోయినిపల్లి మండల కేంద్రంలోని చెన్నాడి రాధమ్మ ఫంక్షన్ హాల్ లో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించగా దాదాపు 500 మంది వరకు రోగులు పరీక్షలు నిర్వహించుకోగా రోగులకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశారు

ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు, హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు వివిధ పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం వివిధ ఆరోగ్య సంబంధిత వైద్యులను సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ ఎం శ్రీనివాస్ ,ఎఫ్ ఓ జి ఎస్ ఐ అధ్యక్షులు డాక్టర్ ఎన్ పద్మలత ,ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ అభినయ్, ఎఫ్ ఓ జి ఎస్ ఐ సెక్రెటరీ డాక్టర్ స్రవంతి ,వైద్యులు స్వప్న ,సంతోష్ రమణారావు ,నల్ల మధు తిరుపతి రజని గోపీనాథ్ ,సతీష్ ,రాజేందర్ ,అజిత్ కుమార్, నాగార్జున, శశిధర్ బోయినపల్లి ఆర్ఎంపీడాక్టర్ రమేష్,తదితరులు పాల్గొన్నరు.

## కిష్టంపేట గ్రామాన్ని సందర్శించిన అడిషనల్ ఎస్పీ



**చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, జులై 01 :**చందుర్తి మండలం కిష్టంపేట గ్రామాన్ని మంగళవారం అడిషనల్ ఎస్పి చంద్రయ్య సందర్శించారు. ఇటీవల గ్రామంలో తేలుకాటుకు గురై సరైన వైద్యం అందక మరణించి, ఆర్ఎంపీ డాక్టర్ పై నమోదైన కేసులో విషయం లో మృతురాలి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులను మరియు ఇతర సాక్షులను విచారించడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామం లో ఎస్సీ కాలనీలో గ్రామస్తులతో మాట్లాడుతూ, మెడికల్ ఎమర్జెన్సీ సమయంలో వ్యవహరించాల్సిన తీరును మరియు మూఢనమ్మకాలు, మరియు సామాజిక రుగ్మతలపై కాలనీ వాసులకి తగిన సూచనలు ఇచ్చారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరియు ఆపద సమయంలో ప్రజలు ఏ సమస్య వచ్చినా ప్రతి ఒక్కరు కూడా పోలీస్ సహాయం తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై జిల్లెల్ల రమేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విస్తృత తనిఖీలు నిర్వహించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

- రేషన్ షాపును సందర్శించి సన్నబియ్యం పంపిణీపై ఆరా
- భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ పరిశీలన
- ఎరువుల పంపిణీ కేంద్రం తనిఖీ
- పశు వైద్యశాల సందర్శన





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 1:** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు జరిపారు. తహశీల్ కార్యాలయంతో పాటు రేషన్ షాపు, ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. స్థానికంగా గల గ్రామీణ పశు వైద్యశాలను సందర్శించి పనితీరును పరిశీలించారు. ముందుగా తహశీల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 3480 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ వెంకట్ రావు తెలుపగా, దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు. వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెంటదివెంట అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందల్వాయి లోని 12 నెంబర్ రేషన్ దుకాణాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. లబ్ధిదారులకు మూడు నెలలకు సంబంధించి ఒకేసారి అందించిన సన్న బియ్యం పంపిణీ పూర్తి స్థాయిలో జరిగిందా అని డీలర్ ను ప్రశ్నించారు. జూన్ నెలాఖరు నాటితోనే పంపిణీని పూర్తి చేశామని తెలుపగా, కలెక్టర్ రికార్డులలో వివరాలను పరిశీలించారు. అక్కడి నుండి కలెక్టర్ స్థానికంగా గల ఎరువుల పంపిణీ కేంద్రానికి చేరుకొని, ఎరువుల స్టాక్ ను పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలకరించి, అవసరమైన ఎరువులు సక్రమంగానే అందుతున్నాయా అని ఆరా తీశారు. ఎరువుల సరఫరా సంతృప్తికరంగా ఉందని రైతులు తెలుపగా, జిల్లాలో యూరియా సహా ఇతర అన్ని ఎరువుల నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ భరోసా కల్పించారు. ప్రస్తుత అవసరాలకు సరిపడా ఎరువులను మాత్రమే కొనుగోలు చేయాలని, ముందస్తుగానే ఎక్కువ నిలువలను సమకూర్చుకోవాలనే ఆదుర్దా వద్దని హితవు పలికారు. ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. అక్కడి నుండి కలెక్టర్ గ్రామీణ పశు వైద్యశాలను సందర్శించారు. అవసాన దశలో ఉన్న భవనాన్ని గమనించి, అవసరమైన మరమ్మతులు చేయించాలని డాక్టర్ గంగా ప్రసాద్ కు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# విపత్తుల నేపథ్యంలో ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకుండా సహాయక చర్యలు చేపట్టుటకు సిద్ధంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





**ఏటూరునాగారం(ములుగు)జులై1 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** విపత్తుల నేపథ్యంలో ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకుండా సహాయక చర్యలు చేపట్టుటకు సిద్ధంగా ఉండాలనీ, గోదావరినది, జంపన్న వాగు పరిసర ప్రాంతాల ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందం (ఎన్డీఆర్ఎఫ్) ను కోరారు.మంగళవారం జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందం (ఎన్డీఆర్ఎఫ్) జిల్లా కు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని రామప్ప, లక్నవరం సరస్సులు, గోదావరి నది, జంపన్నవాగు నీటి ప్రవాహం గతంలో జరిగిన సంఘటనల గురించి (ఎన్డీఆర్ఎఫ్) బృందం నకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ10 వ బెటాలియన్, విజయవాడ కమాండెంట్ ప్రసన్న కుమార్ ఆదేశాల ప్రకారం ఆర్ ఆర్ సి హైదరాబాద్ నుండి ఇన్స్పెక్టర్ ముకేష్ కుమార్ కమాండర్, ఏ ఎస్ ఐ సుధీర్, హెడ్ కానిస్టేబుల్ జగదీష్ తో 28 మంది ఒక టీం జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మూడు మాసం ల వర్ష కాలం ముగిసే వరకు జిల్లా లో ఉంటుందని అన్నారు. గోదావరి నది, జంపన్న వాగు పరిసర ప్రాంతాలు ఊరటం, నార్లాపూర్, మేడారం నీటి ప్రవాహ ప్రాంతాలను పరిశీలించి, అకాల వర్షం, విపత్తుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్డీఆర్ఎఫ్ బృందం ను కోరారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం నకు కావలసిన అన్ని ఏర్పాట్లను సమకూర్చాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారి కి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవ రాజ్, కలెక్టరేట్ డి సెక్షన్ పర్యవేక్షకులు శివకుమార్, ఎన్డీఆర్ఎఫ్ బృందం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న డిఆర్డిఏ డిపిఎంలకు పదవీ విరమణ పొందిన అటెండర్ నారాయణకు కు వీడ్కోలు సమావేశం

- శాలువ పూల బొకేలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన డిఆర్డి సేర్ప్ ఏపిడి జాదవ్ గోవిందరావు

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ-జులై 01 :** నిరుపేదలకు పేదలకు సెర్ప్ అమలు చేస్తున్న పథకాలను అందించడంలో విశేషంగా కృషి డిపిఎంలకు డిఆర్డిఏ కార్యాలయంలో గత 30 సంవత్సరాల నుంచి అటెండర్ విధుల నిర్వహించి సోమవారం రోజు పదవీ విరమణ పొందిన అటెండర్ నారాయణ డిఆర్డిఏ అధికారులకు అందించిన సేవలు చిరస్మరణీయమని డిఆర్డిఏ సేర్ప్ ఏపీడి జాదవ్ గోవిందరావు అన్నారు.రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలు పేదలకు అందిస్తున్న పథకాలను చేరవేర్చడంలో గత 25 సంవత్సరాల నుంచి పేదల నిరుపేదలకు అందించిన డిఆర్డిఏ డిపిఎంల సేవలు డి ఆర్ డి కార్యాలయంలో గత 30 సంవత్సరాలు నుంచి అధికారులకు అందుబాటులో ఉండి విశేష సేవలు అందించిన డిఆర్డిఏ అటెండర్ నారాయణ సేవలు మరువలేనివి అని ఆదిలాబాద్ జిల్లా డిఆర్డిఏ ఎడిషనల్ సెర్ప్ డిఆర్డిఏ జాదవ్ గోవిందరావు అన్నారు.రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థలో ఈనెల 25న హైదరాబాద్ లో డిపిఎంలకు బదిలీలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా నుంచి కొమురం భీం ఆసిఫాబాద్ నిర్మల్ జిల్లాలకు బదిలీ అయినా డిఆర్డిఏ డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్లకు డి ఆర్ డి ఏ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన అటెండర్ నారాయణకు సోమవార రాత్రి డి ఆర్ డి ఏ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపిడి జే గోవిందరావు మాట్లాడుతూ గత 2000 సంవత్సరం నుంచి నేటి 2025 సంవత్సరం వరకు సుమారు 25 సంవత్సరాల వారి సేవలు పేదల కోసమే అంకితం భావంతో పని చేశారని అన్నారు. విధి నిర్వహణలో ఎక్కడికి వెళ్లినా చిత్తశుద్ధితో అంకిత భావంతో విధులు నిర్వహించి మరింత మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఉద్యోగుల బదిలీలో భాగంగా ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది సహజమని. ఎక్కడ వెళ్లిన ఏ జిల్లాకు వెళ్లిన పేదల పక్షాన చిత్తశుద్ధి అంకితభావంతో పేదల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేసే మన సేర్ప్ సంస్థ ద్వారా అందుతున్న పథకాలను గ్రామీణ ప్రాంతాలలోని పేదలు నిరుపేదలకు అందించి మన్ననలను ఆశీర్వాదాన్ని పొందాలని అన్నారు.

సూపర్ జూబ్లీగా గత 25 సంవత్సరాలు సుదీర్ఘకాలంగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని పలు మండలాలలో అమలు చేసిన పథకాలలో విజయవంతం చేసి పేదరిక నిర్మూలన సంస్థ అమలు చేసిన పథకాలను నిరుపేదలు పేదలకు దరి చేర్చడంలో విశేషంగా ఎనలేని కృషి చేసిన డిపిఎంలు బిట్ల గంగన్న టి హేమలత. జాదవ్ శేష రావు. ఏ శోభారాణి బాదావత్ నరేందర్ జిల్లాలోని నిరుపేదలు పేదల కోసం అందించిన సేవలు గుర్తు చేస్తూ నెమరేసుకున్నారు. డిఆర్డిఏ కార్యాలయంలో గత 30 సంవత్సరాలు నుంచి డిఆర్డిఏ కార్యాలయంలో అటెండర్ గా వీధుల నిర్వహిస్తూ అంకిత భావంతో కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అధికారుల మనలను పొందిన డిఆర్డిఏ అటెండర్ నారాయణ సేవలను పలువురు డిఆర్డిఏ ఉద్యోగులు కొనియాడారు. పదవి విరమణ అనంతరం అయినా శేష జీవితం సుఖ సంతోషాలతో గడపాలని పలువురు ఉద్యోగులు కోరారు.

డిఆర్డిఓ ఏపీడి జాదవ్ గోవిందరావు డిపిఎం లతో పాటు అటెండర్ నారాయణ శాలువాతో సన్మానించి బొకే అందించారు ఆయనను కూడా పలువురు డిఆర్డిఏ డీపీఎంలు ఏపీఎంలు సీసీలు అడ్మిన్ అసిస్టెంట్లు డిఆర్డిఏ కార్యాలయ సిబ్బంది అందరు కలిసి బదిలీపై వెళ్తున్న డిపిఎంలకు శాలువాతో సన్మానించి బోకిని అందించి తినేటివిందును స్వీకరించారు. ఈ వీడ్కోలు సన్మాన సభా కార్యక్రమంలో డిపిఎంలు ఎల్ సుగంధ ఎస్ వకుల ఏఓ గంగాధర్ ఏపిఎంలు సీసీలు ఎమ్మెస్సీలు డిఆర్డిఏ అడ్మిన్ లు డిఆర్డిఏ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇండ్ల పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 01 (తెలంగాణ పత్రిక) :** ఇందిరమ్మ ఇండ్ల పనులు శరవేగంగా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.మంగళవారం ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.ప్రభుత్వం ఇచ్చిన నిర్ణిత సమయంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవాల న్నారు.ఇండ్లకు సంబంధించిన మెటీరియల్ ను తెచ్చుకోవ డానికి డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి ఇండ్ల పనులు చేపట్టాలన్నారు.అనంతరం ప్రభుత్వం జమ చేసిన తదుపరి తిరిగి చెల్లించవచ్చని సూచించారు.ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా లబ్ధిదారులకు సరఫరా అయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.మేస్త్రీ తో మాట్లాడి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు.

ఎంత తొందరగా పూర్తి చేసుకుంటుంటే ప్రభుత్వం ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తుందన్నారు.అనంతరం మందనపల్లి లో ఉన్న రేషన్ దుకాణాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జూన్,జూలై, ఆగస్టు మాసాలకు లబ్ధిదారులకు బియ్యం సరఫరా అయిపోయిందా లేదా అని అడిగి తెలుసు కున్నారు.రేషన్ దుకాణంలో ఉన్న బియ్యం బస్తాల స్టాక్ ను పరిశీలించారు.అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# కమ్మ జనసేన సమితి అధ్యక్షులుగా కట్టా



**తెలంగాణ పత్రిక, జులై 01 ఖమ్మం స్టాపర్/ వైరా :** కట్ట కృష్ణార్జున రావును సన్మానించిన వైరా బిఆర్ఎస్ నాయకులు .వైరా కమ్మజన సేవాసమితి నూతన అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కట్టా కృష్ణార్జునరావ్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు మద్దెల రవి ఆధ్వర్యంలో వైరాలో వారి వారి స్వగృహాల్లో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటందుకు ఇరువురు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనమా విశ్వేశ్వరరావు వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు నాయకులు మాది నేని దుర్గాప్రసాద్ అప్పం సురేష్ ఎదునూరి శ్రీను తోటకూర వీరబాబు యాదవ్ కారుకొండ బోస్ కామినేని శ్రీనివాసరావు వాసిరెడ్డి రవి , పరుచూరి రామారావు దంత బోయిన వెంకటేశ్వరావు నాయి బ్రాహ్మణ నాయకులు శ్రీనివాసరావు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు

# వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 01:** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ 1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ జులై, 01 నుండి జులై 30 వరకు అమల్లో ఉంటుంది జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

# సుధా స్కూల్లో ఘనంగా జాతీయ వైద్య దినోత్సవం





**పాలకుర్తి,జులై01(తెలంగాణ పత్రిక):** పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా హై స్కూల్ లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జాతీయ వైద్య దినోత్సవం గురించి వివరిస్తూ.. జూలై 01న భారతదేశం అంతటా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. దీనిని ప్రముఖ వైద్యుడు మరియు పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ గౌరవార్థం జరుపుకుంటారు. డాక్టర్ రాయ్ 1961 ఫిబ్రవరి 4న దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించ బడ్డారు. డాక్టర్ల దినోత్సవ వేడుక మన జీవితాల్లో వైద్యుల విలువను నొక్కి చెప్పడానికి మరియు వారి గొప్ప ప్రతినిధులలో ఒకరిని స్మరించుకోవడం ద్వారా వారికి మన గౌరవాలను అర్పించడానికి ఒక ప్రయత్నం. భారతదేశం వైద్య రంగంలో అద్భుతమైన మెరుగుదలలను చూపించింది మరియు జూలై 1 ఈ లక్ష్యాన్ని సాధించడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వైద్యులందరికీ పరిపూర్ణ నివాళి అర్పిస్తుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ కుమార్, డైరెక్టర్ నీలిమా ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారిగా దురిశెట్టి చంద్రకళ

**ఏటూరునాగారం(ములుగు)జులై1 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిగా దురిశెట్టి చంద్రకళ నియామకం చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేసిన జి.పాణిని గత నెల 16న ఏసీబీ అధికారులు కస్టడికి తీసుకోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టుకు ఖాళీ ఏర్పడిందని, ఈ సందర్భంలో హనుమకొండలో జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న డి. వాసంతికి బాధ్యతలు అప్పగించగా ఆమె విధులలో చేరకపోవడంతో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారిగా పనిచేస్తున్న దురిశెట్టి చంద్రకళకు ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

# ఉద్యాన పంటలు మరియు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు



**ఏటూరునాగారం(ములుగు) జులై1 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** ఉద్యాన శాఖ మరియు కె.ఎన్ బయోసైన్స్ ఆయిల్ ఫామ్ కంపెనీ వారి అనుబంధంతో నార్లాపూర్ గ్రామము, తాడ్వాయి మండలంలో ఆయిల్ ఫామ్ పంట సాగు విధానం మరియు సబ్సిడీ వివరాల గురించి జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి సంజీవరావు గారు గ్రామ రైతులకు క్లుప్తంగా వివరించి, ఒక మనిషి ప్రతిరోజు జీవించడానికి ఫామ్ ఆయిల్ తోడ్పడుతుందని రాష్ట్రంలో మనం వాడుకోవడానికి సరిపడా నూనె ఉత్పత్తి లేదు. భారతదేశంలో 97 లక్షల టన్నుల పామ్ ఆయిల్ ఉత్పత్తి కాగా 259 లక్షల టన్నుల వినియోగం ఉంటుంది.కావున 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి ఇతర దేశాల నుండి నూనె దిగుమతి చేసుకుంటున్నాము. ఆ దిగుమతి తగ్గించి మన రైతులు ఆయిల్ ఫామ్ పంటలు పండించి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసి ఎక్కువ ఆదాయం పొందడానికి ఆయిల్ ఫామ్ పంట చాలా మంచిదని వివరించారు. అదేవిధంగా రైతులు పండ్లు, కూరగాయలు, సాగుచేసి ఎక్కువ లాభాలు పొందాలని ప్రభుత్వం నుండి అందించే రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ములుగు డివిజన్ ఉద్యాన అధికారి జే శ్రీకాంత్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అనిరుద్, ఏఈఓ రాజకుమార్మరియు రైతులు పాల్గొన్నారు.

# బీసీలకు విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలి

■ చర్మకారుల సంఘం,జిల్లా ప్రధాన కార్యదర్శి పెట్టల సతీష్



కొత్తగూడెం ఆర్ సి జూలై 1 (తెలంగాణ పత్రిక ) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తెలంగాణ బీసీలకు విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం చట్టరూపం ఇవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్మకారుల సంఘం కేంద్రాన్ని కోరారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రధానిని కలవాలని సూచించారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం శాసన సభ ఆమోదించిన బిల్లుకు చట్ట రూపం కల్పించి, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్మకారుల సంఘం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం సైతం చొరవ తీసుకుని అఖిల పక్షంతో ప్రధాని మోదీని కలిసి ఒప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.సోమవారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ సమీపంలోని చర్మకారుల సంఘం కార్యాలయంలో చర్మకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెట్టల సతీష్ ముఖ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలనే లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహించామని తెలిపారు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలకు దిగుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చర్మకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దపుడి నాగేంద్రబాబు, పెద్దపూడి రాంపండు, చదలవాడ సూర్య ప్రకాష్, ఆముదాల దుర్గాప్రసాద్, చిన్నపనూరి బాబు, కూసపాటి నరసింహ, చుట్టుగుల్ల నాగరాజు, జైదా వెంకన్న, చుట్టుగుల్ల రాంబాబు, పెద్దపూడి ప్రేమ్ కుమార్, వలస సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 01 (తెలంగాణ పత్రిక) :లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి జరిమానా విధించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు హెచ్చరించారు.మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ గారి ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా అప్రోప్రీయే ట్ అథారిటీ కమిటీ పిసిపి ఎన్డిటి చట్టము సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల 1994 పి సిపి ఎన్ డి టి అమల్లోకి వచ్చింది అన్నారు.జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలు విధిగా నిర్దేశించిన రూల్స్ ప్రకారము నిర్వహించాలని తెలిపారు.నిబంధనలు అతిక్రమించినట్లయితే స్కానింగ్ సెంటర్ల యొక్క రిజిస్ట్రేషన్ రద్దు చేయడం జరుగుతుందన్నారు.చట్ట ప్రకారం డాక్టర్లు సిబ్బంది, నిర్వాహకులు ప్రత్యక్షంగా,కానీ పరోక్షంగా కాని చేసిన మొదటి తప్పుకు రూపాయలు పది వేలు జరిమానా,మూడు సవంత్సరాలు జైలు శిక్ష రెండవ సారి తిరిగి తప్పు చేస్తే ఐదు సంవత్సరాలు జైలు శిక్ష 50 వేలు జరిమానా విధించబడుతుంది.లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టము నిబంధనలు ఉల్లంఘించిన స్కానింగ్ సెంటర్ల పై తీసుకోనున్న చర్యలపై, అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.లింగ నిర్ధారణ ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 8074261809 గల గోడ పత్రిక ను ఆవిష్కరించారు.అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేస్తూ డాక్టర్స్ అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,అడిషనల్ డి సి పి లక్ష్మి నారాయణ, జిల్లా వైద్య అధికారి మనోహర్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ సేవలు మరువలేనివి

■ చిత్తశుద్ధి అంకితభావంతో గత 27 సంవత్సరాలుగా దస్నాపూర్ తిరుమల పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ లో సేవలందిస్తున్న శ్రీనివాస్ ను
■ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన
■ ఆదిలాబాద్ పట్టణ సామాజిక కార్యకర్త ముడిపి మోనిష్ రెడ్డి సైన్యం



తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూలై 01 :-ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తిరుమల పెట్రోల్ బంక్ వెల్డింగ్ స్టేషన్లో గత 27 సంవత్సరాల నుంచి ఎటువంటి రిమార్క్ లేకుండా చిత్తశుద్ధితో అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ సేవలను గుర్తించి మంగళవారం శ్రీనివాస్ పుట్టిన రోజు శుభ సందర్భంగా అయినను శాలువాతో సన్మానించి తిరుమల పెట్రోల్ బంకులు పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదుపుమనీష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస్ గత 27 సంవత్సరాల నుంచి తిరుమల బంక్ ఫీలింగ్ స్టేషన్లో విధి నిర్వహణలో భాగంగా అంకితభావంతో విద్యార్థి నిర్వహిస్తున్నందుకు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణ కేంద్రం ముదుపు మౌనిష్ రెడ్డి ఆయన సైన్యం తదితరులు కలిపి శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నర్సరీల నిర్వహణను మరింతగా మెరుగుపర్చాలి

## -కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 1: వన మహోత్సవంలో కీలకమైన నర్సరీల నిర్వహణలో మరింతగా మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన ఇందల్వాయి మండలం గౌరారంలో కొనసాగుతున్న నర్సరీని తనిఖీ చేశారు. పంపిణీకి సిద్ధంగా ఉన్న వివిధ రకాల మొక్కలను పరిశీలించారు. లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో మొక్కలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ఇళ్ల వద్ద నాటే మొక్కలను, అవెన్యూ ప్లాంటేషన్ కోసం ఉద్దేశించిన మొక్కలను వేరువేరుగా విభజిస్తూ పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. వచ్చే సీజన్ వన మహోత్సవం కోసం ఇప్పటి నుండి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకుని, తదనుగుణంగా చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ గౌరారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి గురించి తన వెంట ఉన్న ఎంపీడీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 32 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ తెలుపగా, 29 గ్రౌండింగ్ అయ్యాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 7 ఇళ్లు బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తయ్యాయని, మూడు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులు వేగంగా నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చూడాలని, క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి పర్యవేక్షణ జరుపుతూ, లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట పంచాయతీ కార్యదర్శి ప్రేమలత తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కరెంట్ కష్టాలు

■ కమర్షియల్ మీటర్ల డీడీ లు తీయాలని అంటున్న విద్యుత్ అధికారులు
■ డొమెస్టిక్ మీటర్ల సాంక్షన్ ఇవ్వాలని లబ్దిదారుల డిమాండ్




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 01(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేదలకు ఊరట కల్గిస్తుంది.పేదల స్వంత ఇంటి కలను నిజం చేయడానికి, స్వంత స్థలాలు కల్గి ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఉచితంగా అందించి సుమారు 60 గజాల స్థలంలో ఒక హాల్, వంటగది, మరియు బెడ్రూం అటాచ్డ్ బాత్ రూం నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.రాష్ట్రంలో పేదరికంతో పూరి గుడిసెల్లో, రేకుల షెడ్డుల్లో, చాలా కాలంగా



కిరాయి ఇండ్లల్లో ఉంటున్న వారిని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులుగా గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల సంక్షేమ పథకాన్ని అందిస్తుంది. అధికారులు గుర్తించిన చాలా మంది లబ్దిదారులు ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులు గృహ విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ మీటర్ల కోసం అధికారులను సంప్రదిస్తే విద్యుత్ శాఖ అధికారులు కమర్షియల్ మీటర్లు తీసుకోవాలని అంటున్నారు.అందుకు ఒక్క కమర్షియల్ మీటర్లు సాంక్షన్ కొరకు రూ 4050/(ఇంటి స్థలం కొనుగోలు డాక్యుమెంట్స్ ఉంటే) ఒకవేళ ఇంటి స్థలానికి సంబంధించి నోటరీ డాక్యుమెంట్స్ ఉంటే రూ 7250/ డీడీ తీయాలని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు గృహ అవసరాల కోసం ఇంటి స్థలానికి సంబంధించి కొనుగోలు డాక్యుమెంట్స్ ఉంటే రూ 2825/, ఇంటి స్థలానికి సంబంధించి నోటరీ డాక్యుమెంట్స్ ఉంటే రూ 3650/ రూపాయల డీడీ చెల్లించాల్సి ఉంది. కానీ విద్యుత్ శాఖ అధికారులు ధోరణి తో,ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు కొత్తగా కరెంట్ కష్టాలు వస్తున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, ఇళ్లు లేని నిరుపేదలు నిర్మించుకునే ఇందిరమ్మ ఇళ్ళకు డొమెస్టిక్ మీటర్లు మంజూరు చేయాలని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు వేడుకుంటున్నారు.గృహ అవసరాల మీటర్లు మాత్రమే ఇవ్వాలి

**కొడారి వెంకటేష్**

వినియోగదారుల సంఘం ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్దిదారులకు గృహ అవసరాల విద్యుత్ మీటర్లు మాత్రమే ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందిస్తుంటే,మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు ఇందిరమ్మ లబ్దిదారులు కమర్షియల్ మీటర్లు తీసుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇట్టి విషయమై విద్యుత్ శాఖ అధికారుల ఆలోచన విరమించుకోవాలని,లేనిచో జిల్లా కలెక్టరేట్ ను ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో కలిసి విజ్ఞప్తి చేస్తామన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు గృహ అవసరాల విద్యుత్ ( డొమెస్టిక్) కేటగిరీ 1 కింద 2 కిలో వాట్ల విద్యుత్ ను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణదారులకు సాంక్షన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బదిలీపై వెళ్తున్న డిఆర్డిఏ డిపిఎంలకు పదవీ విరమణ పొందిన అటెండర్ నారాయణకు కు వీడ్కోలు సమావేశం

■ శాలువ పూల బొకేలతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసిన డిఆర్డి సేర్ప్ ఏపిడి జాదవ్ గోవిందరావు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ-జులై 01 :- నిరుపేదలకు పేదలకు సెర్ప్ అమలు చేస్తున్న పథకాలను అందించడంలో విశేషంగా కృషి డిపిఎంలకు డిఆర్డిఏ కార్యాలయంలో గత 30 సంవత్సరాల నుంచి అటెండర్ విధుల నిర్వహించి సోమవారం రోజు పదవీ విరమణ పొందిన అటెండర్ నారాయణ డిఆర్డిఏ అధికారులకు అందించిన సేవలు చిరస్మరణీయమని డిఆర్డిఏ సేర్ప్ ఏపీడి జాదవ్ గోవిందరావు అన్నారు.రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలు పేదలకు అందిస్తున్న పథకాలను చేరవేర్చడంలో గత 25 సంవత్సరాల నుంచి పేదల నిరుపేదలకు అందించిన డిఆర్డిఏ డిపిఎంల సేవలు డి ఆర్ డి కార్యాలయంలో గత 30 సంవత్సరాలు నుంచి అధికారులకు అందుబాటులో ఉండి విశేష సేవలు అందించిన డిఆర్డిఏ అటెండర్ నారాయణ సేవలు మరువలేనివి అని ఆదిలాబాద్ జిల్లా డిఆర్డిఏ ఎడిషనల్ సెర్ప్ డిఆర్డిఏ జాదవ్ గోవిందరావు అన్నారు.రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థలో ఈనెల 25న హైదరాబాద్ లో డిపిఎంలకు బదిలీలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా నుంచి కొమురం భీం ఆసిఫాబాద్ నిర్మల్ జిల్లాలకు బదిలీ అయినా డిఆర్డిఏ డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్లకు డి ఆర్ డి ఏ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన అటెండర్ నారాయణకు సోమవార రాత్రి డి ఆర్ డి ఏ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపిడి జే గోవిందరావు మాట్లాడుతూ



గత 2000 సంవత్సరం నుంచి నేటి 2025 సంవత్సరం వరకు సుమారు 25 సంవత్సరాల వారి సేవలు పేదల కోసమే అంకితం భావంతో పని చేశారని అన్నారు. విధి నిర్వహణలో ఎక్కడికి వెళ్లినా చిత్తశుద్ధితో అంకిత భావంతో విధులు నిర్వహించి మరింత మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఉద్యోగుల బదిలీలో భాగంగా ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది సహజమని. ఎక్కడ వెళ్లిన ఏ జిల్లాకు వెళ్లిన పేదల పక్షాన చిత్తశుద్ధి అంకితభావంతో పేదల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేసే మన సేర్ప్ సంస్థ ద్వారా అందుతున్న పథకాలను గ్రామీణ ప్రాంతాలలోని పేదలు నిరుపేదలకు అందించి మన్ననలను ఆశీర్వాదాన్ని పొందాలని అన్నారు. సూపర్ జూబ్లీగా గత 25 సంవత్సరాలు సుదీర్ఘకాలంగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని పలు మండలాలలో అమలు చేసిన పథకాలలో విజయవంతం చేసి పేదరిక నిర్మూలన సంస్థ అమలు చేసిన పథకాలను నిరుపేదలు పేదలకు దరి చేర్చడంలో విశేషంగా ఎనలేని కృషి చేసిన డిపిఎంలు బిట్ల గంగన్న టి హేమలత. జాదవ్ శేష రావు. ఏ శోభారాణి బాదావత్ నరేందర్ జిల్లాలోని నిరుపేదలు పేదల



కోసం అందించిన సేవలు గుర్తు చేస్తూ నెమరేసుకున్నారు. డిఆర్డిఏ కార్యాలయంలో గత 30 సంవత్సరాలు నుంచి డిఆర్డిఏ కార్యాలయంలో అటెండర్ గా వీధుల నిర్వహిస్తూ అంకిత భావంతో కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అధికారుల మనలను పొందిన డిఆర్డిఏ అటెండర్ నారాయణ సేవలను పలువురు డిఆర్డిఏ ఉద్యోగులు కొనియాడారు. పదవి విరమణ అనంతరం అయినా శేష జీవితం సుఖ సంతోషాలతో గడపాలని పలువురు ఉద్యోగులు కోరారు.

డిఆర్డిఓ ఏపీడి జాదవ్ గోవిందరావు డిపిఎం లతో పాటు అటెండర్ నారాయణ శాలువాతో సన్మానించి బొకే అందించారు ఆయనను కూడా పలువురు డిఆర్డిఏ డీపీఎంలు ఏపీఎంలు సీసీలు అడ్మిన్ అసిస్టెంట్లు డిఆర్డిఏ కార్యాలయ సిబ్బంది అందరు కలిసి బదిలీపై వెళ్తున్న డిపిఎంలకు శాలువాతో సన్మానించి బోకిని అందించి తినేటివిందును స్వీకరించారు. ఈ వీడ్కోలు సన్మాన సభా కార్యక్రమంలో డిపిఎంలు ఎల్ సుగంధ ఎస్ వకుల ఏఓ గంగాధర్ ఏపిఎంలు సీసీలు ఎమ్మెస్సీసీలు డిఆర్డిఏ అడ్మిన్ లు డిఆర్డిఏ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# జులై 9 దేశవ్యాపిత కార్మిక సమ్మెను జయప్రదం చేయండి బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ పిలుపు

కామారెడ్డి, జూలై 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : నిజామాబాద్ జిల్లా కేంద్రం ,శివాజీ నగర్ లో ఉన్న తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం,బిఎల్ టీయూ, రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూలై 9,న జరిగే సమ్మె జయప్రదంకై జిల్లా సదస్సు జరిగింది,దీనికి జిల్లా నాయకులు, సైయ్యద్ అధ్యక్షతన జరిగింది, ముఖ్య అతిథి గా,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు యస్, సిద్దిరాములు హాజరు మాట్లాడుతూ

,బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ,భాగస్వామ్య కార్మిక సంఘాలు, ఎఐసిటీయు,బిఎల్ టీయూ, టీ యుసిఐ,ఎఐఎఫ్ టీయూ,ఐఎఫ్ టీయూ, టీయస్ పి యస్, కే హెచ్ పియస్,టీఎఫ్ టీయూ, బిఎఫ్ టీయూ,తదితర కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జులై 9,న జరిగే జాతీయ సమ్మె




జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుజూలై 9,న జరిగే జాతీయ సమ్మె లో తెలంగాణ రాష్ట్రములోని అన్ని రంగాల కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,స్వతంత్రం పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోది ప్రభుత్వం రద్దుచేసి, పెట్టు బడి దారులకు అదాని,అంబనీ లకు ఉపయెగ పడే చట్టలను తిసుకరవడం, కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,బీడీ పరిశ్రమ పై పెట్టిన ఆంక్షలు ఎత్తి వేయాలని, జి,యస్, టీ,కోఫ్టా చట్టం రద్దు చేయాలని, యావత్తు కార్మికలోకం ముక్తకంఠంతో నినదిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పోరేట్ పెట్టుబ దుదారుల ప్రయోజనాల కోసం దేశ ప్రజలు కార్మికుల పైన భారాలు వేస్తూ ధరలు పెంచుతూ కార్మికుల పనిగంటలు పెంచుతూ కనీస వేతనాలు ఇవ్వకుండా ప్రజల్ని కార్మికుల్ని హక్కులు లేకుండా కట్టు బానిసల్లాగా దిగజారుస్తూ ప్రజా స్వామ్య దేశంలో నియంత పరిపాలన లాగా మారుస్తూ రాజా ్యంగ పరంగా వచ్చిన హక్కుల్ని తొలగిస్తున్నారు యావత్తు కార్మిక లోకం ప్రజా హక్కుల కోసం జరుగుతున్న జాతీయ సమ్మె ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు, జూలై 9,న జరిగే జాతీయ సమ్మె ను జయప్రదం చేయాలని పిలునిచ్చారుఈ కార్యక్రమం లో యూనియన్ జిల్లా నాయకులు, వేణు,రవి, బీడీ కార్మికులు పాల్గొన్నారు,

# ఎల్ హెచ్ పి ఎస్ 29వ ఆవిర్భవ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న



■ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల రమేష్ మాదిగ

కొత్తగూడెం ఆర్ సి జూలై 1 (తెలంగాణ పత్రిక ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం బస్టాండ్ ఏరియాలో ఒక చిల్డ్రన్స్ పార్క్ ముందు ఈరోజు ఉదయం 11 గంటలకి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎల్ హెచ్ పి ఎస్ 29వ వార్షికోత్సవ సభను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా. ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల రమేష్ మాదిగ మాట్లాడుతూ , తెలంగాణ రాష్ట్రంలో ఎల్ హెచ్ పి ఎస్ ఆవిర్భావం నుండి ఈనాటి వరకు ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో తండాలు గ్రామపంచాయ తీలుగా ఆవిర్భవించడమే కాకుండా ఎస్టి జనాభా దామాషా ప్రకారం గా 10% రిజర్వేషన్లు సాధించు కోవడం జరిగిందని తెలియజేస్తూ మరీ ముఖ్యంగా మనం అనుభవిస్తున్న ఫలితాలను 18 శతాబ్దంలోనే మహాత్మ జ్యోతిరావు పూలే కలలు గన్నారని వారు



చేసిన విద్య ఉద్యమ పోరాట ఫలితంగా ఈరోజు రాష్ట్రంలో దేశంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో ముందడుగు వేస్తున్నారని తెలియజేసినారు టాను నాయక్ గురించి చెబుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందుండి పోరాడిన తాను నాయక్ జీవితం ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో బహుజన ఉద్యమానికి ఊపిరి పోసిన మారోజు వీరన్న ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని గుర్తు చేశారు ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు,మల్లెల రామనాథం,ఎస్టి సంఘాల ఐక్యవేదిక నాయకులు వాసం రామకృష్ణ దొర,ఎమ్మార్పీఎస్ నాయకులు కొప్పుల రమేష్ మాదిగ, తుమ్మల శ్రీనివాస్, కు రిమెళ్ళ దుర్గయ్య,వెంకన్న,ఇంకా అనేకమంది బంజారా సోదరులు విద్యార్థులు సైతం పాల్గొని ఆ మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకుపోతామని అభివాదం చేశారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
బుధవారం, జూలై 02, 2025
కరీంనగర్



# సాకేర గ్రామంలో యువకుని సూసైడ్



సోన్ మండల రిపోర్టర్ :- జూలై 1 ( తెలంగాణ పత్రిక) : మండలంలోని సాకేరా గ్రామంలో యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డట్టు ఎస్సై కంభంపాటి గోపి తెలిపారు. గ్రామానికి చెందిన సారంగా విజయ్ 29 సూర్య కుటీర్ లో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డట్టు తెలిపారు. మృతునికి ఇటీవలే వివాహం జరిగింది. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు ఇటీవలే డాక్టర్లను సంప్రదించారని మృతిని తల్లి తెలియజేశారు కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ గోపి తెలిపారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి శాంతి సమన్వయ భావాలను పెంపొందిస్తాయి

- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 1 :జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇస్కాన్ మెట్ పల్లి వారి ఆద్వర్యం లో జగన్నాథ రథయాత్ర ప్రారంభం సందర్భంగా జగిత్యాల రోటరీ క్లబ్ వద్ద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.మాట్లాడుతూ సామాజిక సమగ్రతను పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి,సమన్వయ భావాలను పెంపొందిస్తాయి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు గొప్ప వరం

- కామారెడ్డి జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ అజ్జుబాయ్

కామారెడ్డి, జులై 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా మాచరెడ్డి మండలం,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఇండ్లు లేని నిరు పేదలకు ఒక గొప్ప వరం అని కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ యూత్ జాయింట్ సెక్రటరీ అజ్జుబాయ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లను పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు,అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ గారు ప్రత్యేక చొరవ తీసుకొని నిరుపేదల పట్ల జిల్లా కేంద్రం నుండి మారుమూల గ్రామల వరకు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తన దృష్టికి తీసుకు వెళ్లిన మరుక్షణమే సమస్యలకు స్పందించి సమస్యలను తీరుస్తు ప్రజల మన్నలు పొందుతున్నారని అయన అన్నారు,ప్రత్యేక చొరవ చూపుతున్న ఇలియాస్ కి నా ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలని అజ్జుబాయ్ అన్నారు

# రాజీవ్ యువ వికాస్ పేరుతో యువతను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

- వినోదన్న సైన్యం అధ్యక్షులు ఎగదండి రవి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 1 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన వినోద్ అన్న సైన్యం అధ్యక్షులు ఎగదండి రవి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ తెలంగాణలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న ఇదిగో పథకం, అదిగో పథకం అని ప్రజలను మోసం చేస్తుందని అన్నారు ప్రజా ప్రభుత్వం అంటూ పబ్బం గడుపుతూ.. యువతకు నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస్ పేరుతో దరఖాస్తులు తీసుకొని మూడు నెలలు గడిచిన ఏ ఒక్కరికి కూడా ఒక్క రూపాయి ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల యువత జేబులు చిల్లుపరిచి ఆదాయ,కుల,నివాస సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు గురిచేసి దరఖాస్తులు పెట్టుకొని మూడు నెలలు గడిచిన ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా కాలం వెళ్లబుచ్చుతూ యువతరాన్ని నిరుద్యోగులను నిరాశపరిచే దిశగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా రాజీవ్ వికాస్ పేరుతో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసి నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 01( తెలంగాణ పత్రిక) :సంగారెడ్డి జిల్లా పాశం మైలారం సిగాచి కెమికల్ ఫ్యాక్టరీ లో జూన్ 30వ తేదీన జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మికులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, కుటుంబం లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,క్షతగాత్రులకు మెరుగైన వైద్యం,ఆర్థిక సహాయం అందజేయాలని, యాజమాన్యాల నిర్లక్ష్యం,కార్మిక శాఖ అధికారుల అలసత్వం మూలంగానే జరిగిన ఈ ప్రమాదానికి కారణం అని,ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరపాలని ఐ ఎఫ్ టి యు తెలం గాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రాజా పేట మండల కేంద్రం తహశీల్దార్ కార్యా లయం ముందు ధర్నా చేపట్టి తహసిల్దార్ ఇంద్రాకర్ అనితకు మెమొరాండం అందజేశారు.యాదగిరిగుట్ట మండలం మల్లా పురం లో కార్మిక మృతికి చిహ్నంగా సంఘీభావం తెలిపారు.

# ఓ సి ఎస్ ఓ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా విశేష కృషి చేసిన మెదక్ భరోసా సిబ్బందిని అభినందించిన

- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,01 (తెలంగాణ పత్రిక):6 సంవత్సరాల బాలికపై జరిగిన పి ఓ సి ఎస్ ఓ కేసులో శిక్ష పడే విధంగా విశేష కృషి చేసిన మెదక్ భరోసా సిబ్బందిని మహిళా భద్రతా విభాగం అదనపు డీజీపీ శ్రీమతి చారు సిన్హా ప్రశంస పత్రాన్ని అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ. డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్, అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ భరోసా సిబ్బందిని అభినందించారు.ఈ విషయంలో భరోసా న్యాయ సలహాదారు అడ్వొకేట్ శ్వేత, బాధితురాలిని న్యాయస్థానంలో ప్రశ్నోత్తరాలకు సిద్ధం చేసే బాధ్యతను సున్నితంగా చేపట్టారు. చిన్నారికి ఆ బాధాకర సంఘటనలు మళ్లీ గుర్తుచేయడం ఎంత కష్టం అవుతుందో అర్థం చేసుకుని, ఆమెకు పూర్తి భద్రతాలో, స్నేహ పూర్వక వాతావరణంలో ధైర్యంగా వ్యక్తీకరించేలా మార్గనిర్దేశం చేశారు.ఈ తీర్పు భరోసా కేంద్రం యొక్క న్యాయ, మానసిక సాంకేతిక సేవలపై అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. భవిష్యత్తులోనూ బాధితులకు న్యాయం మానసిక బలాన్ని అందించేందుకు భరోసా కేంద్రం కృషి చేస్తూనే ఉంటుందని అన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఫరీదా బేగం కు సన్మానం



కామారెడ్డి ,జులై 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వి.ఆర్.కె జూనియర్ మరియు ఒకేషనల్ కళాశాల,కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఫరీదా బేగం ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్కె విద్యాసంస్థల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి, కామారెడ్డి రక్తదాతల దాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచంలో డాక్టర్లు కు మాత్రమే భగవంతుని తరువాత భగవంతుని స్థానాన్ని ఇవ్వడం జరిగిందని,ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతూ ఆదర్శంగా నిలుస్తున్న వైద్యుల సేవలు వెలకట్టలేనివని అన్నారు.కరోనా వ్యాధి సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం ప్రయత్నించి కొందరు డాక్టర్లు కరోనా వ్యాధికి బలి కావడం జరిగిందని వారి సేవలు చిరస్థాయిలో నిలిచిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఫరీదా బేగం మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే ఉన్నత స్థాయి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని దానిని సాధించడం కోసం సరియైన ప్రణాళిక,దృఢ సంకల్పం, కష్టపడే స్వభావం ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాన్ని అయినా అధిరోహించవచ్చునని సూచించారు.డాక్టర్ వృత్తిలోకి రావాలనుకునే విద్యార్థులు ఇప్పటినుండి సహనం,ఓపిక కష్టపడే తత్వాన్ని పెంపొందించుకోవాలని అప్పుడే విజయాన్ని సాధించగలుగుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్,డీన్ నవీన్ కుమార్,అధ్యాపకులు ప్రసన్న, శ్రీవాణి,సంజ్యోతి,శ్రీనివాస్, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు

## అటవీశాఖ ఉద్యోగిగా అంకితబావంతో విధులు నిర్వహించిన వ్యక్తి శంకర్

# రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





కొత్తగూడెం ఆర్ సి జూలై 1 (తెలంగాణ పత్రిక) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అటవీశాఖలో ఉద్యోగిగా అంకితబావంతో విధులను నిర్వహించిన ఉన్నత వ్యక్తి శంకర్ అని,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. గత,37 సంవత్సరాలుగా భూక్యా శంకర్ అటవీశాఖలో పని చేసి, సెక్షన్ ఆఫీసర్ గా పదవి విరమణ జరుగుతున్నా సందర్భంగా మంగళవారం,సన్మాన సభ, ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ,శంకర్ నిబద్ధత కలిగిన అధికారిగా విధులు నిర్వహించారన్నారు. వృత్తి ధర్మం పాటిస్తూనే క్రీడాకారునిగా గుర్తింపు పొందారన్నారు. శంకర్ భవిషత్తులో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని,కొత్వాల,అన్నారు.
అనంతరం,కొత్వాల,ఆయనను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో,కొత్వాల, తోపాటు ఎఫ్ డి ఓ. దామోదర్ రెడ్డి, ఎఫ్ ఆర్ ఓ, సురేష్, కాంగ్రెస్ లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, పెద్దమ్మగుడి మాజీ చైర్మన్ మహీపతి రామలింగం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మాలోత్ కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లను బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని మంత్రి సీతక్కకు వినతి

- మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్



కామారెడ్డి, జూలై 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పెన్షన్ దారులకు వారి ఖాతాలలో ప్రతినెల డబ్బును జమ చేయాలని కోరుతూ మంగళవారం గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసంలో వినతిపత్రం అందజేశారు. మండలంలో 7291 పెన్షన్ ఉండగా, ఒక దోమకొండ గ్రామంలోని 3270 పెన్షన్లు ఉన్నాయని వృద్ధులు వికలాంగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. దోమకొండలో రాత్రి వర్షానికి సైతం పెన్షన్లు బారులు తీరారని మూడు రోజులే సమయం కాకుండా ప్రతినెల వారం రోజులపాటు పెన్షన్లు అందించేందుకు సమయం కేటాయించాలన్నారు. దోమకొండ లో ఇద్దరు సిబ్బందితోనే పెన్షన్లు పంపిణీ జరగడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెన్షన్ దారులకు ప్రతినెల బ్యాంకు ఖాతాలలో డబ్బును జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన వినతిపత్రంలో కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, డిసిసి సెక్రెటరీ శ్రీకాంత్ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు తదితరులు పాల్గొన్నారు

# జులై 9, 10 తేదీల్లో జిల్లాలో ఆధార్ మెగా క్యాంపులు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కొత్తగూడెం ఆర్ సి జూలై 1 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు . జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్స రాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0-5 ఏళ్ల పిల్లల ఆధార్లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.
కొన్ని వివరాలు ఆన్లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్లైన్లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు.
కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# వెంకటాపురం మండల కేంద్రాన్ని అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేయాలని డిమాండ్

- జాడి ఈశ్వర్ నేతకాని
- వెంకటాపురం మండలం ని అన్ని
- రంగాలలో అభివృద్ధి చేయాలి



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జులై 1 : చేయబోయే నూతన అసెంబ్లీ నియోజకవర్గాల ఏర్పాటులో భాగంగా ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల కేంద్రం ను అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం గా ఏర్పాటు చేయాలని తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇట్టి నియోజకవర్గ ఏర్పాటు కొరకు వెంకటాపురం లో ఉన్న ప్రధాన అధికార, ప్రతిపక్ష పార్టీలు తీర్మానం చేసి, నూగూరు వెంకటాపురం మండల కేంద్రంగా అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేయాలని ఏక ముక్తా కంఠంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు తమ గళం వినిపించాలని ఈ సందర్భంగా ఆయా పార్టీలను కోరారు. వెంకటాపురం మండలం ఇటు భద్రాచలం, అటు ములుగు నియోజక వర్గాలకు మధ్యలో ఉండి, అభివృద్ధికి నోచుకోవడం లేదని, అరకొర నిధులతో వెంకటాపురం మండలం అభివృద్ధికి అందని దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపురం మండల కేంద్రం లో సెంట్రల్ లైట్ రోడ్ ఏర్పాటు చేయాలని, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని, అంబేద్కర్, కొమరం భీమ్ కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని, దళిత గిరిజన యువత ఉపాధి కొరకు ఏదైనా భారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలని, గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, వెంకటాపురం మండలంలోని ప్రతి గ్రామంలో పూర్తి స్థాయి సీసీ రోడ్లు వేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్సరే, స్కానింగ్, పూర్తి స్థాయి బ్లడ్ టెస్ట్ లు చేసేలా ఏర్పాటు చేయాలని,
వెంకటాపురం మండలం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు.

# జిల్లాను బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చి దిద్దుదాం

- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కలిసి పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ఏటూరునాగారం(ములుగు) జులై1 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:జిల్లాను బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చి దిద్దుటకు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.
మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-11 లో భాగంగా జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1 తేదీ నుండి 31 వ తేదీ వరకు నెలరోజులు ఈ ఆపరేషన్ ముస్కాన్-11 నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల రోజులు పోలీసు శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్, మహిళా సంక్షేమ శాఖ అధికారులు అందరూ సమన్వయంతో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న బాల కార్మికులను, గుర్తించి బాలలను రక్షించాలని, బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్మిక శాఖ అధికారులు జిల్లాలోని వివిధ రిస్క్ ఏరియాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో పనిచేస్తున్న బాలలను రెస్కి చేయాలని సూచించారు. విద్యాశాఖ ద్వారా గుర్తించబడిన బడి బయట ఉన్నటువంటి బాలలను గుర్తించి వారిని తక్షణమే పాఠశాలల్లో చేర్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
పోలీస్ అధికారులు బాలల పరిరక్షణ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతిరోజు గుర్తించబడిన హాట్స్పాట్లను సందర్శించి బాలలను బాల కార్మికులను రిస్కి చేయాలని బాలలను పనిలోపెట్టుకున్నయజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లాలో గర్భిణీ స్త్రీలందరూ హాస్పటల్లోనే ప్రసవం అయ్యేలాగా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రసవమైన ప్రతి శిశువును అందరు అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని జిల్లాలో ఎలాంటి బాలల అమ్మకానికి అక్రమ దత్తతకి తావు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా జిల్లాలో రెండు సబ్ డివిజన్లో వారీగా రెస్క్యూ టీమ్లను ఏర్పాటు చేశామని, ఆ రేస్కీ టీములలో పోలీసు చైల్డ్ వెల్ఫేర్ కార్మిక శాఖ ఇతర అధికారులు ప్రతిరోజు రెస్క్యూలో పాల్గొంటారని అన్నారు. 14 సం.ల లోపు పిల్లలు ఏ పనిలో ఉన్నా, అలాగే 15-18 సం.ల లోపు పిల్లలు ప్రమాదకరమైన పనిలో ఉన్నట్లయితే తప్పనిసరిగా వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి తులా రవి మాట్లాడుతూ రెస్కి చేసిన ప్రతి బాలబాలికలను తక్షణమే వారి అవసరాలను బట్టి బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచి బాలల సంక్షేమ సమితి ఆదేశాల మేరకు ఆయా బాలలను వసతి గృహాలకు తరలించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఇటుకబట్టీలు, భవన నిర్మాణ రంగం, ఇతర వ్యవసాయ కార్యకలాపాల్లో బాలలు పనిచేయడానికి అవకాశాలున్న



ప్రాంతాలను గుర్తించడం జరిగిందని అన్నారు.అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్మాట్లాడుతూ ములుగు జిల్లా లో గతంలో ప్రత్యేక ఆపరేషన్ లో భాగంగా సంరక్షించిన పిల్లల వివరాలను వివరించారు, రెస్క్యూటీలో పాల్గొనే అధికారులు వివిధ మండలాలలో ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రెసిపీ చేసిన బాలలను పునరావాస కేంద్రాలకు తరలించడం, బాలల తల్లిదండ్రులను గుర్తించి వారికి అప్పగించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవరావు, సర్వ శిక్ష అభియాన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజు, అగ్రికల్చర్ ఆఫీసర్ సురేష్ కుమార్,సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, ములుగు ఏటూరునాగారం సబ్ డివిజనల్ టీం సబ్ ఇన్స్పెక్టర్లు కానిస్టేబుల్ లు, జిల్లా బాలల ప్రదర్శన విభాగం సిబ్బంది, కోఆర్డినేటర్ . నరేష్, చైల్డ్ లైన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# వైద్యం ప్రభుత్వ కర్తవ్యం

◆ డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్

**కల్లూరు జూలై 1 (తెలంగాణ పత్రిక) :** ప్రపంచ డాక్టర్ డే సందర్భంగా దేశంలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్స్ అందరికీ ప్రముఖ సీనియర్ డాక్టర్స్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు'డాక్టర్స్ డే' అనేది వైద్యులు సమాజంపై చూపే కీలక ప్రభావాన్ని గుర్తు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రముఖ సీనియర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడానికి, వారు చేసే త్యాగాలను గుర్తించి, గౌరవించటానికి, వారి నుండి స్ఫూర్తి పొందటానికి ప్రపంచమంతటా 'డాక్టర్స్ డే' జరుపుకుంటున్నారు. వైద్య శాస్త్రాన్ని అభివృద్ధి చేయడంలో, ప్రజారోగ్యాన్ని కాపాడటంలో వైద్యులు పోషించే కీలక పాత్రను ఈ వేడుక గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. భారతదేశం అంతటా ప్రఖ్యాత వైద్యుడు, పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న డాఎం బిధాన్ చంద్ర రారు జన్మదినం, వర్ధంతిని పురస్కరించుకుని జులై 1న డాక్టర్స్ డే జరుపుకుంటున్నారు. డాక్టర్ రారు మహాత్మా గాంధీ వ్యక్తిగత వైద్యుడు కూడా. అమెరికాలో శస్త్రచికిత్సలో జనరల్ అనస్థీషియాను మొదటిసారి ఉపయోగించిన క్రాఫోర్డ్ డబ్ల్యూ.లాం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 30న డాక్టర్స్ డే జరుపుకుంటారు. కువైట్‌లో, దీనిని మార్చి 3న జరుపుకుంటారు. నేపాల్‌లో, దీనిని మార్చి 4న జరుపుకుంటారు. బ్రెజిల్ అక్టోబర్ 18న ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుం టుంది. కెనడా మే 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. క్యూబాలో కార్లోస్ జువాన్ ఫిన్లే పుట్టిన రోజైన డిసెంబర్ 3న డాక్టర్స్ డే జరుపుకుంటారు. వైద్యానికి ఫిన్లే చేసిన అద్భుతమైన కృషికి గుర్తింపుగా, క్యూబా ప్రభుత్వం ఆయన పుట్టినరోజున జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. కోవిడ్19 మహమ్మారి సమయంలో వైద్యులు, అసాధారణ ధైర్యానికి, నిస్వార్థతకు నిదర్శనంగా నిలిచారు. వారు రోగులకు చికిత్స చేయడానికి తమ ప్రాణాలను ఫణంగా పెట్టారు. తరచుగా ఎక్కువ గంటలు పని చేస్తూ, ఎక్కువ కాలం తమ కుటుంబాలకు దూరంగా ఉన్నారు. అందరికీ వైద్యం

1917వ సంవత్సరంలో సోవియట్ యూనియన్‌లో ప్రజలందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలనే బృహత్ సంకల్పంతో ప్రపంచంలో మొట్టమొదటిసారి అమలుచారు. ప్రపంచ ప్రజలకు ఒక గొప్ప మోడల్ అయి ది. డాక్టర్‌కి రోగికి మధ్య డబ్బు ప్రస్తావనే లేదు. అటువంటి సమాజం కోసం ప్రపంచ ప్రజలందరూ కలలు కన్నారు. కొన్ని దేశాలలో సాధించారు. కెనడాలో థొరాసిక్ సర్జన్ డాక్టర్ నార్మన్ బెతూన్ స్పెయిన్ రిపబ్లిక్‌ను రక్షించానికి ఇంటర్నేషనల్ బ్రిగేడ్‌లో చేరి అంతర్యుద్ధంలో పాల్గొని యుద్ధభూమిలో క్షతగాత్రులకు రక్తాన్ని ఎక్కించే ప్రక్రియతో ప్రాణాలను కాపాడాడు. జపాన్ వ్యతిరేక పోరాటంలో చైనా ప్రజలకు అండగా యుద్ధ భూమిలో వేల ఆపరేషన్లు చేశాడు. "సెప్సిస్" వచ్చినా మందులను పొదుపు చేయాలని తను యాంటీబయాటిక్స్ వాడనందున మరణించాడు. డాక్టర్ కోట్నిస్ జపాన్ వ్యతిరేక పోరాటంలో చైనా ప్రజలకు అండగా భారత కాంగ్రెస్ పార్టీ పంపిన మెడికల్ టీమ్‌లో చైనా వెళ్ళి పోరాట యోధులకు చికిత్స చేశాడు. ఎపిలెప్సీతో చైనా లోనే 1942లో మరణించాడు. డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి నెల్లూరులో ప్రజా వైద్యశాలను ప్రారంభించి సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో అందించారు. గ్రామీణ యువకులకు ప్రాథమిక వైద్య శిక్షణ ఇచ్చి గ్రామీణ వైద్యులను తయారు చేశారు. క్యూబాలో చేగువేరా నాయకత్వంలో వైద్యం అందరికీ అందుబాటులోకి వచ్చింది. వైద్యం ఒక సేవగా ఎలా ఉండాలనటానికి ప్రయత్నం చేసి చూపించిన మహానుభావులలో వారు కొందరు. దురదృష్టవశాత్తు నేడు వైద్యం ప్రజల ఆరోగ్య హక్కుగా కాకుండా లాభాపేక్షతో కూడిన వ్యాపారంగా మారిపోయింది.

వైద్యం వ్యాపారంగా మారటం అంటే ఆరోగ్య సంరక్షణలో, వైద్య రంగంలో మార్కెట్ సూత్రాలను అన్వయించి పెట్టుబడి పెట్టడం, లాభాలను సంపాదించడం అనే సూత్రాన్ని అమలు పరచటమే. కార్పొరేటు వైద్యం, కార్పొరే ట్ హాస్పిటళ్లు, ఫార్మా రంగంలో ప్రైవేటు కంపెనీలు ప్రభుత్వ సంస్థల స్థానంలో ప్రవేశించిన తర్వాత ఆర్థిక లాభాలకే ప్రాధాన్యత పెరిగింది. అమెరికా జర్మనీలలో అందుబాటులో ఉన్నటువంటి అత్యంత ఆధునిక వైద్య పరికరాలన్నీ భారతదేశంలో లభిస్తున్నాయి. రోగ నిర్ధారణ పరీక్షలకు వైద్య చికిత్సలో వాడే అత్యంత ఆధునిక వైద్య పరికరాలు అమెరికా, జపాన్ జర్మనీల నుంచి దిగుమతి చేసుకో



వాల్సిందే. కొనగలిగిన శక్తి అటు కార్పొరేట్ హాస్పిటళ్లకి లేదా ప్రభుత్వానికి ఉంటుంది తెలిపారు. ప్రభుత్వం క్రమేపి వైద్య రంగానికి బడ్జెట్లో కేటాయింపులు తగ్గించుకుంటూ వస్తున్నది. వైద్య రంగంలో ప్రైవేట్ సంస్థలు తమ పెట్టుబడులను పెంచుకుంటూ పోతున్నాయి. గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, హైదరా బాద్ ఆస్పత్రులలో కూడా ప్రత్యక్షంగా విదేశీ పెట్టుబడులు ప్రవేశించాయి. ఈ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పెట్టిన ఆస్పత్రులు మెల్లిగా చిన్న పట్టణాలకు ప్రత్యేక స్పెషలిస్టులను పంపించటం మొదలుపెట్టాయి. చిన్న ఆస్పత్రుల పతనం ప్రారంభమైంది.

సామాన్య ప్రజలకు కూడా అత్యంత ఆధునిక వైద్యం అందుతుంది. కానీ సామాన్య ప్రజలు కార్పొరేట్ బిల్లులు భరించే స్థితిలో లేకపోవటమే విషాదం. వైద్య వృత్తిలో నైతిక విలువలకు స్థానం లేకుండా పోయిందని అన్నారు. లాభాపేక్ష ఒకటే ధ్యేయంగా వైద్య వృత్తి కొనసాగుతుంది. పెరిగిన మందుల ధరలు, పెరిగిన వైద్య పరీక్షల ఖర్చు, పెరిగిన హాస్పిటల్ ఫీజులు పేద-మధ్యతరగతి ప్రజలు ఖర్చు పెట్టలేక పోతున్నారు. నాణ్యమైన వైద్య సేవలు కేవలం ధనికులకు మాత్రమే అందుబాటులోకి వస్తున్నాయి. వైద్యం వ్యాపారం కావడం వలన సమాజంలోని బలహీన వర్గాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నది. తక్కువ ఆదాయ వర్గాలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు వైద్య ఖర్చులను భరించలేక అప్పులలో కూరుకు పోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరీ వెనుకబడిన ప్రాంతాలలో వైద్య సదుపాయాలు తక్కువగా ఉండటం, వైద్యుల కొరత వల్ల వారికి వైద్యం అసలు అందుబాటులో లేనే లేదు. ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచేలా చూసేందుకు ప్రపంచ వ్యాపితంగా వివిధ ఆరోగ్య సంరక్షణ నమూనాలు ఉన్నాయి. సోవియట్ యూనియన్ మోడల్ చూసిన తర్వాత బ్రిటన్ లో నేషనల్ హెల్త్ సర్వీసెస్ ప్రారంభించారు. బ్రిటన్‌లో వైద్య సేవలు ఉచితంగా లభిస్తున్నాయి.

క్యూబాలో ప్రజలందరికీ అత్యుత్తమమైన వైద్యం అందుబాటులో ఉంచారు. ప్రపంచంలో వైద్యులు ఏ దేశంలో అవసరం ఉన్న క్యూబా సహాయం చేస్తుంది. యూరోప్, కెనడా, చైనాలలో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారు. అమెరికాలో కార్పొరేట్ హాస్పిటల్స్ ప్రజలను కాల్చుకు తింటున్నాయి. హెల్త్ ఇన్సూరెన్స్ లేకపోతే ప్రాణాలు పోయినట్లే. జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీ కి చెందిన హెన్రీ సిజరెస్ట్ నాయకత్వాన యూనివర్సల్ హెల్త్ కోసం 1930లో ఉద్యమం నడిచింది. 1945లో అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ కోసం ప్రయత్నం చేశాడు. కార్పొరేట్ మెడికల్ లాబీ దెబ్బ తట్టుకోలేక అందరికీ వైద్యం ప్రతిపాదనను విరమించుకున్నాడు.

పరిష్కారాలుజివైద్యం కేవలం వ్యాపారం కాకుండా ప్రభుత్వ కర్తవ్యంగా ఉండేలా ప్రజలు, ప్రభుత్వాలు కృషి చేయాలి. యూనివర్సల్ హెల్త్ కవరేజ్ సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ బాధ్యతగా ప్రభుత్వ నిధులతో నిర్వహించాలి చెప్పారు. అందరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులోకి ప్రభుత్వమే తీసుకురావాలి.

ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేసి వ్యాధుల నివారణకు, ప్రాథమిక చికిత్సకు, అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలి. ఆరోగ్య విద్యపై దృష్టి సారించాలి. ప్రాథమిక స్థాయిలో జోక్యం చేసుకున్న చోట మెరుగైన ఆరోగ్య ఫలితాలు లభించటం నేను క్యూబాలోనూ, చైనాలోనూ స్వయంగా చూశాను. వైద్యం అనేది కేవలం లాభాన్ని ఆర్జించే మార్గం కాకుండా మానవతా దృక్పథంతో కూడిన సేవగా మారినప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది. ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాణ్యమైన ఆరోగ్య వ్యవస్థను సాధించటం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. మొత్తం సమాజం యొక్క ఉమ్మడి కృషి వలననే సాధ్యం అవుతుంది. అని తెలంగాణ రాష్ట్ర ప్రముఖ సీనియర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి మనందరం పూనుకోవాలని డాక్టర్స్ డే గుర్తు చేస్తున్నది తెలిపారు.

## జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

◆ జమ్మికుంట పట్టణంలో కార్మికుల సత్తా చాటాలి



**హుజురాబాద్ జూలై 01 (తెలంగాణ పత్రిక):** మంగళవారం రోజు జమ్మికుంట పట్టణంలో బజారు హమాలి వర్కర్స్ యూనియన్, ట్రాన్స్పోర్ట్ హమాలి వర్కర్స్ యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ విస్తృత స్థాయి సమావేశంలో సి టి సిఐ జిల్లా నాయకత్వం హాజరై జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా జమ్మికుంట పట్టణంలో కార్మికుల సత్తా చాటాలని కోరారు. సి టి సిఐ జిల్లా అధ్యక్షులు గిట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ..శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు,పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ చర్యలు భారత రాజ్యాంగం లో ఆర్టికల్ 19(1),ఆర్టికల్ 21,24,39(డి)కి విరుద్ధమైనది. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది. కార్మికుల సమష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది. సమ్మె హక్కును సైతం లేకుండా చేసింది. ఉద్యోగ భద్రత, ఉపాధి భద్రత కోల్పోతారు. కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది అని కార్మిక సంఘాలు భావించాయి. దేశంలోని పరిస్థితులన్నింటినీ సమీక్ష చేసిన కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు 2025 మే 24 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలిపిరించాయి. కానీ 2025 ఏప్రిల్ 22న పహాల్గంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 29 మంది మరణించడం బాధాకరం. కేంద్ర ప్రభుత్వం మే 7న ఆపరేషన్ సింధూరం నిర్వహించింది పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరం ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో దేశ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని 2025 మే 20 జరగవలసిన సమ్మెను 2025 జూలై 9 కి మార్పు చేసింది. జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జమ్మికుంట పట్టణంలో కార్మికులు పెద్ద ఎత్తున హాజరై కార్మికుల సత్తా చాటాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్, జిల్లా కోశాధకారి రాజేశం,జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, ట్రాన్స్పోర్ట్ హమాలి వర్కర్స్ యూనియన్ నేత జక్కుల రమేష్,బజారు హమాలి వర్కర్స్ యూనియన్ నేత ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ ని కలిసిన దళితబందు సాధన సమితి సభ్యులు



**హుజురాబాద్ జూలై 01 (తెలంగాణ పత్రిక):** దళిత బందు సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కి హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితబందు గ్రౌండింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలనీ కోరడం జరిగింది. గత నెల 25 న దళితబందు గ్రౌండింగ్ మొదలుపెట్టారు కానీ ఇప్పటి వరకు కేవలం ఒక లక్ష రూపాయలు ఉన్న కొంతమందికి మాత్రమే మంజూరు చేస్తున్నారు అయితే 490000 పైన రావాల్సిన వాళ్లకు కూడా గ్రౌండింగ్ వేగవంతం చేసే విదంగా ఎంపీడీఓ లకు మున్సిపల్ కమిషనర్లకు అలాగే మండలాల స్పెషల్ ఆఫసర్లకు ఆదేశాలు జారీ చేయాలనీ అడిషనల్ కలెక్టర్ ని కోరడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వచ్చే లోపు పూర్తి స్థాయిలో ప్రతి లబ్ధిదారునికి ఏలాంటి షరతులు లేకుండ నిధులు మంజూరు చేయాలనీ విజ్ఞప్తి చేయడం జరిగింది. అలాగే నియోజకవర్గం కొంతమంది వ్యక్తులు దళితబందు ఆగిపోయింది అని వివిధ సోషల్ మీడియా గ్రూపులో సాధన సమితి పై తప్పుడు ప్రచారం చేస్తూ లబ్ధిదారులను తప్పుద్రోవ పాటించే

ప్రయత్నం చేస్తున్న వారిపై కఠిన చెర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి సభ్యులు కోలుగూరి నరేష్,అకినపల్లి ఆకాష్,ఉదయ్ కుమార్, సౌజన్య పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను సందర్శన

◆ జిల్లా మలేరియా అధికారి మరియు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ

**హుజురాబాద్ జూలై 01 (తెలంగాణ పత్రిక) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి మేడం మరియు డిప్యూటీ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు సందర్శించారు, ఈ సందర్శనలో భాగంగా వసతి గృహంలోని వాటర్ ప్లాంట్ ను, వంటగదిని పరిశీలించి వాటర్ ప్లాంట్ లో వాటర్ లీకేజీ కాకుండా చూసుకోవాలని వంటగది లోకి ఈగలు దోమలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వంటగదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని తగు సూచనలు సలహాలు ప్రిన్సిపాల్ కు ఇవ్వడం జరిగింది,తదనంతరం పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా విద్యార్థులకు చేతులను శుభ్రపరచుకునే విధానం,వ్యక్తిగత పరిశుభ్రత, మరియు పరిసరాల పరిశుభ్రత,కాలానుగుణంగా వర్షాకాలంలో సంభవి



ంచే వ్యాధుల మీద దోమల ద్వారా సంభవించే వ్యాధులు డెంగ్యూ, మలేరియా,చికెన్ గునియా,మెదడువాపు, నీటి ద్వారా సంభవించే అతిసారం, టైఫాయిడ్,జాండీస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం,వ్యాధుల లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలను,డ్రై డే మీద అవగాహన కల్పించడం జరిగింది. బయటి తిను బండారాలా జోలికి వెళ్ళవద్దని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని విద్యార్థులకు సూచించారు, పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు,అలాగే పాఠశాలలోని విద్యార్థులకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



వైద్యాధికారి డాక్టర్ రాజేష్ దగ్గు జలుబు వంటి చిన్న చిన్న సమ స్యలతో బాధపడుతున్న 32 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో జ్వరంతో బాధపడుతున్న నలుగురికి రక్త పూతలు సేకరించి వ్యాధి నిర్ధారణకి ల్యాబ్ కు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి మేడం, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు,డాక్టర్ రాజేష్,డాక్టర్ మహోన్నత పటేల్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్,డి పి హెచ్ ఎన్ విమల,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ లచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ రామ్ సింగ్, హెల్త్ సూపర్వైజర్ శ్రీధరచారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం లు మంజుల,రజిత ఆశా కార్యకర్త రహీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు మెదక్ జిల్లా ఎస్పీడి.వి. శ్రీనివాస రావు



**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,01 (తెలంగాణ పత్రిక):** మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (జులై 01వ తేది నుండి 31 వ తేదీ వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ. డి.వి. శ్రీనివాస రావు ఐపిఎస్ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

## ముందు ఉన్న కార్యవర్గమును కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 1 :** జగిత్యాల జిల్లా కేంద్రం లో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘము గత 11 సంవత్సరాల నుండి నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా సంఘము, జగిత్యాల కార్యవర్గమును ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా కే అరుణ ఆధ్యక్షురాలిగా నూతన జిల్లా కార్యవర్గమును ఏర్పాటు చేసిన సంధర్భముగా యూనియన్ బైలా ప్రకారం బి.చంద్రయ్య అధ్యక్షులు,తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం,జగిత్యాల సిటీ సివిల్ కోర్టు,హైదరాబాద్ నందు అప్పీలు చేసిన సంధర్భమున,జూన్ 20 రోజున ఐఎ నం 753/2025 ఒపి నం 24 జూన్ ద్వారా స్టేటస్ కో ఉత్తర్వులు జారి చేయుచు బి.చంద్రయ్య అధ్యక్షులుగా, కార్యవర్గమును తేది సెప్టెంబర్ 18 వరకు కొనసాగ వలెనని ఉత్తర్వులు జారి చేయనైనది. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షుడు ముజాహిద్ ఖాన్,ఉపాధ్యక్షులు పిల్లి శ్రీను,గంగరాజు,చిన్న నర్సయ్య, కార్యదర్శి ఎల్ల వేణు, సహాయ కార్యదర్శి ఎండీ యూసఫ్, కోశాధికారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజెపి పార్టీని విమర్శించే స్థాయి బీర్ల ఐలయ్యకు లేదు

**తుర్కపల్లి, జూలై 1 (తెలంగాణ పత్రిక) :** బీజెపి పార్టీని విమర్శించే స్థాయి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు లేదని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామ్ చందర్ రావు గత 40 సంవత్సరాలుగా



బిజెపి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కష్ట కాలంలో పార్టీని నిలబెట్టుకుంటూ, నక్సలైట్లతో పోరాడి పార్టీని నిలబెట్టారని అన్నారు. ఎన్నో పదవులను బాధ్యతగా నిర్వర్తించారని, అడ్వకేట్ గా పార్టీకి, పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్నారని అన్నారు. అలాంటి గొప్ప నాయకుని గురించి బీర్ల ఐలయ్య మాట్లాడడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు దమ్ము లేక తెలుగుదేశం పార్టీ అధ్యక్షున్ని తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుని చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి ఏడుమూల ఆంజనేయులు, బీజేవైఎం మండల నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు.

## కొత్తకొండ సబ్ స్టేషన్ వద్ద కారు బైక్ ఘోర రోడ్డు ప్రమాదం



**భీమదేవరపల్లి మండల ప్రతినిధి జులై 1 ( తెలంగాణ పత్రిక) :** భీమదేవరపల్లి మండలం కొత్తకొండ సబ్ స్టేషన వద్ద మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేగంగా వస్తున్న కారు, బైకును ఢీ కొట్టిన ఈ ఘటనలో ఒక యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరొకరికి తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు కొత్త పల్లి గ్రామంలోని సాయి నగర్ కాలనీకి చెందిన శ్రీహరి మరియు వెంకటేశులుగా గుర్తించబడ్డారు. సమాచారం మేరకు, ఆళ్ల శ్రీహరి అక్కడికక్కడే మృతిచెందగా, మంచిల్ల వెంకటేశు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న ముల్కనూర్ పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. బాధితుల కుటుంబ సభ్యులు శోకాసముద్రంలో మునిగిపోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది.

## సమీక్ష సమావేశం



**గుండాల, తెలంగాణ పత్రిక:** మండలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపిడిఓ డి.దేవేందర్ రావు అన్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ కార్యదర్శులు, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు, తాపీ మేస్త్రీలు, స్టీలు సిమెంటు యజమానులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారమే నిర్మాణాన్ని చేపట్టాలని సమీప దూరాన్ని బట్టి రేటు తీసుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా పాల్పడితే చర్యలు తప్పవని లబ్ధిదారులను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత అధికారులకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీ ల్దార్ ఎస్ హరికృష్ణ, మండల పంచాయతీ అధికారి ఎండి సలీం, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏ ఎస్ ఐ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



**తుర్కపల్లి, జూలై 1 (తెలంగాణ పత్రిక) :** తుర్కపల్లి మండల కేంద్రంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, గ్రామీణ వైద్యుడు బొడ్డు కృష్ణ లను రాజాపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఉప్పల రమేష్ శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేసి ఘనంగా సన్మానించి డాక్టర్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

◆ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరిమధుకర్ రావు



హుజురాబాద్, జూలై 01 (తెలంగాణ పత్రిక) :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పటి నుండి ఇప్పటి వరకు ఆరు గ్యారంటీలను సక్రమంగా అమలు చేయలేక పోయిందని,కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చి... స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ 30వ వార్డు అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం కింద ప్రతినెల తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలకు రూ. 2500 ఇస్తామని, అలాగే రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల యువతి,యువకులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందిస్తామని గొప్పగా చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. ఈ పథకం జూన్ 2న ఐదు లక్షల మంది యువతి,యువకులకు రాజీవ్ వికాస యోజన పథకం ద్వారా ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాన్ని అందజేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే ఈ పథకానికి రూ. 9,000 కోట్లు కేటాయించగా ప్రభుత్వం నుండి రూపాయలు 6,250 కోట్ల సబ్సిడీ ప్రకటించారని ఎద్దేవా చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలు చేయడానికి రాష్ట్ర బ్యాంకర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ పథకానికి బ్యాంకర్లు సహకరించాలని తెలిపారని, జూన్ 2న ఈ పథకం కింద ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇస్తామని ప్రకటించి ఇవ్వలేకపోయారని తెలిపారు. అలాగే ఈ పథకం సద్వినియోగం కావాలంటే బ్యాంకర్లు అధికారులు నియమించాలని ఉప ముఖ్యమంత్రి విక్రమార్కను కోరారని తెలిపారు. ఈ పథకం వివరాలు నాలుగు లక్షల రూపాయల వరకు లోన్ పొందే అవకాశం ఉన్నదని, ఈ లోన్ పథకంలో 70% సబ్సిడీ పోగా మిగిలిన 30% డబ్బులు బ్యాంకులకు కట్టవలసి వస్తుందని అన్నారు. ఈ పథకం వివరాల ప్రకారం లబ్ధిదారుడు రూ. 50,000 తీసుకున్నచో ఎలాంటి డబ్బులు కట్టవలసిన అవసరం లేదని, 1,00,000 రూపాయలు తీసుకుంటే పదివేల రూపాయలు కట్టవలెను, నాలుగు లక్షల రూపాయలు తీసుకుంటే లక్ష ఇరవై వేల రూపాయలు బ్యాంకర్లకు కట్టాలని, ఈ పథకం గురించి రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని వివరాలు తెలియపరచి జూన్ 2 న అమలు చేయకపోవడం చాలా దురదృష్టమని ఆయన తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమైందని, ప్రభుత్వం ఉపాధి అవకాశాలు యువతకు కల్పిస్తుంది అనుకుంటే అవి నీటి మూటలే అయ్యాయని ఆరోపించారు.అలాగే చేయూత పథకం ద్వారా వయోవృద్ధులకు నెలకు 4000 రూపాయలు ఇస్తామని, అలాగే పది లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా కల్పిస్తామని ప్రభుత్వం ఇంత వరకు ఆ పథకం యొక్క ఊసే లేకుండా చేసిందని ఆయన విమర్శించారు. ఇకపోతే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణం కింద సొంత ఖాళీ స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలను ప్రకటించిందని, కానీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఎల్-1, ఎల్-2, ఎల్-3 గా వివిధ కేటగిరీలుగా విభజించింది కానీ సొంత జాగా ఉన్నవారికి ప్రభుత్వం నిర్ణయించిన కొలతలు 400 నుండి 600 లోపు చదరపు అడుగులు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు డబ్బులు వస్తాయని తెలపడంతో దాదాపు స్థలం ఉన్న కొంత మందికి 390 చదరపు అడుగుల కొలతలు ఉన్నవారికి ఈ ప్రయోజనం పొందలేకపోతున్నారని అన్నారు. అలాగే గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఒక గదికి గాను లబ్ధిదారునికి నేరుగా 70 వేల రూపాయలు, మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి 14 వేల రూపాయలు నేరుగా లబ్ధిదారునికి ఇచ్చారని, కాబట్టి ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి సొంత జాగా కలిగిన వారికి నేరుగా లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, వారికున్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటారని లబ్ధిదారులు కోరుచున్నారు. హుజురాబాద్ పట్టణంలోని సిర్సపల్లి రోడ్డుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూములను నిరుపేదలకై, సొంత ఖాళీ స్థలం లేని వారికి, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని కోరారు. ఇకపోతే ఇటీవల నూతనంగా తెల్ల రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు గృహ జ్యోతి పథకం వర్తించేటట్లు చేయాలని, ఈ పథకం కింద నూతన తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారునికి ఉచిత కరెంట్ 200 యూనిట్లు పొందేందుకు" ప్రజా పాలన" కార్యక్రమం ద్వారా గాని లేదా గ్రామాలలోని గ్రామపంచాయతీలు, మండలాలలోని మండల పరిషత్తులు, పట్టణాలలోని మున్సిపల్ కార్యాలయాలు, నగరాలలోని నగరపాలక సంస్థల అధికారులతో కొత్తగా రేషన్ కార్డులు తీసుకున్న లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ (గృహ జ్యోతి )పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా కేసరి మధుకర్ రావు ప్రభుత్వాన్ని కోరారు.

## సిపిఎం నాయకులు ముందస్తు అరెస్ట్




సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక ) జూలై 1 :పటాన్చెరు ప్రాంతానికి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని ముందస్తుగా సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ను సదాశివపేట స్థానిక పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంఘాల నాయకుల పట్ల ప్రజాల తరపున పోరాటాలు నిర్వహిస్తున్న నాయకులపై నిర్బంధ కాండ ప్రయోగించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చి 18 నెలలు పూర్తి అవుతున్న ఈ కాలంలో అతి తక్కువ కాలంలోనే పోలీసులను పెట్టి ప్రజా ఉద్యమాలను అనసి వేసే ప్రయత్నం చేస్తుంది అన్నారు. ఎన్ని నిర్బంధాలు వచ్చినా ప్రజా పోరాటాలు ఆగవు అని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## ప్రభుత్వ డాక్టర్ కి ఘనంగా సన్మానం

◆ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియ జేసిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు



మందమర్రి టౌన్ జూలై 1 (తెలంగాణ పత్రిక) :మందమర్రి ప్రభుత్వ వైద్యుడు రాపాక రమేష్ గారిని డాక్టర్స్ డే సందర్భంగా, శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, మందమర్రి మండల అధ్యక్షుడు ఎండి మతిన్ ఖాన్, మందమర్రి నాయకులు షేక్ రహీం బాబా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జనసమితి మండల అధ్యక్షునిగా పల్లెర్ల శ్రీనివాస్ నియామకం



హుజురాబాద్ జూలై 01 (తెలంగాణ పత్రిక) :తెలంగాణ జనసమితి పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షునిగా పల్లెర్ల శ్రీనివాస్ ని నియమిస్తున్నట్టు తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ మోరె గణేష్ తెలిపారు.తెలంగాణ జన సమితి యువజన విభాగంలో చురుకుగా పాల్గొని పలు సమస్యల పట్ల అనేక పోరాటాల్లో పాల్గొన్నటువంటి పల్లెర్ల శ్రీనివాస్ కి ఈ అవకాశం కల్పించాల్సిందిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు, మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి ల సూచన మేరకు తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,ఎంఎల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని తెలిపారు.మునుముందు ప్రజల సమస్యల పట్ల పార్టీ బలోపేతం పట్ల కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా పల్లెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు కి,మహిళా విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి,జిల్లా కన్వీనర్ మోరె గణేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## సంస్థాగత నిర్మాణంలో డిపిఎం టి హేమలత డి ఆర్ డి ఏ

◆ ఉద్యోగులకు అందించిన సేవలు చిరస్మరణీయం
◆ డి ఆర్ డి ఏ అడిషనల్ ఏపీ డి జాదవ్ గోవిందరావు



తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జులై 01 :-ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాతో పాటు ప్రస్తుతము ఆదిలాబాద్ జిల్లా డిఆర్డి కార్యాలయంలో సంస్థ గత నిర్మాణం డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ జూన్ నెల 25న హైదరాబాద్లోని మహాత్మ జ్యోతి బాపూలే కార్యాలయంలో జరిగిన కౌన్సిలింగ్లో డీపీఎం హేమలతకు నిర్మల్ జిల్లా సోషల్ సెక్యూరిటీ సామాజిక భద్రత పెన్షన్ విభాగంలో నిర్మల్ జిల్లా డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ గా పోస్టింగ్ ఇచ్చినట్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేయడంతో మంగళవారం సాయంత్రం ఆదిలాబాద్ డిఆర్డి కార్యాలయంలో డిఆర్డిఏ ఎడిషనల్ ఏపిడి గోవిందరావు నూతనంగా ఆదిలాబాద్ డిఆర్డి కార్యాలయంలో జాయిన్ అయినా డిపిఎంలు కే జ్ఞాను. సాయి ప్రసాద్ బి శోభారాణి ఎల్ సుగంధ వకులా. రమాకాంత. డి ఆర్ డి ఎ పెన్షన్ సెక్షన్ వర్షా హెచ్ఆర్ హెచ్డి ఫామ్ ఐబి పెన్షన్ ఏటీఎంలు. తమలవారి శ్రీనివాస్. పద్మ స్వామి ఏ కిరణ్ కుమార్ కవిత మాధవి. ఆదిలాబాద్ సేర్ప్ జేఏసీ అధ్యక్షులు. సోన్ కాంబ్లీ శుద్ధోదన్ బొజ్జ వారి సంతోష్ కుమార్. జాబ్ సెక్షన్ బొజారెడ్డి అడ్మిన్ అసిస్టెంట్ నారాయణస్వామి. వసీం శిరీష కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో డాక్టర్ డే సందర్భంగా



సంగారెడ్డి: కాంసెన్సీ (తెలంగాణ పత్రిక )జూన్ 1 : సదశివపేట వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో డాక్టర్ శివరాజ్ కి మరియు రాష్ట్ర మంజీరా రైతు సమాఖ్య అధ్యక్షుడు పృథ్వీరాజ్ జన్మదిన వేడుకలుఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా రాజు మాట్లాడుతూ వైద్య నారాయణ హరి అన్నారు వైద్యుడు దేవునితో సమానమని కొనియాడారు ఈ కార్యక్ర మంలో తాజా మాజీ కౌన్సిలర్ విద్యాసాగర్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు అని శెట్టి జయప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్, మోమిన్ పేట్ మాజీ ఎంపీపీ శివకుమార్ స్వామి, జిల్లా నాయకులు పట్లోళ్ల శేఖర్, ప్రేమ్చంద్ పాల్గొన్నారు

## ఆరోగ్య ప్రధాతలకు ఆత్మీయ సన్మానం



బోథ్, జులై 1,తెలంగాణ పత్రిక :బోథ్ మండల కేంద్రంలో డాక్టర్స్ డే ని పురస్కరించుకుని బోథ్ మండలంలోని నాయకులు, పద్మశాలి సంఘం సభ్యులు ఘనంగా డాక్టర్స్ డే సంబరాలు నిర్వహించారు.ప్రభుత్వ సి ఎచ్ సి ఆసుపత్రిలో జిల్లా రిమ్స్ ఆస్పత్రికి డి సి ఎచ్ ఎస్ డా.ఉపేందర్ జాధవ్, డా. రవీంద్ర ప్రసాద్ ,డా.మిథిలేష్ 2టి వింగ్ సుశాంత్. డి సి హెచ్ ఎస్ అసిస్టెంట్ సాజిత్ ఆదిలాబాద్ లతో కేక్ కట్ చేయించి శాలవలతో సత్కరించారు. బోథ్ మండలానికి చెందిన డా.,నవీన్ రెడ్డి, డా.,, స్వామి లను బోథ్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్,మాజీ వర్డ్ మెంబర్ వినయ్,రూప్చంద్,రవి బీ అర్ ఎస్ నాయకులు శాలువాతో సన్మానించడం జరిగింది. డాక్టర్ అంటే మరో పునర్జన్మను ప్రసాదించే దేవుడని,ఆపద అపాయం సమయంలో మన ఆరోగ్య సమస్యలను దూరం చేసి మన జీవితానికి కొత్త మార్గం చుపే జీవిత సృష్టికర్త ఒక్క డాక్టర్ మాత్రమే అని కొనియాడారు.

## ఖమ్మం మహబూబాబాద్ రోడ్డును డాక్టర్ పద్మశ్రీ వనజివి రామయ్య మార్గ్ గా ప్రకటించాలి





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూలై 1) :డాక్టర్ పద్మ శ్రీ వనజీవి రామయ్య 88వ జయంతి వేడుకలు మొల్లమాంబ కుమ్మరి సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారి స్వగృహంలో వారి కుటుంబ సభ్యులు తో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది లు గా మొల్లమాంబ సంఘం గౌరవ అధ్యక్షులు చిలివేరు జనార్ధన్గారు. జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల సైదులు. సీనియర్ అడ్వొకెట్, మొల్లమాంబ సంఘం గౌరవ సలహాదారులు ఓరుగంటి శేషగిరి రావు మాట్లాడుతూ వనజివి రామయ్య కోటి మొక్కలు నాటి తాను పుట్టిన నేల తల్లి రుణం తీర్చుకున్నాడు కానీ ఆ మహానుభావుడి ఆశయం కోసం ఉద్యమించాల్సిన అవసరం మనందరి పైన వున్నది, నేటి బాల బాలికలకు ఆయన చేసిన కృషిని తెలియజేయాల్సిన అవసరం ప్రభుత్వాలపైన ఉన్నది. గొప్ప సామాజిక పర్యావరణ వేత్తను ఈ దేశం కోల్పోయిందని అన్నారు ఎన్నో రకాల విత్తనాలను మొక్కలను తొలకరి మొదలైనప్పుడు ఆయన ఈ జిల్లావ్యాప్తంగా మోటార్ సైకిల్ పై తిరుగుతూ విశేషంగా నాటిన కృషివలుడని కొనియాడారు అంతటి మహానుభావుడి జ్ఞాపకార్థం ఆయన పేరు చిరస్థాయిలో నిలిచిపోయే విధంగా ఖమ్మం ప్రజలు కొనియాడుతారు

## విద్యార్థులకు అవగాహన కల్పించిన భరోసా టీం



నూతనకల్,జులై 1,(తెలంగాణపత్రిక) :నూతనకల్ మండలం పెదనేమీల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదనెమిల లో సూర్యాపేట జిల్లా భరోసా టీం కో ఆర్డినేటర్, కౌన్సిలర్ జోరు పవిత్ర, సపోర్ట్ పర్సన్ మౌనిక ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు వివిద అంశాలపై అవగాహన కల్పించారు. మొబైల్ వినియోగం తో కలిగే అనర్థాలు,సోషల్ మీడియా లో అపరిచితులతో స్నేహం వలన కలిగే అనర్థాలు,సైబర్ నేరాలు,బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు డి శివయ్య మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో అపరిచితుల తో స్నేహం విషయం లో చాలా జాగ్రత్తగా ఉండా లని,సోషల్ మీడియాకు దూరంగా ఉండి.. భద్రత కు,బంగారు భవిష్యత్తు కు పునాదులు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరికృష్ణ చారి, ఉమారాణి, వెంకయ్య, సువర్ణ లక్ష్మి ,షమీమ్ సుల్తానా, ప్రశాంతి, విజయలక్ష్మి ,సుధీర్ కుమార్ ,సైదయ్య, విద్యార్థిని- విద్యార్థులు పాల్గొన్నారు.

## మొహరం వేడుకలకు విద్యుత్ సామాగ్రి వితరణ అవసరమైన మేరకు కొనిచ్చిన చక్రధర్ గౌడ్



నంగునూరు, జూలై 1 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో మొహరం వేడుకలకు అవసరమైన విద్యుత్ సామాగ్రి కొనుగోలుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్ గౌడ్ ఆర్థిక సహాయం చేశారు. మొహరం వేడుకలకు గాను అవసరమైన విద్యుదీకరణ (ఎల్ ఈ డీ విద్యుత్ దీపాలు, రంగుల విద్యుత్ దీపాలకు అవసరమైన విద్యుత్ సామాగ్రి) సామాగ్రి కావాలని మొహరం కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన కాంగ్రెస్ నాయకుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాదగోని చక్రధర్ గౌడ్ వెంటనే నంగునూరు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ ద్వారా అవసరమైన సామాగ్రి అందించారు. మొహరం పండుగ ఘనంగా జరపాలని, ఏమైనా అవసరం అయితే ఫోన్ చేయాలని చక్రధర గౌడ్ వారికి సూచించారు. మొహరం కమిటీ సభ్యులు చక్రధర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అబ్దుల్, కోల యాదగిరి, మహేశ్ , అనరాజు, అప్పిస నర్సిములు, పల్లపు శేఖర్, యాట సాయిబాబు, అనరాజు మహేశ్, గౌరబోయిన భాస్కర్, కోల సాయిరాం, నర్సింహా రెడ్డి, మెతుకు రాజిరెడ్డి, అనరాజు తరుణ్, సోప్పరి సంజీవ్, పల్లపు భాను పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాటుకు బానిస కావద్దు రాజగోపాలపేట ఎస్సై ఎం.డి. ఆసిఫ్






నంగునూరు, జులై 1 (తెలంగాణ పత్రిక): చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావద్దని రాజగోపాల పేట ఎస్సై ఆసిఫ్ అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించాలని తెలిపారు.అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని అన్నారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని విద్యార్థులు మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళల రక్షణ చట్టాలు, షీ టీమ్ విధులు, షీ టీమ్ ద్వారా రక్షణ పొందే విధానాన్ని వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సామాజిక రుగ్మతలు, వాటి దుష్పలితాలను ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ రావు సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళా కానిస్టేబుళ్లు మమత, రజని, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారత్ బంద్ పోరాటానికి నిరసన

వాంకిడి జూలై 1 (తెలంగాణ పత్రిక) : బీహార్ రాష్ట్రంలోని గయ జిల్లా బుద్ధగయ లోని మహాబోధి బుద్ధ విహార్ ను బౌద్ధులకు అప్పగించాలని బౌద్ధ భిక్షులు జూలై 1న భారత్ బంద్ కు పిలుపు ఇవ్వగా భిక్షుల మద్దతుగా వాంకిడి మండల కేంద్రంలో మంగళవారం బౌద్ధ ఉపాసకులు మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ ఎదురుగా ఉన్న జాతీయ రహదారి సర్వీస్ రోడ్ పై నిరసన తెలిపారు. మహా బోధి బుద్ధ విహార్ ముక్తి ఆందోళన గత మూడు నెలలుగా కొనసాగుతున్నా బీహార్ పాలకులు పట్టించు కోవడం లేదని, దానికి నిరసనగా దేశ వ్యాప్తంగా బౌద్ధులు ఇందులో భాగస్వాములు చేయడానికి ఈ బంద్ కు పిలుపు ఇచ్చారని ఆసిఫాబాద్ జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు అశోక్ మహుల్కర్, అంబేద్కర్ సంఘం వాంకిడి అధ్యక్షులు దుర్గం దుర్గాజిలు అన్నారు.బీహార్ రాష్ట్రంలోని పాలకులు ఒక వర్గానికి వత్తాసు పలికి 1949లో ఏర్పాటు చేసిన ఇందులో చాలా లోపాలు ఉన్నాయని దీనిని రద్దు చేయాలని లేక పోతే ఈ ఆందోళన ఇలానే కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే,బౌద్ధ సమాజం,అంబేద్కర్ సంఘం నాయకులు పాండుజి,రోషన్, అరుణ్ ,రాజేంద్రప్రసాద్ రమేష్, మనోజ్, నూతన్ ,వివేక్ ఉప్రే, సురేందర్, దుర్గం చింటూ, దుర్గం ప్రశాంత్, స్వాగత్, ఇంద్రజీత్ తదితరులు పాల్గొన్నారు.

## జెత్వాన్ బుద్ధ విహార్ లో వర్ష వాస్ కమిటీ ఎన్నిక



వాంకిడి జూలై 1 (తెలంగాణ పత్రిక):- భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,వాంకిడి మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రేల సమక్షంలో మండల వర్షవాస్ కమిటీని మంగళవారం జేత్వాన్ బుద్ధ విహార్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే,ఉపాధ్యక్షులుగా మహుల్కర్ విక్రూ, జాడే రోషన్ , ప్రధాన కార్యదర్శి దుర్గం పెంటు, కార్యదర్శులుగా సెల్వట్కర్ పెంటు, ఖొబ్రగడే చంద్రమణి,కోశాధికారిగా దుర్గం చింటూ,జాడే వెంకటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వాంకిడి వైద్యునికి ఘనం గా సన్మానం



**వాంకిడి జూలై 1 జాతీయ వైద్యుల దినోత్సవం :**పురష్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో నిరంతరం అత్యుత్తమ సేవలందిస్తున్న ఉత్తమ వైద్యులు వినయ్ ఉప్రే గారిని భారతీయ బౌద్ధ మహా సభ, అంబేద్కర్ సంఘం, సిద్దార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో ఘనంగా సన్మానం చేశారు. వినయ్ కుమార్ గారు వాంకిడి లో పుట్టి ,పెరిగి కష్టపడి చదవి వైద్యుడు అయ్యారని ,అందుకు చాలా గర్వంగా ఉందని, అది కూడా వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రి లో స్థానిక ప్రజలకు సేవలను అందించడం సంతోషంగా ఉందని వినయ్ కుమార్ గారిని కొనియాడారు.సమాజంలోని చదువుతున్నా యువకులు వినయ్ కుమార్ గారిని ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి ప్రతి విభాగంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయి కి వెళ్ళాలని, సమాజానికి ఇలానే సేవ చేయాలని సమాజ పెద్దలు కోరారు.ఈ కార్యక్రమం లో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,
మండల భారతీయ పాండుజి,బౌద్ధమహాసభ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి ఉప్రే విజయ్, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే,సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్,సమాజ అధ్యక్షులు రాజేశ్వర్,బౌద్ధ ఉపాసకులు ,వర్ష వాస్ అధ్యక్షులు పాండుజి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన బురాని శ్రీకాంత్



**దుబ్బాక, జూలై01(తెలంగాణ పత్రిక):** దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజిపేట వార్డులో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షులు బురాని శ్రీకాంత్ కరాటే మాస్టర్, స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి గూడు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి విడుతల వారిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరూ అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ జాహ్నవి, వార్డు ఆఫీసర్ రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, 9వ వార్డు ఇంచార్జ్ గట్టు శ్రీకాంత్, ఎర్వ కుమార్, గట్టు కిరణ్, మాజీ కౌన్సిలర్ బత్తుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబందనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రవేట్ పాఠశాలలు

- మాంటోస్సరి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి
- అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ డిమాండ్



**హుస్నాబాద్, జూలై,01 (తెలంగాణ పత్రిక) :** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలు మరియు యూనిఫామ్ విక్రయిస్తున్న స్థానిక మాంటోస్సరి పాఠశాలను తనిఖీ చేసి పుస్తకాలు మరియు యూనిఫామ్ పట్టుకోవడం జరిగిందని, అనంతరం మండల విద్యాధికారులు వచ్చి అక్రమంగా నిల్వ ఉంచిన పాఠ్యపుస్తకాల గదిని సీజ్ చేయడం జరిగిందని ఏబీవీపీ నగర కార్యదర్శి చరణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మాంటోస్సరి పాఠశాలలో పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ విక్రయిస్తు సరస్వతీ నిలయాలుగా నిలవాల్సిన పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా పుస్తకాలు, యూనిఫామ్, స్టేషనరీ, బస్ చార్జీల ఇలా అనేక రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాంటి పాఠశాలలను గుర్తించి విద్యాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని,పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగరఉపాధ్యక్షులు రాజు,రాహుల్ నగర సంయుక్త కార్యదర్శి అంజి, నగర కన్వీనర్ పూర్ణ చందర్,కార్యకర్తలు రాజేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ జారీలో నిర్లక్ష్యం వద్దు

- సిడిఎంఎ అసిస్టెంట్ డైరెక్టర్ ఋషికేష్ శ్రీవాత్సవ్



**దుబ్బాక, జూలై01(తెలంగాణ పత్రిక):**దుబ్బాక పురపాలికలో పలు వాణిజ్య, వ్యాపార దుకాణాలకు జారీ చేసే ట్రేడ్ లైసెన్స్ ల ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్లక్ష్యం వద్దని సిడిఎంఎ అసిస్టెంట్ డైరెక్టర్ ఋషికేష్ శ్రీవాత్సవ్ అన్నారు. మంగళవారం దుబ్బాక పురపాలిక కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.పురపాలికలో జారీ చేస్తున్న ట్రేడ్ లైసెన్స ప్రక్రియ, భువన్ యాప్ లో ఇంటి పన్నులు చెల్లించే భవనాలకు సంబంధించిన వివరాలు, రెండు పడక గదుల ఇళ్ల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, కార్యక్రమాలను దుబ్బాక పురపాలిక కమిషనర్ కె.రమేష్ కుమార్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలికలో దుకాణాలు, వ్యాపారాలు నిర్వహించేవారికి తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సులు దరఖాస్తు చేసుకునే విధంగా పురపాలక సిబ్బంది మరింత అవగాహన కల్పించాలన్నారు. భువన్ యాప్ లో ప్రతి ఆస్తి పన్నుకు సంబంధించిన మదింపు వివరాలు, భవనాల చిత్రాలు, భవనాల విస్తీర్ణం, ఆస్తి పన్ను చెల్లించని,
అక్రమ భవనాల వివరాలు, వాణిజ్య దుకాణాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. పురపాలికలో గత నెల జూన్ 2 నుంచి సెప్టెంబర్ 10 వరకు నిర్వహిస్తున్న 100 రోజులు-50 కార్యక్రమాల బృహత్ ప్రణాళికను మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పలు వార్డుల్లో పారిశుద్ధ్య పరిస్థితులను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పురపాలిక మేనేజర్ ఎజ్జు శ్రీనివాస్, సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు నరసయ్య, రమేష్, రాజయ్య, సాయికుమార్, ఇన్చార్జి పారిశుద్ధ్య అధికారి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ జన్మనిస్తే,వైద్యులు పునర్జన్మనిస్తారు

- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, కేడం లింగమూర్తి
- హుస్నాబాద్ లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన







**హుస్నాబాద్, జులై, 01 (తెలంగాణ పత్రిక) :**అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిచ్చి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారని వారి సేవలు మరువలేవని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు.జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణం లోని బురుజు పక్కన గల రైతు బజార్ కాంప్లెక్స్ లో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని డాక్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అక్కు శ్రీనివాస్ తెలిపారు, వైద్య శిబిరాన్ని జిల్లా గ్రంధాలయం చైర్మన్ కేడం లింగమూర్తి, వ్యవసాయ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్,మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్,నాయకులు కోమటి సత్యనారాయణ,ఎండి హాసన, వల్లపు రాజు,వాల నవీన్,తదితరులు ప్రారంభించారు.అనంతరం వైద్య శిబిరంలో స్త్రీ,పిల్లలు,ఎముకల, పిల్లల,జనరల్,దంత వైద్య నిపుణులు తో మరి కొందరు వైద్యులు వైద్య సేవలు అందించడం జరిగిందని ఈ శిబిరం ద్వారా సుమారు 238 మంది వైద్య సదుపాయాలు పొందారని వారందరికీ ఉచిత వైద్యం తో పాటు మందులు కూడా అందించామని వైద్యుల సంఘం అధ్యక్షుడు డా.సప్త ఋషి తెలిపారు,ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు డా.అక్కు శ్రీనివాస్ మాట్లాడుతూశిబిరం లో పాల్గొన్న వైద్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ,దాదాపు గా ఈ శిబిరంలో పాల్గొన్న వైద్యులంతా స్థానికులే ఇక్కడే పుట్టి ఇక్కడే సేవలందిస్తున్న మనందరం ప్రాంతానికి రుణపడి ఉండాలని ఎప్పుడూ అవకాశం వచ్చినా ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే ప్రయత్నం చేయాలని..వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే మహాశక్తిగా ప్రజలకు సేవ చేయాలి,అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ నిస్తారానే విషయం మరవకూడదు అని వైద్య వృత్తి మహా వరం అని అలాగే స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పోన్నం ప్రభాకర్ ప్రాంతానికి తన శక్తి మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా సేవ చేస్తున్నారని ఇటీవలే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని 250 పసకల ఏరియా హాస్పిటల్ గా ప్రారంభోత్సవం చేసిన విషయం మనందరికీ తెలిసిందే అందులో భాగంగా ఇక్కడే వైద్య వృత్తిలో పీజీ కోర్సు ఏర్పాటు కూడా కృషి చేస్తామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కూడా హామీ ఇవ్వడం జరిగిన విషయాన్ని గుర్తు చేస్తూ,మాత శిశు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అని అన్నారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కి హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ శిబిరంలో డాక్టర్ అసోసియేషన్ సభ్యులు తిరుపతి,ధర్మ,శ్రీనివాస్ శ్రీకాంత్, సందీప్, రాజన్,దాస్,సంపత్,సురేష్,అన్వేష్,రమాదేవి,విజయలక్ష్మి,సమత, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి ప్రశాంతమైన జిల్లాను ఆదిలాబాద్ ప్రజలకు అందజేసేలా పోలీసు విధులు నిర్వహించాలి

- ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.
- ప్రతి గ్రామానికి ఒక విపిఓ ని కేటాయించి వారి ఫోన్ నెంబర్ గోడలపై రాయించాలి, మరియు పోలీసు మీకోసం కార్యక్రమాలు నిర్వహించాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్






**తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జులై 01 :-** రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలి .రానున్న పంచాయతీ ఎన్నికలకు గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. లిమంగళవారం రోజు నుండి జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభం నెలరోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమలు. డయల్ 100 ను ప్రజలు విరివిగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలి.
పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు యూనిఫామ్ ధరించాలి.పెండింగ్లో ఉన్న కేసుల ప్రస్తుత స్థితిగతులు, వాటి కారణాలపై సమీక్ష. నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.మంగళవారం రోజు ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు జిల్లాలోని అన్ని పోలీసు కార్యాలయాలు అధికారులు సిబ్బంది సమక్షంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ నేతృత్వంలో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది గ్రామాలలో సందర్శిస్తూ పోలీసు మీకోసం కార్యక్రమాల నిర్వహిస్తూ గ్రామీణ స్థాయి ప్రజలకు మరింత సత్సంబంధాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. రానున్న పంచాయతీ ఎలక్షన్లకు పకడ్బందీగా ఏర్పాట్లు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండటానికి గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకున్న నిమిషాల వ్యవధిలో పోలీసులకు సమాచారం అందేలా ఉండాలన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా చూడాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క గ్రామానికి విలేజ్ పోలీసు ఆఫీసర్ ను కేటాయించి ఆ గ్రామాలలో పోలీసు అధికారుల పేర్లు గోడలపై రాయించాలన్నారు. సమాధానం ముఖ్యమైన సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు స్టేషన్ హౌస్ అధికారి సంఘటనా స్థలాన్ని పరిశీలించి సరైన దర్యాప్తు కేటాయించాలని దీనివల్ల పోలీసులపై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. ఈరోజు నుండి ఆరు నెలల పాటు ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమవుతుందని జిల్లాలో ఇద్దరు సీఐలు పద్మ అంజమ్మ ఆధ్వర్యంలో రెండు బృందాలు ఆదిలాబాద్ మరియు ఉట్నూర్లలో బాల కార్మికుల నిర్మూలన పై కార్యక్రమాలు నిర్వహిస్తుందని, దుర్మార్గంగా వ్యవహరిస్తూ బాలల చేత వెట్టిచాకిరి చేపిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా డయల్ 100 సేవలపై పోలీసు మీకోసం కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన కల్పించాలని జిల్లా పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తమ సహాయ సహకారాలు అందిస్తుందని హామీ గా తెలియజేయాలన్నారు. ఈరోజు నుండి నెలరోజుల పాటు జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని అనుమతులు లేకుండా ఇలాంటి సభలు ర్యాలీలు నిర్వహించకూడదు అని తెలిపారు. గుంపులు, గుంపులుగా ప్రజలు తిరగడానికి అనుమతులు లేవని, మారణాయుధాలు కథలు లాంటి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ముందస్తు అనుమతులు లేకుండా ఇలాంటి సభలు సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ పద్ధతి ప్రకారం యూనిఫామ్ ధరించి విధులు నిర్వహించాలని సూచించారు.నేరాల నియంత్రణకై ప్రత్యేకంగా రాత్రి సమయాలలో గా, పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని, రాత్రి సమయాలలో ఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా అనుమానితులను పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ప్రమాదాల నివారణకి రాత్రి సమయాలలో సాయంత్రం సమయాలలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో పూర్తిస్థాయిలో అసాంఘిక కార్యక్రమాలను రూపుమాపే దిశగా జిల్లా పోలీసు వ్యవస్థ పటిష్ట మైన చర్యలు చేపడితూ, నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. మాదక%స్త్ర% ద్రవ్యాలను, గంజాయి లాంటి వాటిని జిల్లాలు రూపుమాపే దిశగా గట్టి చర్యలు చేపట్టాలని గంజాయి అమ్మేవారిని తాగే వారిని పండించే వారి పట్ల పోలీసు కేసులు నమోదు చేయాలని సూచించారు. ఓపెన్ డ్రింకింగ్, న్యూసెన్స్ లలో, రాత్రి సమయాలలో రోడ్లపై పుట్టినరోజు వేడుకలు చేసేవారిపట్ల ఈ పెట్టి కేసులు నిర్వహిస్తూ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. నకిలీ విత్తనాలు ఎరువులు లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ధాబాలలో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పర్యవేక్షించాలన్నారు. ముఖ్యంగా గత నెలలో జరిగిన నేరాలు, నమోదైన కేసులు, కేసుల దర్యాప్తు, కోర్టు నందు శిక్షలు, పెండింగ్లో ఉన్న కేసుల వివరాలపై క్షుణ్ణంగా ప్రతి ఒక్క కేసు పై సంబంధిత పోలీసు అధికారిని అడిగి త్వరగా పూర్తిచేసి చార్జి షీటు దాఖలు చేయాలని సూచించారు. త్వరితగతిన కేసుల దర్యాప్తు పూర్తి చేసి నేరస్తులకు శిక్షలు పడినప్పుడే బాధితులకు పోలీసు వ్యవస్థ ద్వారా న్యాయం లభిస్తుందని నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. ఎలాంటి సమాచారమైన జిల్లా పోలీస్ ముఖ్య అధికారికి అందజేయాలంటే 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారాన్ని అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, హసిబుల్లా, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వేషన్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, డిసిఆర్బి, ఎన్ఐబి, ఐటీ కోర్, ఫింగర్ ప్రింట్స్, పోలీసు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది



- ఆర్టీసీ కంట్రోలర్ అబ్రహం సమక్షంలో
- ప్రయాణికుడి కి నగదు అందువేత

**హుస్నాబాద్, జూలై 1 (తెలంగాణ పత్రిక) :** ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు తన బ్యాగును మర్చిపోవడంతో అది గుర్తించిన బస్సు కండక్టర్ మరియు డ్రైవర్ మరియు డ్రైవర్ హుస్నాబాద్ లోని ఆర్టీసీ బస్టాండ్ లో కంట్రోలర్ అబ్రహం సమక్షంలో బాధితునికి బ్యాగును అందించారు.
సిద్దిపేట డిపో బస్సు 0035 గల బస్సు హనుమకొండ నుండి సిద్దిపేటకు వస్తుండగా ప్రయాణికుడు హ్యాండ్ బ్యాగు హుస్నాబాద్ లో దిగి మర్చిపోయాడు.సిద్దిపేట నుండి మళ్ళీ హనుమకొండ రూట్ వస్తున్న క్రమంలో హుస్నాబాద్ లో మర్చిపోయిన బ్యాగు ఆ ప్రయాణికుడికి హుస్నాబాద్ డిపో కంట్రోలర్ అబ్రహం సమక్షంలో ఇవ్వడం జరిగిందని,
ప్రయాణికుడు బ్యాగులో
25 వెల నగదు ,పాన్ కార్డు ఒరిజినల్ లైసెన్స్, ఐడికార్డ్స్)ఏటీఎం కార్డ్స్
విలువైన సామాగ్రి ఉన్నాయని కంట్రోలర్ తెలిపారు వాటిని మొత్తం ప్రయాణికుడికి అందివ్వడం జరిగిందని తెలిపారు.

## బోథ్ ఆసుపత్రికి 8 మంది డాక్టర్లు



- కలెక్టర్, రిమ్స్ డైరెక్టర్, డి.సి.హెచ్ఓలకు ప్రత్యేక కృతజ్ఞతలు
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల చంటి

**బోథ్, జులై 1,తెలంగాణ పత్రిక :**బోథ్ సామాజిక ఆసుపత్రిలో నెలకొన్న సంక్షోభాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, వారి ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్, జిల్లా ఇన్చార్జి మంత్రులతో మాట్లాడి పరిష్కరించామని తెలిపారు.
ఈ సందర్భంగా సామాజిక ఆసుపత్రికి ముగ్గురు పీజీ పూర్తి చేసిన వైద్యులు, ఐదుగురు ఎంబిబిఎస్ వైద్యులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ వెనుకబడిన బోథ్ ప్రాంతంలో ఎనిమిది మంది వైద్యులను అత్యవసర పరిస్థితుల్లో కేటాయించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, అదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్, డి.సి.హెచ్.ఓ. లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు
అత్యవసర పరిస్థితులలో బోథ్ ప్రాంత పేద బడుగు బలహీనవర్గాల, గిరిజన ఆదివాసి ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు మెట్పల్లి నుండి వేములవాడకు బస్సు ప్రారంభం





మెట్పల్లి జూలై 1: (తెలంగాణ పత్రిక ) :మెట్పల్లి పట్టణంలో ఎట్టకేలకు మెట్పల్లి నుండి వేములవాడకు బస్సు ప్రారంభం. 2014 నుండి మెట్పల్లి నుండి వేములవాడకు బస్సు ఎయ్యాలి అని చెప్పి కెసిఆర్ హయాంలో ఎన్నోసార్లు గ్రామ ప్రజలు కానీ డిపో గాని విన్నవించుకున్న మంచి చేశారు. 10 సంవత్సరాలు తర్వాత మెట్పల్లి నుండి వేములవాడకు బస్సులు పునః ప్రారంభం: మెట్పల్లి మండలం నుండి వెల్లుల్ల, జగ్గాసాగర్, రామ్ లచ్చక్కపేట ఆత్మనగర్ ఆత్మకూర్ మీదుగా, కథలాపూర్ మండలం ఊటుపల్లి భూషణరావుపేట, టి జి ఆర్ టి సి ప్రారంభించింది. ఊటుపల్లి గ్రామ ప్రజలకు తెలియజేయు విషయం రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, సహకారం తో మంత్రి పొన్నం ప్రభాకర్. ఆదేశాలతో రేపటి నుండి మేటుపల్లి డిపో నుండి వేములవాడ కి బస్సు ప్రారంభం వెల్లుల్ల జగ్గాసాగర్ ఆత్మకూర్ ఊటుపల్లి భూషణరావుపేట్ మీదుగా రేపు బస్సు ప్రారంభం రోజు రెండు ట్రిప్ లు ఊటుపల్లి గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు.

## వాజేడు మండల గ్రామ సమైక్య నూతన లీడర్లకు శిక్షణ



వాజేడు మండల (తెలంగాణ పత్రిక) జులై 1. :వాజేడు మండల కేంద్రంలో వాజేడు మండల సమైక్య లో ఏపిఎం లక్ష్మీ దుర్గ మేడం గారి ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామైక్య సంఘాల నుండి నూతనంగా ఎంపిక కాబడిన గ్రామ సమైక్య లీడర్లు అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, విధుల బాధ్యతలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సెర్ప్ స్టేట్ సీనియర్ సిఆర్పిలు నజీమా ,పావని, విద్యేని గ్రామ సంఘంలో. స్వయం సహాయక సంఘాల ఏర్పాటు వారికి విధానాలపై, సామాజిక అంశాలపై రుణాల మంజూరు ,సంఘాలను ఏర్పాటు పై జీవనోపాధి పెంచేందుకు కార్యక్రమాలు. వారి స్థితిగతులు మెరుగుపరిచే విధానాలపై. చిన్న పరిశ్రమల ఏర్పాటు చేసుకోవాలి అని వాటి వలన స్థితిగతులను మెరుగుపరుచుకోవాలి . అలాగే గ్రామ సంఘాల నుండి చిన్న సంఘాల ద్వారా పొదుపులు పెంచాలని. ప్రతి గ్రామ సంఘం నుండి చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని ఆయా గ్రామ సంఘాల నూతనంగా ఏర్పాటు చేసిన లీడర్లకు శిక్షణ కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి. స్టేట్ సీనియర్ సిఆర్పిలు. పావని, నజీమా, మండల సమైక్య అకౌంటెంట్ భవాని, గ్రామ సంఘాల ఏర్పాటు చేసిన గ్రామైక్య సంఘాల నూతనంగా ఏర్పాటు చేసిన లీడర్లకు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైనారు.

## నీటి సంపులో పడి 20 నెలల చిన్నారి మృతి



కోదాడ : జూలై 01 ( తెలంగాణ పత్రిక ) :20 నెలల చిన్నారి నీటి సంపులో పడి పడి మృతి చెందిన ఘటన మంగళవారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో నీళ్ల సంపులో పడిన 20 నెలల చిన్నారి శ్రీపాద మహదేవ్ లక్ష్మీమృతి. ఆడుకుంటూ వెళ్లి నీళ్ల సంపులో పడిన చిన్నారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.

## పాఠశాల పునః ప్రారంభం





పినపాక,జులై 01(తెలంగాణ పత్రిక) :మండలంలోని బొమ్మరాజు పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈఓ కొమరం నాగయ్య పునః ప్రారంభించారు. సుమారు 15 ఏళ్ల క్రితం విద్యార్థులు లేకపోవడంతో ఈ పాఠశాలను మూసివేసిన అధికారులు ఇక్కడ ఉన్న రెండు ఉపాధ్యాయ పోస్టులు వేరే చోటికి బదిలీ చేశారు. ఇటీవల కాలంలో గ్రామంలో ప్రాథమిక స్థాయి బడి ఈడు పిల్లల సంఖ్య పెరగడంతో గత రెండు మూడు ఏళ్లుగా గ్రామస్తులు తమ పాఠశాలను తిరిగి ప్రారంభించాలని పలు ప్రయత్నాలు చేశారు. ఇటీవల కొండరు మహిళలు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసి తమ సమస్యను విన్నవించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతితో గ్రామంలో పాఠశాలను తిరిగి ప్రారంభించినట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో సునీల్ కుమార్ మాట్లాడుతూ మహిళల ప్రయత్నాన్ని అభినందించారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించడమే కాక ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తోందన్నారు. అవసరమైనా డబ్బులు వెచ్చించి ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను పంపవద్దని సూచించారు. ఇంకా ఎవరైనా గ్రామం నుంచి ప్రైవేట్ కి వెళుతుంటే వారందరినీ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్తులతో కలిసి శ్రమదానంతో పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు రామిరెడ్డి, నరసింహారావు, సతీష్, శ్రీకాంత్, వీరభద్రం, మాజీ సర్పంచ్ మహేష్, సిఆర్పి గిరిబాబు, సీసీఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మార్కింగ్ అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు



నూతనకల్, జులై 1,(తెలంగాణ పత్రిక) :నూతనకల్ మండల కేంద్రంలోని షాపు యజమానులకు గతంలోనే పంచాయతీరాజ్ శాఖ ద్వారా నోటీసు జారీ చేసి వారి షాపుల ముందు ఎటువంటి వాహనాలు నిలపకుండా ఉండుటకు మరియు మిగతా చిరు వ్యాపారస్తుల యొక్క బండ్లను కూడా లేకుండా చూసుకొనుటకు తెలియజేయడం జరిగినది కానీ షాపు యజమానులు ఎవరూ కూడా వెనకకు జరగకుండా ట్రాఫిక్ నకు అంతరాయం కలిగిస్తూ రోడ్డు ప్రమాదములు జరుగుటకు అవకాశం ఇస్తున్నారు.కావున రోడ్డునకు ఇరువైపులా మార్కింగ్ ఇస్తూ మార్కింగ్నకు వెలుపల ఎవరూ కూడా వాహనములు గాని మరి ఇతర బోర్డులు కానీ ఉండడానికి వీలులేదని తెలియజేస్తూ వెంటనే తొలగించుట కు లేదా సదరు షాపు యజమానిపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించనైనది. అనంతరం మిరియాల గ్రామములో సీతారామచంద్రస్వామి దేవాలయ భూములు విత్తనాలు వేసిన వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపిడిఓ సునీత,ఎస్.ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్, రెవిన్యూ సిబ్బంది, పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్31వ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

◆ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్నం స్వామి మాదిగ



వాజేడు (తెలంగాణ పత్రిక జులై 1 :వాజేడు మండల కేంద్రంలోని వాజేడు మండల ఎమ్మార్పీ ములుగు జిల్లా అధ్యక్షులు ఇంచార్జ్ పుల్లూరి కరుణాకర్ మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పేట సమ్మలు ,మాదిగ ఆధ్వర్యంలో.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా ఇన్చార్జిలు చాతాళ్ళ రమేష్ మాదిగ తడుగుల విజయ్ మాదిగ మాట్లాడుతూ సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతల లేని నూతన సమాజ నిర్మాణం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు.మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్దులు వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది.గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని , అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమలని అని అన్నారు.కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు.మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు .దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడలేకపోయాయి కాని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు.కనుక సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్ ఉద్యమ కార్యాచణతో ముందుకు సాగుతామని అన్నారు . ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో

ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నూగురు వెంకటపురం మండల ఇంచార్జ్ వావిలాల స్వామి ,మాదిగ ఉపాధ్యక్షులు లేగల రవి ,మాదిగ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాజేష్ ,మాదిగ కార్యదర్శి జ్యోతి ,మాదిగ సహాయ కార్యదర్శి రాజు,మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




కామారెడ్డి , జులై 1 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా కేంద్రంలో నారాయణ విద్యాసంస్థను తొలగించాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ విద్యాసంస్థల పైన విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వర్షంలో సైతం గంట పాటు నారాయణ విద్య సంస్థ ముందు ధర్నా నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు నారాయణ విద్యా సంస్థ గతంలో వాణి విద్యాలయం ఉన్నటువంటి విద్యాసంస్థ నారాయణ విద్యాసంస్థకు ఎలాంటి అనుమతులు లేకుండా గత సంవత్సరం నుండి ఫిబ్రవరి నుండి ప్రచారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు అనుమతులేదని పేపరు కు తెలియజేసిన నారాయణ విద్యాసంస్థ వారు ఇష్ట రాజ్యాంగ ఎలాంటి సౌకర్యం లేని ఆట స్థలము మరియు తల్లిదండ్రులకు వెళ్లడానికి దారి లేనటువంటి ఇరుకైన రోడ్డు ముందు బాగాన హైవే రోడ్డు స్టేషన్ ఉండగా విద్యాశాఖ అధికారులు ఇలా అనుమతించారని వారన్నారు నారాయణ విద్యాసంస్థలు లక్షలాది రూపాయలు మధ్యతరగతి ప్రజల నుండి పుస్తకాల నుండి నోట్ బుక్స్ నుండి ఫీజులు యూనిఫామ్ పెన్సిల్ లబ్బర్స్ లాంటివి కూడా వారే స్టేషనరీ పేరుతో దూరం ప్రాంతాల అమ్ముతున్నటువంటి పరిస్థితి కనబడుతుంది కార్పొరేట్ విద్యాసంస్థలు నారాయణ స్కూల్లో గుర్తింపును రద్దు చేయాలని నారాయణ యజమానియాలపైన చర్యలు తీసుకోవాలని అలాగే ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను కళాశాలలు బలోపేతం చేస్తున్నామని చెప్తూ ఇలాంటి కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుమతులు ఇవ్వడం సరైంది కాదని వారు ఇస్తారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు ఇప్పటికైనా విద్య చట్ట ప్రకారం కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యకు చట్టాన్ని జీవో నెంబర్ ను ఒకటి విద్యాసంస్థల్లో అమలు చేయాలని నారాయణ విద్య సమస్యలు ఎలాంటి ఫీజు బోర్డు లేకుండా ఫీజుల పట్టిక ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు ఎలాంటి ఫీజు పట్టిక లేకుండా వసూలు చేస్తున్నారని విద్యను వ్యాపారంగా చూస్తున్నారని కామారెడ్డి జిల్లా రైతులు బీడీ కార్మికులు మధ్యతరగతి నిరుపేద జిల్లా అని వారి తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి లక్ష రూపాయలు దోపిడీ చేస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని లేకుంటే భవిష్యత్తులో జరిగే ఉద్యమానికి స్థానిక డీఈఓ గారు స్థానిక ఎంఈఓ గారు బాధ్యత వయల్సిందిగా ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుంది ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు దృష్టి పెట్టి స్టేషన్ రోడ్డు ఉన్నందున పిల్లలకు ఇబ్బంది కలిగి పరిస్థితి ఉన్నందున వారిపై చర్య తీసుకోవాలని తెలియజేస్తా ఉన్నాం అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని విద్యను వ్యాపారంగా కాకుండా విద్య పేదలకు ఉన్నత వర్గానికి మధ్యతరగతి వారికి అందే విధంగా చూడాలని ఏఐఎస్ఎఫ్ గా తెలియజేస్తా ఉన్నాం లేకుంటే నారాయణ విద్యాసంస్థ ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో జరిగే ఉద్యమానికి యజమాన్యం బాధ్యత వహించాలని వారన్నారు ఈ భారీ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా నాయకులు ఎల్ సంపత్ కుమార్ పి జస్వంత్ సనత్ రాజు ప్రవీణ్ నరేష్ ఏ వైపు నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పోతిరెడ్డిపల్లి ఇసుక క్వారీ వద్ద లారీ డ్రైవర్ల ధర్నా



వీణవంక ప్రతినిధి, జులై 1( తెలంగాణ పత్రిక):వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని ఇసుక క్వారీ వద్ద , యాజమాన్యానికి వ్యతిరేకంగా లారీ డ్రైవర్లు నిరసన తెలియజేస్తూ, నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్లు మాట్లాడుతూ.. ఇసుక లారీలను లోడ్ చేయడా నికి యజమాన్యం ఇబ్బందులను గురిచేస్తుందని, లారీ డ్రైవర్ల వద్ద వెయ్యి రూపాయలు తీసుకోవడం జరుగుతుందని, మేము రెండు నుండి మూడు రోజులపాటు వేచి ఉండడం జరుగుతుందని, యాజమాన్య నిర్లక్ష్యానికి చాలా ఇబ్బందుల గురవుతు న్నామని, వెంటనే అధికారులు కలగజేసుకొని, వేగంగా లోడింగ్ చేసి, లారీ డ్రైవర్లకు న్యాయం చేయాలన్నారు.

## గ్రాండ్ గా కొర్లపాటి అన్నపూర్ణ జన్మదిన వేడుకలు





తెలంగాణ పత్రిక ఖమ్మం ప్రతినిధి జులై 01: ఖమ్మం పట్టణం లో కొర్లపాటి అన్నపూర్ణ జన్మదిన వేడుకలు తన నివాసంలో ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంకు ముఖ్యఅ తిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ మహిళా మండలి అధ్యక్షురాలు సౌజన్య పాల్గొని . జన్మదిన శుభాకాంక్షలు తెలిపి,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో మేలగాలని ఆమె అన్నారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గన్నోజు గోవిందమ్మ కొర్లపాటి నేలవేణి కొమెర సుగుణ ఎండి నసీమా దామా స్వరూప ఊరుకొండ చంద్రిక బిపాషా బండి విజయ వల్లూరి లక్ష్మి తోటకూరి మంజు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నారపరాజు రామచందర్ రావు నియామకంపై పార్టీ నాయకులు సంబరాలు



ఇల్లంతకుంట జులై 1 తెలంగాణ పత్రిక :ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా నారపరాజు రామచంద్ర రావును నియామకం పై హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజల మద్దతు,పార్టీ నిబద్ధతకు ప్రతిరూపంగా తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా నియమితులైన శ్రీ ఎన్. రామచంద్ర రావు గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నాయకత్వం రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి, న్యాయ పోరాటాలకు నూతన ఒరవడిగా మారుతుందని అన్నారు. తెలంగాణలో బిజెపి, మనమోదీ ఆశయాలను మరింత బలపరుస్తూ వారి సారథ్యంలో తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా ప్రతి కార్యకర్త, నాయకులు పాటు పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్ కొలనూరు ముత్తక్క,మాజీ అధ్యక్షులు నాగ సముద్రాల సంతోష్, అసెంబ్లీ కోకన్వీనర్ బత్తిని స్వామి, మండల నాయకులు చిమ్మరగొట్టే శ్రీనివాస్, క్రియాశీల సభ్యులు పినకాసి అనిల్, బూత్ అధ్యక్షులు పిల్లి గోపి, తుమ్మనపల్లి కమలాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు

## ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

◆ బాలకార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జులై 1 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడుత కార్యక్రమం జూలై 1 నుండి 31వ తారీఖు వరకు జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్-%శ×% అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు.బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమిచడం జరిగిందని తెలిపారు.పోలీసు శాఖతో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్-%శ×%లో భాగంగా బాలకార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తారని తెలియజేసారు.గత జనవరిలో జరిగిన ఆపరేషన్ స్మైల్ లో 40 మంది పిల్లలను గుర్తించి రాష్ట్రంలోనే జిల్లా ఐదో స్థానంలో నిలిచిందని తెలిపారు.ఎక్కడైనా బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ ఆపరేషన్ ముస్కాన్-%శ×% నకు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-%శ×% బృందాలలో నియమింపబడిన పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో స్థానిక పి ఆర్ ఫంక్షన్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.జిల్లాలో పలు హాట్ స్పాట్స్ ను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఈ సందర్బంగా డిఎస్పీ రెహమాన్ ముస్కాన్ అధికారులకు సూచించారు.గతంలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా రెస్క్యూ చేసిన పిల్లల యొక్క ప్రస్తుతం పరిస్థితి గురించి తెలుసుకోవాలని అన్నారు.బడికి వెళ్లకుండా చదువు మానేసి పనులు చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని మరలా స్కూల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తెలిపా —రు.కిరాణషాపులలో,మెకానిక్ షాపులలో,హొటళ్లలో,ఇటుక బట్టీలలో,పౌల్ట్రీ ఫామ్ లలో,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు మరియు ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన,వదిలివేయబడిన పిల్లలు బాలకార్మి కులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదం( డులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం,లేదా వారిని సంరక్షణా గృహాలకు తరలించేలా చర్యలు తీసుకో వాలన్నారు.చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు దృష్టికి వస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి స్వర్ణలత లెనీనా,ఎస్బి ఇన్స్పెక్టర్ సిహెచ్.( శీనివాస్,డీసీపీఓ హరి కుమారి,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు,చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్ మరియు ఎస్సైలు రమాదేవి,విజయ కుమారి, ఏసోబు,సూర్యం మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా మాజీ ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో 60 కుటుంబాలతో ఇద్దరు తాజా మాజీ సర్పంచుల చేరిక

- 6గ్యారంటీలు 420 హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గ్రామాలలో ప్రజలు నిలదీయాలి
- మార్పులో భాగంగా పల్లెలు వల్లకాడుగా మారాయి
- కాంగ్రెస్ అంటేనే మురికికుంటా
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది
- కలర్స్ కార్డు ఆరు గ్యారంటీల అములు ఏమి చేశారు
- గ్రామాల్లో ఎన్నికలకు వచ్చేటప్పుడు ఏ మోకం పెట్టుకొని మాట్లాడుతాడు
- గత ఎమ్మెల్యే పెద్ది తెచ్చిన నిధులతోనే ఎమ్మెల్యే దొంతి పనులు చేసుకుంటున్నాడు అని అడగాలి
- దుగ్గొండి మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దే.
- గ్రామాలలో మనం చేసిన అభివృద్ధి మనల్ని గెలిపిస్తుంది
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి






**నర్సంపేట జులై 01 తెలంగాణపత్రిక :**దుగ్గొండి మండలం గిర్రుబావి జి ఆర్ బి ఫంక్షన్ హాల్ లో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, అలాగే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మండల కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో చేరిన నాచినపల్లి సర్పంచ్ పెండ్యాల రాజు మమత తో పాటు 60 కుటుంబాలు అలాగే గుడి మహేశ్వరం తాజా మాజీ సర్పంచ్ అడప సుధాకర్. బిక్కజి పల్లి వివిధ గ్రామాల నుండి 100 కుటుంబాలు బిఆర్ ఎస్ గూటికి చేరిన వారికి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో అభివృద్ధి కూంటు పడింది. దుగ్గొండి మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే. విజన్ తో గ్రామాల అభివృద్ధి చేసిన.. పనులు సగం మేరకు జరిగాయి.
కేసీఆర్ ప్రభుత్వం హయంలో ఎస్డీఫ్ నిధులు వచ్చేయే తప్పా ఒక్క రూపాయి కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో రాలేదు. అందుకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నిరూపిస్తాడా అని ప్రశ్నించారు.
దుగ్గొండి మండలంలో 33 మహిళా భవనాలు ఆపిన ఘనత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికే దక్కింది.పార్టీ అభివృద్ధి పనుల పట్ల కార్యకర్తలు మరింత బలోపేతం కావాలి.పిలుపు..
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో న్ని సీట్లను గెలిపించుకోవాలి.
బిఆర్ఎస్ ప్రభుత్వంలో మెడికల్ కళాశాల తెస్తే. సీట్ల కోటాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాళ్లు పంచుకుంటున్నారు.
గ్రామ గ్రామ కలుపుకుపోయినోళ్ళకు భవిషత్ ఉంటుంది.
పని చేసిన వారికి గుర్తింపు ఉంటుంది.బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెచ్చిన అభివృద్ధి పనులు చేయకపోతే ప్రతీ గ్రామంలో ప్రజల నుండి చెప్పుల దండలు.. ముళ్ళ కంచెలు తప్పవు..అని స్థానిక ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు.
నియోజకవర్గంలో నర్సంపేటలో మట్టి దొంగలముఠా..
వాటాలు కోటాలతో అధికారులు..అధికారులు,పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకుల చెప్పుల మోస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి.మార్పులో భాగంగా నర్సంపేట యూరియా కోసం లైన్ కట్టాల్సిందే..గతంలో లాటి దెబ్బలు,లైన్ లో చెప్పుపు పెట్టడం కేసులు పెట్టడం ఉండేది. కేసీఆర్ వచ్చాకా
డిసిఓ ఆదేశాలు జారీ. ఏఈఓ,సొసైటి,నెలకు రెండు బస్తాలకు ఎక్కువ ఇవ్వద్దు.ఇస్తే సస్పెండ్ చేస్తాం..బిఆర్ఎస్ పార్టీ దుగ్గొండి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం గిర్నిబావి జి ఆర్ బి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ....బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు ..
నాచినపల్లి మాజీ సర్పంచ్ పెండ్యాల మమత రాజు,గుడి మహేశ్వరం,మాజీ సర్పంచ్ ఆడుపా సుధాకర్ తో పాటు 100 కుటుంబాలు బిఆర్ ఎస్ పార్టీలో చేరిక....ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.....దుగ్గొండి మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే..గ్రామాలలో మనం చేసినా అభివృద్దే మనల్ని గెలిపిస్తుంది..కెసిఆర్ ఆశీస్సులతో నేను శాసన సభ్యుడిగ ఉన్నప్పుడు తెచ్చిన నిధులతోనే ఈరోజు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నవి..19 నెలలు గడుస్తున్న గెలిచిన శాసనసభ్యులు ఈ మండల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక్క రూపాయి నిధులు కూడా తీసుకురాలేదు..నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఈ మండలానికి తీసుకువచ్చి పార్టీలకు అతీతంగా రైతులకు కోట్లాది రూపాయల పంట నష్టపరిహారం అందించాను.....రైతూభరోసా,రుణమాఫీ,బోనస్ లో రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది..కేసీఆర్ ప్రభుత్వం పల్లె ప్రగతి పేరుతో కోట్లాది రూపాయల నిధులతో గ్రామాలలో శాశ్వత ప్రాతిపాదికన అభివృద్ధి పనులు చేసిన0..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది..గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్న , ఈ ప్రభుత్వం గ్రామాలకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదు..నేను తెచ్చిన నిధులను రద్దుచేసి అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారో చెప్పాలి..ఆరు గ్యారెంటీలు 420 హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గ్రామాలలో ప్రజలు నిలదీయాలి..మహిళలకు ,యువకులకు,విద్యార్థులకు నిరుద్యోగులకు, వృద్ధులకు ఇచ్చిన హామీలు అమలు చేసిన తరువాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో ఓట్లు అడగాలి.దుగ్గొండి మండల కార్యకర్తల ఉత్సవాన్ని చూస్తుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ జెండా ఎగరడం పక్కగా అనిపిస్తుంది..అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల కోసం ప్రజల మధ్యలో పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నా కృతజ్ఞతలు..వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ....ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్, ఆకుల శ్రీనివాస్ ,మండల పార్టీ అధ్యక్షుడు సుఖినె రాజేశ్వరరావు, నియోజకవర్గ యూత్ కన్వీనర్ సానబోయిన రాజ్ కుమార్, మాజీ మార్కెట్ ఛైర్మన్ పొన్నం మొగిలి, పిఎసిఎస్ చైర్మన్ లు, డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, యూత్ నాయకులు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు....

# సిగాచి కెమికల్ ప్లాంట్ ప్రమాదానికి ప్రభుత్వం, అధికారులు, యాజమాన్యమే బాధ్యత వహించాలి

- ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు, తీవ్ర గాయాలు అయిన కార్మికుల కుటుంబాలకు 50 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లించాలి,
- ఏ ఐ ఎఫ్ టీ యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్

**వరంగల్ జిల్లా జులై 01 తెలంగాణపత్రిక :**నిన్న ఉదయం హైదరాబాదు రాష్ట్ర రాజధాని శివారులోని పాశమైలారంలోని, శిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు ప్రమాదంలో మరణించిన కార్మికులకు, వారి కుటుంబాలకు, బంధుమిత్రులకు ఏ ఐ ఎఫ్ టీ యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం తరపున ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలుపుతున్నాం.ఇలాంటి ప్రమాదకరమైన కెమికల్ పరిశ్రమలలో దేశంలో ఏదో ఒకచోట ప్రతి సంవత్సరం ప్రమాదములు జరిగి కార్మికులు మరణిస్తూనే ఉన్నారు. అసలు ఈ ప్రమాదాలకు గల కారణాలు ఏమిటి? ఈ ప్రమాదాలు జరగకుండా యాజమా న్యాలు, అధికారులు, ప్రభుత్వాలు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఈ పరిశ్రమలపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఎక్కడ ఉన్నారు? ప్రమాదం జరిగగానే వారికి ఎంతోకొంత ఎక్స్గ్రేషియా చెల్లించి చేతులు దులుపుకుంటున్న పాలకులు, యాజమాన్యాలు పోయిన కార్మికుల ప్రాణాలను తిరిగి తీసుకురాగలుగుతారా? ఆ కార్మికుల తల్లిదండ్రుల కడుపుకోతను తీర్చగలుగుతారా? ఆ కార్మికుల కుటుంబాలకు సమాజానికి పాలకులే సమాధానం చెప్పాలి.
ప్రధానంగా నిన్న శిగాచి కెమికల్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 19 మంది మరణించినట్లుగా సుమారుగా 50 మందికి పైగా తీవ్ర గాయాలు అయి హాస్పిటల్లో చేరినట్లుగా పత్రికల్లో మీడియాలో వచ్చాయి. కానీ ఈ ప్రమాదంలో ఇంతకంటే ఎక్కువ మంది మరణించే అవకాశం ఉందని జరిగిన ప్రమాద తీవ్రతను చూస్తే అర్థమవుతుంది.చనిపోయిన కార్మికుల బాడీలు మొత్తం పేలుడులో కాలిపోయి గుర్తు పట్టని స్థితిలో ఉన్నాయంటే ఆ ప్రమాదం యొక్క తీవ్రత ఎంత ఉన్నదో మనం అర్థం చేసుకోవచ్చు. అనేక మంది కార్మికులు పొట్ట చేత పట్టుకొని, ఉపాధి లేక, గ్రామీణ ప్రాంతాలను వదిలిపెట్టి మన రాష్ట్రం నుండే కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి బతుకుదెరువు కోసం వచ్చి ఈ పరిశ్రమలలో పనిచేస్తున్నారు. కానీ ఆ కార్మికుల యొక్క జీవితాలు మధ్యలోనే ముగిసిపోతున్నాయి. వారి తల్లిదండ్రుల కడుపు కోతను తీర్చేది ఎవరు?
ప్రభుత్వాలు యాజమాన్యాలు సంబంధిత అధికారులు ఇప్పటికైనాను స్పందించి, చనిపోయిన వారి కుటుంబాలకు ఎంతో కొంత ఎక్స్ గ్రేషియా చెల్లించి చేతులు దులుపు కోవడమే కాకుండా, ఈ ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఎక్స్పురియా చెల్లించాలని, ప్రమాదంలో గాయపడి హాస్పిటల్లో వైద్యం చేయించుకుంటున్న కార్మికులకు ఒక్కరికి 50 లక్షల రూపాయల ఎక్స్పురియా చెల్లించాలనీ , తీవ్రగాయాలైన కార్మికులకు ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించాలని, ఈ ప్రమాదానికి కారణమైన, నిర్లక్ష్యంగా వ్యవహరించిన యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత ప్రభుత్వ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే ఇలాంటి ప్రమాదాలు మరోచోట తిరిగి జరగకుండా అన్ని పరిశ్రమలను తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాలని, ఏ ఐ ఎఫ్ టీ యు (న్యూ )తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తుంది. విప్లవాభివందనాలతో...ఏ ఐ ఎఫ్ యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం
కామ్రేడ్ మోడేమ్ మల్లేశం రాష్ట్ర అధ్యక్షులు,

# పూడిక తీత పాట్లు దూసుకొస్తున్న వరుణుడు

- నిధులు నీళ్లపాలేనా

**మణుగూరు జూలై1/ తెలంగాణ పత్రిక న్యూస్:**
వాగు పూడిక తీత విషయంలో మునిసిపల్ సిబ్బంది పాట్లు పడుతున్నారు. ఓ వైపు వరుణుడు దూసుకొస్తుంటే, సింగరేణి, నీటిపారుదల శాఖ సిబ్బంది మీనమేషాలు లెక్కిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత వర్షాకాలంలో మణు గూరు జల సంద్రమైన విషయం మరచిపో యినట్టున్నదనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. పూడిక తీత పనులు నత్తనడకన సాగుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైతే మాకేంటి మేం చేసేది మేం చేస్తామనే రీతిలో అక్కడి సిబ్బంది పనిచేస్తున్నట్లు సమాచారం. పూడిక తీత పనుల కోసం ప్రభుత్వం కోటిన్నర రూపాయలు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. అయితే అందుకు సంబంధించిన కాంట్రా క్టర్ వాగు పూడిక తీత పనులు వేగంగా నిర్వహించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి.ఇదీ వాగు కథకమామిషు మణుగూరు మండల కేంద్రానికి సుమారు మూడు కీలో మీటర్ల దూరంలో ఉన్న కట్టు వాగు లోతు సుమారు 60 అడుగులు. వెడల్పు సుమారు 40 అడుగులు.
ఈ వాగు సుమారు రెండు కిలో మీటర్లు పొడవు ఉంటుంది. అంతేకాదు ఈ వాగు సింగరేణి నిల్వ నీటి చెరువుకు అతి సమీపంలో ఉంటుంది.
భారీ వర్షాలకు చెరువు నిండిపోయి ఆ నీరంతా వాగులో కలుస్తుంది. దీంతో మణుగూరు ముంపునకు గురవుతుందని




స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది మణుగూరు నీట మునిగిన సంఘటన నేటికీ కళ్ళముందు కనిపిస్తూనే ఉంది. ఇప్పటికైనా సింగరేణి అధికారులు నీటి ప్రదల శాఖ అధికారులు కూడా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ పూడికతీత పనులు వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు,
లేకపోతే గత సంవత్సరం మణుగూరు పట్టణం పూర్తిగా నీటితో నిండిపోయి ఆస్తి, ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని ఆందోళన చెందుతున్నారు నగరవాసులు.

## ఇండ్లు లేని నిరు పేదలకు ఒక గొప్ప వరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్



**తెలంగాణ పత్రిక జూలై 01 :**రాయికోడ్ మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఇండ్లు లేని నిరు పేదలకు ఒక గొప్ప వరం అని హస్నాబాద్ గ్రామ పార్టీ అధ్యక్షులు మోహన్ అన్నారు

## నర్సంపేట రూరల్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి



**నర్సంపేట జులై 01 తెలంగాణపత్రిక :**నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్య నాయకుల సమావేశం నర్సంపేట లోనీ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 3- గురువారం రోజున ఉదయం 10:00 గంటలకు మాదన్నపేట రోడ్డు లోని సిటిజెన్ క్లబ్ హాల్ లో మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని అట్టి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఇట్టి సమావేశానికి నర్సంపేట మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్లు,మాజీ సొసైటీ డైరెక్టర్లు,మాజీ ఎంపీటీసీలు,మాజీ వార్డ్ మెంబర్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు,ముఖ్య నాయకులు గ్రామ కమిటీ నాయకులు,మహిళలు,యూత్ నాయకులు,పార్టీ అనుబంధ సంఘాలు,అందరు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు,క్లస్టర్ ఇన్చార్జి లు మోటురి రవి,కడారీ కుమారస్వామి,వళ్ళల కర్ణకార్,అల్లి రవి తదితులున్నారు.

## గ్రామీణ వైద్యునికి ఘన సన్మానం



**ఎలిగేడు, జూలై01, (తెలంగాణ పత్రిక) :**జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఎలిగేడు మండల్, ముప్పిరితోట గ్రామంలో రాత్రినగా పగలనకా గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న గ్రామీణ వైద్యుడు బొల్ల బత్తుల లక్ష్మాన్ని గ్రామ ప్రజలు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ డాక్టర్ వృత్తి అనేది కత్తి మీద స్వాము లాంటిదని ప్రతి ఒక్కరు వైద్యులను గౌరవించాలన్నారు డాక్టర్లు లేకపోతే సమాజంలో మానవ మనగడకు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఆర్.ఎం.పి డాక్టర్లు సేవలు విలువ కట్టలేనివని అన్నారు. పల్లెల్లో సకాలంలో వైద్య సేవలు అందిస్తూ అభాగ్యులేందరినో మానవ సేవయే మాధవ సేవగా భావించి కరోనా కాలం నుండి నేటివరకు అంకితభావంతో పనిచేస్తూ ముందుకు వెళుతున్నారు.

## సమస్యల పరిష్కారం కై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కలిసి బీజేపీ నేత ఏనుగుల తిరుపతి




**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 01 తెలంగాణ పత్రిక :** ప్రజా సమస్యలు పరిష్కారం కోసం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆదేశాలతో మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ లోని సమస్యలు పరిష్కారం చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో మానస సరోవర్ హైట్స్ కాలనీ సెక్రటరీ మకరంద్,కాలనీ వాసులు,రమేష్,వరుణ్ తో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కలిసి ఎంపి ఈటెల రాజేందర్ ఇచ్చిన వినతి పత్రం అందజేశారు.దీనిపై కమిషనర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సత్వరమే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా బిజెపి నేత ఏనుగుల తిరుపతి మాట్లాడుతూ ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ సమస్యల వలయంగా మారింది అని అన్నారు. కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్స్,వీధి లైట్లు,పాటు వీధి కుక్కలు,డంపింగ్ సమస్యలను పరిష్కరణకై చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశామని ఏనుగుల తిరుపతి వివరించారు..

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 1:**జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజులు జూలై 1వ తేది నుండి 31 వరకు పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు,నిరసనలు,ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు,సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## తోటి కార్మికునికి ఆత్మీయ భరోసా



**బోథ్, జులై 1,తెలంగాణ పత్రిక :**బోథ్ మండల కేంద్రం లోని ఎలక్ట్రీషియన్ అండ్ ప్లంబర్స్ అసోసియేషన్ సభ్యులు వారి సంఘ సభ్యులైన బోథ్ కు చెందిన కదం అనిల్ రోడ్డు ప్రమాదంలో కాలికి గాయమైనందున, జారిపడి తలకు గాయాలైన శేఖర్ లకు ఆర్థిక సహాయంగా ఒక్కొక్కరికి 12,000ల చొప్పున 24,000 రూపాయలను వారి అసోషియేషన్ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో సిందేకర్ సంజయ్ కుమార్, గంగాధర్, రాజు, వంశి, అనిల్, సంతోష్, రాకేష్, బల్గం నవీన్, వెంకటేష్, వళియొద్దీన్, సైద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణదాతలకు పాదాభివందనం
### జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 1:**తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మ ని ఇస్తారు వైద్యం ఎలాంటిదైనా ఎంత టిదైనా కొన ఊపిరితో వచ్చిన రోగుల కోసం యముడితో పోరాడి బతికిస్తుంటారు. అందుకే వైద్యులను దేవుళ్ళతో పోల్చుతు ంటారు ప్రస్తుతం స్వార్ధ సమాజంలో చాలామంది వైద్యులు నిస్వార్ధంగా సేవలు అందిస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడుతున్నారు.కరోనా సమయంలోను అవిశ్రాంతంగా సేవలందించి లక్షల మందిని కాపాడారు. దైవం మన కంటికి కనిపించదు కానీ ధైర్యం నింపుతుంది వైద్యం మన ఆయుష్షును నిలుపుతుంది అందుకే వైద్యమే దైవం అలాంటి వైద్యం చేసే డాక్టర్ దేవుడితో సమానం డాక్టర్స్ డే సందర్భంగా మిర్యాలగూడలోని జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ డాక్టర్స్ కి చిరు సన్మానం చేసి వారి సేవలను కొనియాడి వారిని గౌరవించుకోవడం జరిగింది డాక్టర్ జె.రాజు మాట్లాడుతూ డాక్టర్స్ డే విశిష్టతను తెలియజేస్తూ ప్రతి వైద్యులు కూడా వైద్యంతో పాటు సమాజానికి ఎంతో కొంత సేవ చేయడానికి ముందుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్స్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ కేస రవి , ఇంటూరు శ్రీనివాస్ రెడ్డి , బాలాజీ, తులసీరామ్ ముస్తాక్ అహ్మద్, విజేందర్ ,నాగు, బసవ పున్నారావు, రోహిత్, చక్రవర్తి, మోఈజ్ ,రఫీ, శ్రీనివాసరాజు, చక్రవర్తి నాగేశ్వరరావ్ ,మహేష్ కుమార్, నాగు నాయక్, వికాస్, జాఫర్ ,ఝాన్సీ లక్ష్మీబాయి ,స్వాతి, భవాని రెడ్డి వహీదా బేగం తదితరులను

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని నల్గొండ జిల్లా ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు షేక్ అహ్మద్ కార్యదర్శి తాజ్ బాబా కార్యనిర్వాహక అధ్యక్షులు కొమరోలు యాదగిరి,ఫౌండేషన్ సభ్యులు కలిసి డాక్టర్స్ బృందానికి శాలువాతో సన్మానం చేసి మెమొంటో అందజేసి చిరు జ్ఞాపిక కూడా అందజేయడం జరిగింది.

## తాడ్వాయి మండల కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**కామారెడ్డి, జులై 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తాడ్వాయి మండల కేంద్రమును సందర్శించినారు. తాడ్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి తరగతి గదులను తిరిగి విద్యార్థుల బోధన సామర్థ్యము పరిశీలించి 9 వ తరగతిలో విద్యార్థులకు గణిత సబ్జెక్ట్ లో విద్యార్థులకు మెలకువలను నేర్పి ప్రతీ విద్యార్థి సబ్జెక్ట్ కు అర్థం చేసుకునేలా సులభ పద్దతిలో పాఠాలు చెప్పాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ప్రతీ రోజు విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పాటించడంతోపాటు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. వేడి వేడి ఆహారాన్ని ఫ్రెష్ గా వండి వడ్డించాలని ప్రధానోపాధ్యాయున్ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే విద్యా సంస్థలలో పారిశుద్ధ చర్యలు తీసుకొనవలెనని పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాజు, ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఈఓ మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు

## నీటిలో తేలియాడుతున్న అంగన్‌వాడీ కేంద్రం

- భయంతో చిన్నారులు
- ఎలమంచి తండా గ్రామస్తులు ఆవేదన





**డోర్నకల్ జులై 01(తెలంగాణ పత్రిక) :**ఎలమంచిలి తండా గ్రామపంచాయతీలో చినుకు పడితే చాలు, మోకాళ్ళ లోతు నీరు నిలిచిపోయి గ్రామస్తులకు నరకం చూపుతోంది. గత ప్రభుత్వ హయాంలో ఉన్న దుస్థితి ప్రస్తుత ప్రభుత్వంలోనూ కొనసాగుతుండటంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదని ఆవేదన చెందుతున్నారు. ఈ పరిస్థితి అంగన్‌వాడి కేంద్రానికి వెళ్లే చిన్నారులకు పెద్ద సమస్యగా మారింది. బురదమయమైన దారుల్లో చిన్నారులు నడవాలంటే జారి పడిపోతామేమోనన్న భయం వెంటాడుతోంది. అంతేకాదు, ఎలమంచిలి తండా గ్రామపంచాయతీ కార్యాలయం కూడా నీట మునిగిపోవడంతో పనుల నిమిత్తం వెళ్ళేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులుగా నిల్వ ఉన్న నీటి కారణంగా దుర్వాసన వెదజల్లుతోందని, దోమల బెడద ఎక్కువై ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సమస్యను పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి, నిలిచిపోయిన నీటిని బయటకు పంపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, తద్వారా తమ కష్టాలు తీర్చాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామి ఎంపీ వంశీ ఆదేశాల మేరకు



**మందమరి టౌన్ జూలై 1 (తెలంగాణ పత్రిక) :**మందమర్రి మున్సిపాలిటీ 10వ వార్డు లో చెన్నూర్ శాసనసభ్యులు మరియు కార్మిక మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మరియు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు శ్రీ గడ్డం వంశీ కృష్ణ, ఆదేశాలమేరకు వర్ష కాలం కారణంగా వార్డు లో పిచ్చి చెట్లు. డ్రైనేజీ కాలువలను మున్సిపాలిటీ సిబ్బంది తో శుభ్రం చేయిస్తూన్నా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గడ్డం రజిని, ఎండీ ఖలీల్,ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కిట్ల పంపిణీ



**మెట్ పల్లి రూరల్ జూలై 01: (తెలంగాణ పత్రిక ) :**కోరుట్ల నియోజకవర్గం లో మెట్ పల్లి మండలం మారుతి నగర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ కిట్ల పంపిణీ కార్యక్రమం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి నేమూరి శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి ఆర్ కే సాగర్ సూచనల మేరకు సీనియర్ నాయకులు కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి గంగం అజయ్ కుమార్ ఆధ్వర్యంలో క్రియాశీల కిట్ల పంపిణీ కార్యక్రమం నేడు మంగళవారం రోజున మెట్ పల్లి మండలం మారుతి నగర్ లో ఘనంగా జరిగింది. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ రాజకీయాల్లో క్రియా శీలకంగా పాల్గొంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బోగ చక్రదర్, రాజోగి కార్తీక్, ప్రణయ్ కుమార్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

# కామారెడ్డిలో తగ్గిన రోడ్డు ప్రమాదాలు

- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి, జులై 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న భద్రతా చర్యలు, కట్టుదిట్టమైన నిబంధనలు అమలు ఫలితంగా ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గత సంవత్సరం 6 నెలల కాలం తో పోల్చితే గణనీయంగా తగ్గింది. ఈ విషయమై జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు. 2024లో 317 రోడ్డు ప్రమాదాలు జరుగగా 2025 లో 282 కి తగ్గించగలిగామన్నారు. మరణాల కేసులు 152 నుండి 120 కి అనగా 21% తగ్గుదల, మరణించిన వారి సంఖ్య 160 నుండి 125కి అనగా 22% తగ్గుదల ఉన్నదన్నారు. ఇది చాలా శుభసూచకంగా చెప్పవచ్చని పేర్కొన్నారు. ఈ గణాంకాలు రోడ్డు ప్రమాదాలను తగ్గించి వెలకట్టలేని విలువైన ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రతిరోజు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్, లైసెన్స్ లేని వారిని, అతి వేగంగా ప్రయాణించు వారిని గుర్తించి చలానాలు వేయడంతో సాధ్యమయ్యాయని తెలి పారు

6 నెలల కాలంలోనే 75,179 లైసెన్స్ లేని వారు, అతివేగంగా 43,348, విత్ అవుట్ హెల్మెట్ 16,340, డ్రంక్ అండ్ డ్రైవ్ 5942 మందికి చలానాలు వేయడం జరిగిందన్నారు. అలాగే 28 బ్లాక్ స్పాట్స్ గుర్తించి సంబంధిత రోడ్లు, శాఖల వారితో మాట్లాడి నివారణ చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు దొంగతనం కేసులు గత సంవత్సరం 259 కాగా ఈ సంవత్సరంలో 214 అయ్యి 17% తగ్గించ గలిగామన్నారు. ప్రజలందరికీ తగు జాగ్రత్తలు తెలియజేయడం, ప్రజలతో మమేకమై గస్తీ దళం ఏర్పాటు చేయడంతో సాధ్యమైందన్నా రూ తగ్గిన మహిళలపై వరకట్నం వేధింపుల కేసులుగత సంవత్సరం 174 కేసులు కాగా ఈ సంవత్సరంలో 167 కు తగ్గింది.

జైలు శిక్షలు..ఈ సంవత్సరం ఇప్పటివరకు నిందుతులకు 6 కేసులలో జీవిత ఖైదీ శిక్షలు నేస్తమా విధించడం జరిగిందని ఆయన వివరించారు

## తాడువాయి లో పాఠశాలను సందర్శించిన కలెక్టర్



**కామారెడ్డి ,జులై 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** మంగళవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తాడ్వాయి మండల కేంద్రమును సందర్శించినారు.తాడ్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి తరగతి గదులను తిరిగి విద్యార్థుల బోధన సామర్థ్యము పరిశీలించి 9 వ తరగతిలో విద్యార్థులకు గణిత సబ్జెక్ట్ లో విద్యార్థులకు మెలకువలను నేర్పి ప్రతీ విద్యార్థి సబ్జెక్ట్ కు అర్థం చేసుకునేలా సులభ పద్దతిలో పాఠాలు చెప్పాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ప్రతీ రోజు విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పాటించడంతోపాటు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. వేడి వేడి ఆహారాన్ని ఫ్రెష్ గా వండి వడ్డించాలని ప్రధానోపాధ్యాయున్ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే విద్యా సంస్థ లలో పారిశుద్ధ చర్యలు తీసుకొనవలెనని పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాజు, ఎంపీడీవో, తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు

## ప్రభుత్వ వైద్యులను ఘనంగా సన్మానించిన వాసవి, వనిత క్లబ్ సభ్యులు



**మణుగూరు జులై 1/ తెలంగాణ పత్రిక న్యూస్ :**నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా మణుగూరు ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలలో మంగళవారం ప్రభుత్వ వైద్యులు నిశాంత్, సునీల్, మరొక మహిళ వైద్యురాలు ముగ్గురిని స్థానిక వాసవి క్లబ్, వనిత వైభవం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగిందని వాసవి క్లబ్ అధ్యక్షులు శ్యామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రైవేటు డాక్టర్ ఇరుకుల్ల వెంకటేష్ ని కూడా సన్మానించడం జరిగిందని తెలిపారు. వాసవి క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సదుపాయం లేని గ్రామాలలో మెడికల్ క్యాంపులు పెట్టి అక్కడి ఆదివాసి ప్రజలకు వైద్య చికిత్సలు చేస్తూ వారి ఆరోగ్యాలను కాపాడుతున్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులను నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా సన్మానించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అలాగే గతంలో ప్రపంచ దేశాలను వనికించిన

కరోనా టైంలో ఫ్రంట్ లైన్ వారియర్ గా వైద్యులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలు అందించిన తీరును కీర్తించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్, వాసవి వనిత వైభవం సభ్యులు, వైద్యశాల సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలను పరిశీలించిన కలెక్టర్



**కామారెడ్డి , జులై 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** మంగళవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తాడ్వాయి మండల కేంద్రమును సందర్శించినారు. తన పర్యటనలో భాగంగా తాడ్వాయి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ గృహ నిర్మాణం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి నాణ్యతను పాటిస్తూ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోని గృహప్రవేశాలు చేసుకోవాలని సూచించారు. అలాగే హౌసింగ్ మెజర్మెంట్ ప్రకారం మాత్రమే ఇండ్ల నిర్మాణం జరిగేలా చూడాలని, రెవిన్యూ అధికారులతో సమన్వయము చేసుకుంటూ ఉచిత ఇసుక సరఫరా కు ఇబ్బంది కలుకుండా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ డిప్యూటీ ఇంజనీర్ సుభాష్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసిల్దార్, మరియు మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు

## పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన కలెక్టర్



**కామారెడ్డి ,జులై 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తాడ్వాయి మండలంలో సందర్శించినారు.

వన మహోత్సవం

కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవాయిపల్లి ఆవరణలో మొక్కలు నాటడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో చెట్లు కీలక పాత్ర వహిస్తాయని వన మహోత్సవం కార్యక్రమం ద్వారా అందరు మొక్కలు నాటాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఈఓ రాజు, ఎంపీడీవో, తహసిల్దార్,మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల కోసం భవన నిర్మాణానికి శంకుస్థాపన

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవాణా శాఖ
- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్





**తుర్కయంజాల్ మున్సిపాలిటీ జులై 01:** (తెలంగాణ పత్రిక): -తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరు బ్యాంకు కాలనీ వద్ద విశ్రాంత ఉద్యోగుల కోసం నిర్మించబోయే భవన నిర్మాణానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి హాజరయ్యారు.జనవరి 28న జరిగిన టీజీఎస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ 11వ రాష్ట్ర మహాసభలో ముఖ్య అతిథిగా హాజరైన మల్‌రెడ్డి రాంరెడ్డి ఉద్యోగుల సమస్యలను త్వరలోనే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ మేరకు 6 నెలల్లోనే స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో,రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవతో విశ్రాంత ఉద్యోగుల కోసం కార్యాలయం ఏర్పాటు చేయిస్తున్నందుకు విశ్రాంత ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ,కమిషనర్ అమరేందర్ రెడ్డి,ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు,పలువురు మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి ని సన్మానిం టం జరిగింది



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూలై 1) :**గత 50 సంవత్సరాలుగా నిస్వార్ధంగా సేవ చేస్తున్న డాక్టర్ విజయలక్ష్మి ని ఘనంగా సన్మానించడం జరిగింది మాల మహానాడు రాష్ట్ర అధికారిక ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్ జిల్లా అధ్యక్షుడు చిరంజీవి ఆధ్వర్యంలో సెల్వ కప్పి స్వీట్స్ పంచి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య సీనియర్ రిపోర్టర్ ఉల్లోజు రమేష్ జిల్లా గౌరవ అధ్యక్షులు జెట్టి నవీన్ బాబు డివిజన్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ పుర్మచందర్రావు శీను తగర రమేష్ పాషా తదితరులు పాల్గొన్నారు

# వైద్యో నారాయణో హరిం



- వైద్యుల సేవలు వెలకట్టలేనివి కార్పొరేటర్ రాగం

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జులై 01 :**తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వైద్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవాలు డాక్టర్లు అని కొనియాడారు. కరోనా కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని గుర్తు చేశారు. ప్రజారోగ్యం కోసం తమ కృషి మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉమాదీపిక, డాక్టర్ జోష్ణ, మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సుభాష్, మహేష్ చారీ, తుకారాం, పెంటయ్య, గౌతమ్, కృష్ణ, షైబాజ్, ముంతాజ్ బేగం, మరియు ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్



## పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను పరీక్షించిన కలెక్టర్



**కామారెడ్డి,జులై 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మంగళవారం తాడ్వాయి మండల కేంద్రమును సందర్శించినారు. తాడ్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి తరగతి గదులను తిరిగి విద్యార్థుల బోధన సామర్థ్యము పరిశీలించి 9 వ తరగతిలో విద్యార్థులకు గణిత సబ్జెక్ట్ లో విద్యార్థులకు మెలకువలను నేర్పి ప్రతీ విద్యార్థి సబ్జెక్ట్ కు అర్థం చేసుకునేలా సులభ పద్దతిలో పాఠాలు చెప్పాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ప్రతీ రోజు విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పాటించడంతోపాటు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. వేడి వేడి ఆహారాన్ని ఫ్రెష్ గా వండి వడ్డించాలని ప్రధానోపాధ్యాయున్ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే విద్యా సంస్థలలో పారిశుద్ధ చర్యలు తీసుకొనవలెనని పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాజు, ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఈఓ మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు

## లంబాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భావ సభ



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 1) :**ఖమ్మం జూన్ 29 : లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పి ఎస్ ) 1997 జులై ఒకటవ తేదీన ఆవిర్భవించిందని సామాజిక ఉద్యమ కారులు, పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ షేక్ అబ్దుల్ రహిమాన్ పేర్కొన్నారు. తెలంగాణ మహాజన ఉద్యమ నిర్మాత, సామాజిక ఉద్యమ సూర్యుడు మారోజు వీరన్న సూచన సలహాల నేపద్యంలో ఆవిర్భవించిన ఈ సంఘం ఇప్పటికీ 28 వసంతాలు పూర్తి చేసుకొని 29వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఖమ్మం నగరం స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే ప్రాంగణం పెవిలియన్ గ్రౌండ్ వద్ద కామ్రేడ్ మారోజు వీరన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు బానోత్ బద్రు నాయక్, ఎంపీజే ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం, ఎంపీజే జిల్లా కోశాధికారి ఎండి అబ్దుల్ హకిం, సభ్యులు అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మాజీ ఎంపీ రావుల



**తెలంగాణ ప్రతిక వనపర్తి జిల్లా జులై 01:** పెబ్బేరు మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన నేష బలరాం మరణించిన వార్త తెలుసుకొని మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆ కుటుంబానికి (10000) బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేతుల మీదుగా ఆర్థిక సాయం అందించారు భవిష్యత్తులో మీకు తోడ్పాటు అందిస్తానని రావుల తమ సందేశాన్ని తెలియజేశారు. ఆ కుటుంబానికి ఆంజనేయులు సాగర్ కూడా నా వంతు(5000) సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వనంరాములు మాజీ ఎంపీపీ రాజశేఖర్ సీనియర్ నాయకులు ఈశ్వర్, మాజీ ఎంపీటీసీ వేణు రెడ్డి, మాజీ సర్పంచ్ గట్టయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటస్వామి, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు రాములు, డి.మన్యం, తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మండల పరిధిలో స్కూల్'లను సందర్శించిన్న బిఆర్ఎస్ నాయకులు



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 01:** పెబ్బేర్ మండలంలోని, పెబ్బేర్ కిష్టారెడ్డిపేట, కంచిరావుపల్లి రంగాపూర్ హై స్కూల్'లను సందర్శించడం జరిగింది. ప్రహరీ కాంపౌండ్, డైనింగ్ హాల్ లేదు, కంప్యూటర్ కూడా లేవు ప్రహరీ గేటు కూడా లేకపోవడంతో పందులు కుక్కలు పాఠశాలలో సంచరిస్తున్నాయి, త్రాగునీటి సమస్యలు కూడా వున్నాయి. అని విద్యార్థులు తెలియజేయడం జరిగింది. అలాగే బిఆర్ఎస్ నాయకులు విద్యార్థులను ప్రభుత్వం నుండి దుస్తువులు, పాఠ్యపుస్తకాలు సరిగ్గా అందుతున్నాయా అని అలాగే మధ్యాహ్నం భోజనం గురించి, పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే గత ప్రభుత్వం మన ఊరు మనబడిలో శాంక్షన్ అయినా స్కూల్లో పనులను నిలిపివేసి, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా కొత్త పనులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు, ఈ విధంగా చేయడం ద్వారా పాత పనులన్నీ అలాగే పెండింగ్లో ఉన్నాయి, వాటిని త్వరగా పూర్తి చేయాలి, ఈ సమస్యలన్నీటిని వీలైనంత త్వరగా ప్రభుత్వం పరిష్కరించాలని లేదంటే మునుముందు విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, లక్ష్మణ్ గౌడ్, శివప్రసాద్ బానుప్రకాష్,సాయికుమార్ చారి తదితరులు ఉన్నారు.

## జిల్లా మెడికల్ ఆఫీసర్ ను కలిసిన కామారెడ్డి జిల్లా ల్యాబ్ అసోసియేషన్ సభ్యులు



**కామారెడ్డి, జులై 1 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**డాక్టర్స్ డే సందర్భంగా కామారెడ్డి ల్యాబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ని కలిసి డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో డాక్టర్లు ఎలా ముఖ్యమో ల్యాబ్ టెక్నీషియన్లు కూడా అంతే ముఖ్యం అలాగే ప్రజలకి నాన్యమైన పరీక్షలు చెసి మంచి సేవలు అందించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కందాడి సాయి రెడ్డి ,ఉపాధ్యక్షుడు ఆకుతోట శ్రీధర్.ప్రధాన కార్యదర్శి బల్ల సంతోష్,క్యాషియర్ కుటుబుద్దీన్ ,రజిత , నగేష్ మరియు సభ్యులు పాల్గొన్నారు

## నాంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ఎస్పీ మహేష్ బి.గితే



**వేములవాడ, జూలై, 01 తెలంగాణ పత్రిక :**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయం అయిన నాంపెల్లి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని ఈరోజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ సిబ్బంది ఉన్నారు.

## శాలివాన సంఘం అధ్యక్షుడుగా సూర్యవంశం నాగన్న ఏకగ్రీవంగా ఎన్నిక




**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 01:** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వరంలో అధ్యక్షుడు సూర్య వంశం నాగన్న, ఉపాధ్యక్షుడు సూర్య వంశం శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సన్నాగుల పరుశరాముడు, కార్యదర్శి కె.రాముడు, కోశాధికారి. సూర్యవంశం, ఎల్లస్వామి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు సూర్యవంశం నాగన్న మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్'లో మన కుల బంధువులందరికీ పనిముట్లు కార్పొరేషన్ లోన్లు, మిగతా సాయ సహకారాలు అందిస్తానని అన్నారు. నన్ను మనకుల బంధువులందరు ఏకగ్రీవంగా ఎన్నుకున్న ందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు. సూర్యవంశం పరుశరాముడు, కె.శ్రీనివాసులు, మాజీ అధ్యక్షుడు నరేందర్, కె.శ్రీరాములు, జి.రాముడు, ఎస్.నాగరాజు, ఎస్.రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూరిలో పాల్గొన్న జవాన్ ను సన్మానించిన సైనిక బృందం



**కామారెడ్డి ,జులై 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా బీబీపేట మండ దానికి చెందిన ఎనగండ్ల రాజు 22 సంవత్సరాల నుండి భారత దేశ సేవలో సైనికుడిగా విధులు నిర్వహిస్తున్నారు బీబీపేట వాసులు లో ఎనగండ్ల రాజు సైనిక్ ఆపరేషన్ సింధూరం లో పాల్గొని దిగ్విజయంగా ఇంటికి తిరిగి వచ్చిన శుభ సందర్భంగా ఆర్మీ రెజ్మెంట్ బోర్డు సభ్యుల బృందం .సైనికుని స్వగ్రామం బిబిపేట్ లోని సొంత ఇంటికి వచ్చి ఆర్మీ సైనిక దంపతులు ఎన్నేగండ్ల రాజు మీనా. దంపతులను తల్లిదండ్రులను సన్మానించి పాదాభివందనం చేశారు ఆర్మీ రెజ్మెంట్ బోర్డ్ సభ్యుల బృందం సిఐ శివ నందుల శ్రీనివాస్ . సుబేధర్. టి రాములు. హవ్వల్ దర్ ఎనుగన్ల రాజు . లానుస్ నాయక్ రాజేశ్వర్ రెడ్డి. సిపాయి స్వామి. సిపాయి అనుదీప్ రెడ్డి.. గ్రామస్తులు నర్సింహులు రమేష్ దేవరాజు శ్రీనివాస్ రవి సుదర్శన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆర్మీ రెజిమెంట్ సైనికులు మాట్లాడుతూ దేశభక్తి కోసం మనదంతా సైనికులం మై భరతమాత సేవ కోసం సేవ చేసి మాతృభూమి రక్షణకై జీవించాలని భారతమాత రక్షణకై ప్రతి సైనికుడు దీక్షతో పనిచేస్తున్న సందర్భాన్ని గ్రామంలోని సైనికుని ప్రతి ఒక్కరూ గౌరవించుకొని ఆరాధించాలని ఆపరేషన్ సింధూరిలో పాల్గొన్న సైనికునికి పాదాభివందనం చేసి గౌరవ వందనం చేశారు

## పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**ఎల్లారెడ్డి, జులై 1(తెలంగాణ పత్రిక):** సదాశివనగర్ మండలంలోని యాచారం తండా ప్రాథమిక పాఠశాలలో పే బ్యాక్ అఫ్ టు దా అవార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు,పలకలను ఆ సంస్థ సభ్యులు మంగళవారం అందజేశారు.ఈ సంద ర్భంగా సంస్థ ప్రతినిదులు మాట్లాడుతూ... విద్యార్థులు మంచి చదువులు చదువుకొని తమ తల్లిదండ్రుల ఆశయాలు నెంవేరేలా ఉన్నత శిఖరాలకు చేరాలని అన్నారు. అనంతరం తాండకు చెందిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన రాథోడ్ సురేందర్ ను సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మీనాయక్ తండా ప్రధానోపాధ్యాయుడు పండరి,తండా నాయకులు శంకర్ నాయక్,బాబ్యా నా య్క్,పీర్ సింగ్,శ్రీరామ్, గంగారాం, గణేష్, విజయ్,దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమిద్దాం

- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను




**నేరేడుచర్ల : జులై 1 తెలంగాణ పత్రిక :**భారత దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను అన్నారు. మంగళవారం నాడు ఆయన నేరేడుచర్ల మండల కేంద్రంలో పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్టను మోడీ తాకట్టు పెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మోడీ ట్రంప్ మాటలను సైతం ఖండించలేదని వారు అన్నారు. భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ప్రయోజనాలను కాపాడతామని గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవానికి, ఇటువంటి కఠినమైన బహిష్కరణ చర్యల నేపథ్యంలో తన సొంత ప్రజలకు కనీస గౌరవాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు. దేశంలోని యువతకు అవసరమైన నిర్దిష్ట ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని వారు ధ్వజమెత్తారు. ట్రంప్ ను ప్రపంచ అధ్యక్షుడుగా చేసేందుకే మోడీ విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మోడీ, ట్రంప్ వల్ల ఆయా దేశాలకు ఒరిగిందేమి లేదని వారు ఉద్ఘటించారు.అందుకే ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూలై 2న చలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడికి పిలుపునిస్తుందని ఇట్టి కార్యక్రమానికి యావత్ యువత కదిలి రావాలని పిలుపునిచ్చారు.

## భూభారతి దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం జులై 01 (తెలంగాణ పత్రిక ):-**భూభారతి దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశం చారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరం నుండి భూ భారతి దరఖాస్తుల పరిష్కారం,నజరి నక్షా తయారి,బిఎల్ఓలకు శిక్షణ నిర్వాహణ పై జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మంగళవారం ఆర్డీఓలు,తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో 1200 ఓటర్ల కంటే ఎక్కువగా ఉంటే అదనపు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని,అదేవిధంగా కొత్త పోలింగ్ స్టేషన్లలకు బీఎల్ఓలను నియమించాలని సూచించారు.ఎన్నికలకు సంబంధించిన అన్ని శిక్షణా కార్యక్రమాలను ఈ నెల 3వ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించాలని, అందుకు మాస్టర్ ట్రైనర్లను నియమించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.దీంతో పాటు జిల్లాలోని జీహెచ్ఎంసీ పరిధిలో నజరీనక్షాకు సంబంధించి ఆయా పోలింగ్ స్టేషన్ల సరిహద్దుల్లోకి వచ్చే అన్ని కుటుంబాలు,ప్రతి ఇంట్లోని ఓటర్ల సంఖ్య సమగ్ర సర్వే చేపట్టాలని ఆదేశించారు.ఉన్న ఇంటి నెంబరు ఓటరు లిస్టులో ఉన్న ఇంటి నెంబరు సరి చూసుకోవాలి అని అన్నారు.భూ భారతి చట్టం అమలులో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో వచ్చిన 22,096 దరఖాస్తులలో 21,718 ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని,మిగిలిన వాటిని కూడా ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.దరఖాస్తుల నమోదులో సాంకేతిక లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని అన్నారు.జిల్లాలో వచ్చిన దరఖాస్తులన్నింటిని ఈ నెల 10వ తేదీ వరకు పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత ఆర్డీఓలు,తహసీల్దార్ ను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్ఓ సంగీత,కలెక్టరేట్ సూపరి టెండెంట్లు, ఆర్డీఓలు, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ డాక్టర్స్ డే సందర్బంగా భరత్ కుమార్ సన్మానించిన స్టేట్ ఎస్ బి ఐ మేనేజర్ శ్రావణ్ కుమార్



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 01:** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని శ్రీ సరోజిని మల్టీస్పెషల్ హాస్పిటల్ యజమాని, డాక్టర్ భరత్ కుమార్'ని జాతీయ డాక్టర్స్ డే పురస్కరించుకొని ఈ సందర్భంగా పట్టణ కేంద్రానికి చెందిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకు మేనేజర్ శ్రావణ్ కుమార్'కు డా.భరత్ కుమార్ ను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ కేంద్రంలోని శ్రీ సరోజినీ మల్టీ స్పెషల్ హాస్పటల్ లో ఉచిత సేవలు డయాలసిస్, ఆరోగ్యశ్రీ, వంటి సేవలను అందిస్తున్న హాస్పిటల్ ను, వైద్యం సేవలు అందిస్తున్న వైద్య బృందని, స్టాప్ ను అభినందించారు.

## జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి అకస్మిత తనిఖీ



**నేరేడుచర్ల జూలై 01 తెలంగాణ పత్రిక :**నేరేడుచర్ల మండలంలో నేరేడుచర్ల మరియు, దిర్శించర్ల పశువైద్యశాల్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో విలేకరు సమావేశంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో ఒక ఏడి, నలుగురు పశువైద్యులు, 14 మంది వీఎ పోస్టులు ఖాళీగా ఉన్నాయని. సూర్యపేట జిల్లావ్యాప్తంగా 5 ఏరియా పశు వైద్యశాల లు, 41 ప్రాథమిక పశువైద్యశాలలు, 42 సబ్ సెంటర్లు, 4 మొబైల్ పశువైద్య వాహనాలు, 80 మంది గోపాలమిత్రులు పశు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రి అధికారితోపాటు, మేళ్లచెరువు,దొండపాడు, తమ్మారం , వైద్యశాలలో పశు వైద్యాధికారి పోస్టల్ తో పాటు 17 వి ఏ పోస్టులకు గాను 14 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో వర్షాకాలంలో పశువులు మరియు కోళ్లు గొర్రెలకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని టీకాలు వేయించుకోవాలని ఏదైనా ఓ వ్యాధి సంక్రమిస్తే వెంటనే అప్రమత్తమై పశు వైద్య సహాయ సంచాలకులు సంప్రదించాలని అన్ని రకాల టీకాలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు.జిల్లాలో 60 వేల పశువులకు కృత్రిమ గర్భదారం చికిత్సలు నిర్వహించి టీకాలు ఉచితంగా అందిస్తామని ప్రతి వైద్యశాలలో గడ్డి విత్తనాలు 75% సబ్సిడీపై ఐదు కేజీల బ్యాగును 123 రూపాయలకు అందిస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ప్రస్తుత కాలంలో పశువులకు భీమా సౌకర్యం ఏమీ అందుబాటులో లేదన్నారు ముఖ్యంగా రైతులు ఖనిజ లవణాలను పోషకాలను గేదెలకు కృషి చేయాలన్నారు ఇందు గాను వారు హైదరాబాద్ రాజేంద్రనగర్ పశు వైద్య విశ్వవిద్యాలయం రూపొందించిన అత్యంత పోషక ఖనిజలవనాలు కలిగిన మినరల్ మిక్సర్ ప్యాకెట్లను వారు మార్కెట్లో కేజీ ప్యాకెట్ 200 రూపాయలు ఉన్న ప్యాకెట్ ను కేవలం కేజీ 50 రూపాయలకే అందిస్తామని కోదాడలో పశు వైద్యశాలలో ఒక టన్ను మినరల్ మిక్చర్ ఖనిజలవనాలు అందుబాటులో ఉంచామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఇందుకుగాను ఇంకా అభివృద్ధి చేయడం కొరకు తమ వంతు కృషిగా జిల్లా కలెక్టర్ ని కూడా రీవలింగ్ ఫండు ఐదు లక్షల రూపాయలు ఏర్పాటు చేయమని అడిగామని రానున్న రోజుల్లో ప్రతి మండలంలో రైతులకు పాడి పరిశ్రమపై పూర్తి అవగాహన కల్పించేందుకు గేదెలకు ఆవులకు పోషక విలువలు అందించే దిశగా క్యాంపులు ఏర్పాటు చేసి సలహాలు సూచనలు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పశు వైద్యశాల సహాయ సంచాలకులు కే సత్యనారాయణ సిబ్బంది ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత పాలిథిన్ కవర్లు వాడుతున్న దుకాణదారులకు జరిమానా మున్సిపల్ కమిషనర్



**సంగారెడ్డి జూలై 1 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :**సంగారెడ్డి మున్సిపాలిటీ సిబ్బంది మంగళవారం సంగారెడ్డి లో ఆకస్మికంగా దుకాణాలను తనిఖీలు నిర్వహించారు. నిషేధిత పాలిథిన్ కవర్లు వాడుతున్న రెండు దుకాణదారులకు 5000 రూపాయల జరిమానా విధించారు. మున్సిపాలిటీకమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా దుకాణదారులు నిషేధిత పాలిత కవర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నిసార్లు చెప్పినా వినకుండా పాలిథిన్ కవర్లను అమ్మినటువంటి దుకాణదారులకు జరిమానా ఎక్కువ విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి దుకాణం దారులకు వాడద్దు అని మేము ఇదివరకే మున్సిపల్ తరఫున జారీ చేయడం జరిగినది కాబట్టి ఎవరు కూడా నిషే ధిత పాలిథిన్ కవర్లో వాడితే జరిమానా తప్ప కుండా విధిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
బుధవారం, జూలై 02, 2025
కరీంనగర్



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య దినోత్సవ వేడుకలు



**చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, జులై 01 :**చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వైద్యులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి కీర్తి శేషులుడాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ గౌరవార్థం జూలై 01, 1991న మొదటిసారిగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరిపారు.ఆరోగ్య రంగానికి ఆయన చేసిన కృషికి నివాళులర్పించడానికి జులై 1వ తేదీన ఆయనను స్మరిస్తూ జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నమన్నారు. భారత ప్రభుత్వం 1991లో అధికారికంగా వైద్య దినోత్సవాన్ని ప్రకటించింది. నాటి నుంచి ప్రతీ సంవత్సరం జులైన 1న డాక్టర్స్‌డేను దేశ వ్యాప్తంగా జరుపుకోవడం ఆనవాయితీ గా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ లు సాత్విక,కృష్ణవేణి, రేణుక, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి

- అర్హత లేని టీచర్లను పెట్టి బోధిస్తున్న ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలి
- విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి
- విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి
- ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 01 (తెలంగాణ పత్రిక) :**ఆలేరు మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల లో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ జరుగుతుందని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో షూ బెల్టు పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని,విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ డిమాండ్ చేశారు.మంగళవారం రోజున ఆలేరు మండల కేంద్రం లోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆలేరు మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ విచ్చలవిడిగా జరుగుతుందని ప్రైవేట్ విద్యా సంస్థల్లో తల్లిదండ్రులతో సంప్రదించకుండా సమావేశం ఏర్పాటు చేయకుండా యజమాన్యమే సొంత నిర్ణయం తీసుకొని విచ్చలవిడిగా ఫీజులను తీసుకుంటున్నారని,విద్యా సంవత్సరంలో షూస్,బెల్టు,దుస్తులు అమ్ముతూ వ్యాపారం కొనసాగిస్తున్నారని విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని,విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని,ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మద్దెల సాయి గణేష్,మండల నాయకులు సాయి తేజ,కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నేరేడుచర్ల వైద్యుల దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం




**నేరేడుచర్ల: -జులై 1 తెలంగాణ పత్రిక :**జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నేరేడుచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పున్న నాగిని, డాక్టర్ శృతి,డాక్టర్ సౌమ్యశ్రీ, బస్తీ దవాఖాన డాక్టర్ సాయిరాం హెల్త్ అసిస్టెంట్ నరసయ్య తదితరులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి నేతృత్వంలో సన్మానం జరిగింది. వారు మాట్లాడుతూ వైద్యులు సమాజానికి ఎనలేని సేవలందిస్తున్నారని, వారిని గౌరవించడం మన సమాజ బాధ్యత. వారి సేవలు ఎనలేనివి అని వారు సమాజంలో గొప్ప ఉన్నతమైన స్థానాన్ని పొంది అందరి మన్ననలు పొందుతున్నారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ సీతారామరెడ్డి, డిస్టిక్ చైర్‌పర్సన్ బట్టు మధు, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు రామస్వామి, కందిబండ శ్రీనివాస్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, కీత కనకయ్య, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలకు3 28 కోట్లు మంజూరు కామారెడ్డి జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ,జిల్లా 1 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లాలోని 16 జూనియర్ కళాశాలకు మంజూరైన 3.28 కోట్లు రూపాయలు నిధులు వినియోగంపై జిల్లా నోడల్ అధికారి మరియు కళాశాల ప్రిన్సిపల్లతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ ,ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం,ఆయా కళాశాలల ప్రిన్సిపల్ పంచాయతీరాజ్ ఇంజనీర్ పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా కత్తెరపాక శ్రీనివాస్




**బోయినపల్లి (తెలంగాణ పత్రిక, జులై, 01) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన ధూంధాం కళాకారుడు కత్తెరపాక శ్రీనివాస్ ని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవ ంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఇన్చార్జి సిద్దిపేట శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కత్తెరపాక శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో కళాకారులది కిలక పాత్ర అని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులందరికీ ఉద్యోగాలు కల్పించాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు దరువు, అనువోజు వెంకటేశం, నకిరేకంటి కిరణ్, లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు
పొందుర్తి ధర్మేందర్, మాట్ల కుమార్, అశోక్, మహేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ప్రకారమే కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

- జులై 31 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించుకోవాలి
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ





**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 1:**తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టంలో పేర్కొన్న విధంగా గ్రూప్ -1, గ్రూప్ -2 , గ్రూప్ - 3 ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ సభ ఎంఎస్ఎఫ్ జిల్లాకు ఇన్చార్జి మోహన్ మాదిగ అధ్యక్షత జరిగింది.అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎమ్మార్పీఎస్ విజయం సాధించిందని అన్నారు. ఈ ఎస్సీ వర్గీకరణలో అన్ని శాఖల్లో రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కానీ ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగలకు దక్కుండ కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న విద్యా, ఉద్యోగ నియామకాల్లో మాదిగలు నష్టపోతున్నారని అన్నారు.కనుక ప్రభుత్వం ఈ విషయం మీద దృష్టి సారించి ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని అన్నారు .ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగలకు దూరం చేయాలని చూస్తే సహించబోమని .అన్ని విద్యారంగ నియామకాల్లో, అన్ని ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ మొదలైన తరువాతనే మాదిగ జాతికి గుర్తింపు గౌరవం లభించిందని అందువల్ల ఎస్సీ వర్గీకరణ విజయం తరువాత జరుగుతున్న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం జూలై 7 న ఘనంగా నిర్వహించి ,జాతి జెండా పండుగగా భావించి ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు తలకొప్పుల సైదులు మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు మధు మాదిగ , జిల్లా సీనియర్ నాయకులు దైద రవి మాదిగ మాచర్ల ప్రతాప్ మాదిగ , ఎమ్మెస్ ఎఫ్ జిల్లా-నేత బన్ని మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే జిఎం గా అదనపు బాధ్యతలు స్వీకరించిన సందీప్ మాథుర్

- అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జనరల్ మేనేజర్





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 01 తెలంగాణ పత్రిక :** దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ మంగళవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఆయన 1988 బ్యాచ్ ఐఆర్ఎస్ఎస్ఈ (ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నలింగ్ ఇంజనీర్) కేడర్‌కు చెందినవారు. సందీప్ మాథుర్ విశాఖపట్నంలో ప్రధాన కార్యాలయం కలిగిన నూతన దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌గా నియమితులయ్యే ముందు,రైల్వే మంత్రిత్వ శాఖలోని రైల్వే బోర్డులో ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/సిగ్నలింగ్ గా విధులను నిర్వర్తిచేవారు. సిగ్నలింగ్‌కు సంబంధించిన వివిధ సాంకేతిక పురోగతులు మరియు విధానాలను అమలు చేయడంలో సందీప్ మాథుర్ కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సందీప్ మాథుర్, దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్ర వాల్, దక్షిణ మధ్య రైల్వే వివిధశాఖలకు చెందిన ప్రధాన అధిపతులు మరియు ఇతర సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆరు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు పాల్గొన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రైల్వే కార్యకలాపాల భద్రత ఎల్లప్పుడూ ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలని, వర్షాకాలం నేపథ్యంలో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు పిలుపు నిచ్చారు.ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటును నిశితంగా పర్యవేక్షించాలని, రైలు కార్యకలాపాల సమయ పాలనను నిర్ధారించుకోవాలని సందీప్ మాథుర్ అధికారులకు సూచించారు. రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులతో సహా జోన్ అంతటా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నప్పుడు పని నాణ్యతను,
భద్రతా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని సందీప్ మాథుర్ సూచించారు.గడచిన కొన్ని సంవత్సరాల కాలంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ సాధించిన ప్రగతిని సిబ్బంది అంకితభావాన్ని సందీప్ మాథుర్ ప్రశంసించారు..

## ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లికి బోనాల పండుగ

- పోతారాజుల వేషధారలతో ఆకట్టుకున్న కళాకారులు
- అంగరంగ వైభవంగా నిర్వహించిన కన్నూర్
- ముదిరాజ్ ల అధ్యక్షుడు కిన్నెర తిరుపతి



**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( జులై 1 ) :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని కన్నూర్ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కన్నూర్ ముదిరాజ్ కుల సంఘ అధ్యక్షులు కిన్నెర తిరుపతి అన్నారు. కన్నూర్ లో బోనాల పండగ సందర్భంగా కిన్నెర తిరుపతి మాట్లాడుతూ కన్నూర్ గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం బోనాల పండుగ జరిపామని మళ్లీ తిరిగి ఇప్పుడు పెద్దమ్మ తల్లి బోనాల పండుగ జరుపడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కన్నూర్ గ్రామంలో ముదిరాజుల దైవమైన పెద్దమ్మ తల్లి కి అన్ని రకాల నైవిద్యాలతో బోనాల పండుగ చేయడం జరిగిందని ఆయన అన్నారు.కన్నూర్ ప్రజలు, రైతులు, అన్ని వర్గాల వారు సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ పెద్దమ్మతల్లిని ప్రార్థిస్తూ పెద్దమ్మ తల్లి బోనాల పండుగను కన్నూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. పెద్దమ్మ తల్లి బోనాల జాతరలో పెద్దమ్మ తల్లి వేషాధారణ, పోతురాజుల వేషాదరణ, కన్నూర్ గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. పెద్దమ్మ తల్లి బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించిన ముదిరాజ్ కుల సంఘ నాయకులకు, సభ్యులకు కన్నూర్ గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు. పెద్దమ్మ తల్లి బోనాల జాతరకు సహకరించిన ముదిరాజ్ కుటుంబ సభ్యులందరికీ కిన్నెర తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షులు బచ్చల చంద్రమౌళి, కోశాధికారి నూనె విగ్నేశ్వర్, సభ్యులు, నూనె మొగిలి, చెక్క రాజు, నూనె అశోక్,పిట్టల శ్యామ్, బచ్చల శ్రీనివాస్, నూనె సంపత్ మరియు పాడాల్దాస్ నూనె సారయ్య , గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జులై 9, 10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 1 (తెలంగాణ పత్రిక) :**కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు . జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.
ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0-5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## మహిళా సంఘాల సభ్యులను ఓపెన్ టెన్త్,ఓపెన్ ఇంటర్ చదివించాలి



**చిగురుమామిడి,జూలై01(తెలంగాణ పత్రిక):** చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాసం మధుసూదన్, ఎంఈఓ పావని, ఏపిఎం మట్టెల సంపత్ ల ఆధ్వర్యంలో మండలంలోని హెడ్మాస్టర్లు, వివోలు సీసీల కు మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో మండలంలోని వివిధ గ్రామాల స్వయం సహాయక సంఘాల సభ్యులలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి ఫెయిల్ అయిన సభ్యురాలు మరియు ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన సభ్యురాల వివరాలు అన్ని గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల వారిగా వివరాలు సేకరించడం జరిగిందని, అట్టివారిని పదవ తరగతి పరీక్షల కోసం మీ సేవ కేంద్రాల ద్వారా నమోదు చేయించాలని, ఓపెన్ టెన్త్ ఫీజు ఓసి అభ్యర్థులకు రూపాయలు 1550 ఎస్సీ , ఎస్టి , బిసి , మైనార్టీ అభ్యర్థులకు
రూపాయలు 1150 చెల్లించాలని తెలియజేయడం జరిగింది.
ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లకు ఓసి అభ్యర్థులకు రూపాయలు 1800 ఎస్సీ, ఎస్టి , బిసి , మైనార్టీ అభ్యర్థులకు 1500 రూపాయలు చెల్లించాలని తెలియజేయడం జరిగింది కావున అర్హత కలిగిన ప్రతి సభ్యురాలిని టెన్త్ ఇంటర్ పరీక్షలు ఓపెన్ స్కూల్ ద్వారా రాయడానికి ప్రోత్సహించాలని తెలపడం జరిగింది.

# మరో ఇంట్రెస్టింగ్ మూవీతో వస్తున్న అల్లరి నరేశ్.. ఆసక్తికరంగా ఫస్ట్ లుక్




ఒకప్పుడు తన కామెడీ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన నటుడు అల్లరి నరేశ్ ఇప్పుడు విభిన్నమైన కథలను ఎంచుకుంటూ నటుడిగా తన రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తున్నారు. ఈ రోజు తన పుట్టినరోజు సందర్భంగా ఆయన తన 63వ చిత్రానికి సంబంధించిన కీలక అప్‌డేట్‌ను అభిమానులతో పంచుకున్నారు. మెహర్ తేజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'ఆల్కహాల్' అనే ఆసక్తికర టైటిల్‌ను ఖరారు చేస్తూ, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది.ఆసక్తికరంగా ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇందులో అల్లరి నరేశ్ పూర్తిగా మద్యానికి బానిసైన వ్యక్తిగా, గందరగోళంలో ఉన్నట్లు కనిపిస్తున్నారు. తనదైన నటనతో కామెడీనే కాకుండా భావోద్వేగాలను కూడా అద్భుతంగా పండించగల నరేశ్.. ఈ చిత్రంలో మరో శక్తివంతమైన పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని స్పష్టమవుతోంది.ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో అల్లరి నరేశ్‌కు జోడీగా నటి రుహాని శర్మ నటిస్తుండగా, విలక్షణ సంగీత దర్శకుడు గిబ్రాన్ స్వరాలు సమకూరుస్తున్నారు. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ సినిమా, నరేశ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# 'కే-ర్యాంప్' ఫస్ట్ లుక్ : ఊర మాస్ లుక్‌లో కిరణ్ అబ్బవరం



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం వరుస హిట్స్‌తో టాలీవుడ్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. ఇటీవలే 'క' అనే సినిమా ద్వారా బ్లాక్‌బస్టర్ అందుకున్న కిరణ్.. ఇప్పుడు మరో యూనిక్ టైటిల్‌తో తెరకెక్కుతున్న 'కే-ర్యాంప్' సినిమాతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేయడానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్‌లో కిరణ్ అబ్బవరం మాస్ గెటప్‌లో చొక్కా, లుంగీ ధరించి చిరునవ్వుతో స్టైల్‌గా ముందుకు నడుస్తూ కనిపిస్తున్నారు. వెనుకవైపు ఫైర్ ఎఫెక్ట్‌లతో తయారైన హార్ట్ షేప్ బాటిల్స్ డెకరేషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పోస్టర్ మొత్తం స్టైల్, ఫన్, ఫైర్ మూడూ కలగలిపినట్టుగా ఉండి సినిమా టోన్‌పై ఆసక్తిని పెంచింది. ఫస్ట్ లుక్‌తోనే అభిమానుల అంచనాలు మరింత పెరిగిపోయాయి. ఈ చిత్రానికి జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఇది ఆయన తొలి చిత్రం కాగా.. కథ, స్క్రీన్‌ప్లే కూడా ఆయనే అందిస్తున్నారు. కిరణ్‌కు జోడిగా యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాలో కూడా కిరణ్ న్యూ ఎనర్జీతో, మాస్ డైలాగ్ డెలివరీతో అభిమానులను ఆకట్టుకునేలా ఉన్నాడు. కే-ర్యాంప్ టైటిల్‌ను పోస్టర్ డిజైన్‌లో కూడా స్టైలిష్‌గా ప్రెజెంట్ చేయడం విశేషం. ఈ సినిమాను హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులోయిడ్స్ బ్యానర్లపై రాజేశ్ దండ, శివ బొమ్మక్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# ఎన్టీఆర్ సినిమా కోసం అమ్మడి డిమాండ్..!

సప్త సాగరాలు దాటి సినిమాతో సూపర్ పాపులర్ అయిన రుక్మిణి వసంత్ ఇప్పుడు టాలీవుడ్ లో ఫేవరెట్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకుంది. మామూలుగానే కన్నడ నుంచి వచ్చిన భామలకు మంచి డిమాండ్ ఉంటుంది. సో సప్త సాగరాలు దాటి సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించిన రుక్మిణి ఇక్కడ వరుస ఛాన్స్ లు అందుకుంటుంది. ఆల్రెడీ నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసిన రుక్మిణి ఆ సినిమాతో అంత ఇంపాక్ట్ చూపలేకపోయింది. ఆ సినిమా కూడా ఎప్పుడో తీశారన్నట్టుగానే వచ్చింది. ఇక ఇదిలా ఉంటే ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో ప్రాజెక్ట్ లో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. ఈమధ్యనే అమ్మడు షూటింగ్ లో పాల్గొన్నదని తెలుస్తుంది. ఎన్టీఆర్ తో ఛాన్స్ అంటే రుక్మిణికి టాలీవుడ్ లో స్టార్ స్టేటస్ వచ్చినట్టే లెక్క. ఐతే ఈ సినిమాలో నటించేందుకు గాను అమ్మడు భారీగానే రెమ్యునరేషన్ అందుకుంటుందని తెలుస్తుంది. కన్నడ సినిమాల్లో హీరోయిన్స్ కి అంత ఎక్కువ పారితోషికం ఉండదు. అక్కడ స్టార్ హీరోయిన్స్ కే కోటి కన్నా ఎక్కువ ఇవ్వరు. రుక్మిణి వసంత్ అయితే ఇప్పటివరకు మేకర్స్ ఇచ్చిన పారితోషికం తీసుకోవడమే కానీ తను డిమాండ్ చేసింది లేదు. ఐతే ఎన్టీఆర్ సినిమాకు మాత్రం అమ్మడు కోటిన్నర దాకా రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందని టాక్. తెలుగు హీరోయిన్స్ అది కూడా కాస్త ఫాం లో ఉన్న హీరోయిన్స్ కి కోటిన్నర ఏంటి 2 కోట్ల నుంచి 3 కోట్లు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఐతే ఈమధ్య స్టార్ హీరోలంతా భారీగా రెమ్యూనరేషన్ పెంచారు కాబట్టి హీరోయిన్స్ కూడా అందుకు తగినట్టుగానే డిమాండ్ చేయాలని ఫిక్స్ అయ్యారు.



# 'కన్నప్ప'పై పైరసీ పంజా..

ప్రతిష్ఠాత్మకంగా, పాన్ ఇండియా స్థాయిలో రూపుదిద్దుకున్న 'కన్నప్ప' చిత్రంపై పైరసీ భూతం పంజా విసిరింది. ఈ చిత్రానికి సంబంధించిన వేలాది పైరసీ లింకులు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షం కావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామంపై 'కన్నప్ప' చిత్ర బృందం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు హీరో మంచు విష్ణు హార్ట్ బ్రేకింగ్ అంటూ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఇప్పటివరకు 30,000కు పైగా పైరసీ లింకులను గుర్తించి తొలగించినట్లు వెల్లడించారు.

"మా 'కన్నప్ప' సినిమా పైరసీకి గురవుతోంది. ఇది చాలా బాధాకరం. ఇప్పటికే 30,000 పైచిలుకు పైరసీ లింకులను తొలగించాం. పైరసీ అనేది ముమ్మాటికీ దొంగతనమే. మనం మన పిల్లలకు దొంగతనం చేయమని నేర్పించం కదా? పైరసీ కంటెంట్ చూడటం కూడా అలాంటిదే. దయచేసి దీనిని ప్రోత్సహించకండి. సరైన మార్గంలో సినిమాకు మద్దతు ఇవ్వండి" అని విష్ణు విజ్ఞప్తి చేశారు.

ఎంతో శ్రమ, పెట్టుబడితో నిర్మించే సినిమాలను పైరసీ రూపంలో దెబ్బతీయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. సినిమా పరిశ్రమను తీవ్రంగా నష్టపరిచే పైరసీని అరికట్టేందుకు ప్రేక్షకుల సహకారం ఎంతో అవసరమని విష్ణు అభిప్రాయపడ్డారు. సినిమాను థియేటర్లలో లేదా అధికారిక ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో మాత్రమే చూసి, తమ కష్టానికి ప్రతిఫలం అందించాలని కోరారు.




# క్రేజీ మూవీకి సీక్వెల్

'ఈ నగరానికి ఏమైంది' సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని, ముఖ్యంగా యువతను ఆకట్టుకుని సంచలన విజయం సాధించి కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది. సినిమా రీరిలిజ్ మరింత ఆసక్తిని కలిగించింది. ఇప్పుడు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా సీక్వెల్ ను అధికారికంగా ప్రకటించారు. 'ఈఎన్ఈ రిపీట్ 'టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో మళ్ళీ అదరగొట్టబోతోందనే హామీ ఇస్తోంది. దాదాపు ఒరిజినల్ స్టార్ కాస్ట్, టెక్నికల్ టీంతో తిరిగి వస్తోంది ఈ సీక్వెల్. ఫస్ట్ పార్ట్‌లో అందరినీ అలరించిన గ్యాంగ్ విశ్వక్ సేన్, సాయి సుశాంత్ రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేష్ కాకుమాను మరోసారి అలరించబోతున్నారు.

# గురూజీ కాంపౌండ్ లో రానా!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో భారీ మైథలాజికల్ థ్రిల్లర్ చిత్రం లాక్ అయినట్లు ప్రచారంలో ఉన్న సంగతి తెలిసిందే. బన్నీ చేయాల్సిన స్క్రిప్ట్ తిరిగి తిరిగి తారక్ వద్దకు చేరినట్లు వినిపిస్తుంది. బన్నీ అట్లీకి లాక్ అయిన తర్వాత ఇదే స్టోరీ రామ్ చరణ్ వద్దకు వెళ్లిందని ప్రచా రంలోకి వచ్చింది. అక్కడ నుంచి తారక్ వద్దకు వెళ్లినట్లు జోరుగా వినిపిస్తుంది. తారక్ కూడా లాక్ చేసినట్లు వార్తలొస్తున్నాయి. అభిషేక్ ఈ నేపథ్యంలో తాజాగా మరో కొత్త అంశం తెరపైకి వచ్చింది. ఈ కథలో దగ్గుబాటా రానా ఎంటర్ అవుతు న్నాడుట. ఇందులో ప్రతి నాయకుడి పాత్రకు గురూజీ రానాని తీసుకుంటున్నట్లు కొత్త వార్త వినిపిస్తుంది. ఈ పాత్ర ఒక స్వామిజీ తరహాలో ఉంటుందని... ప్రధాన ప్రతి నాయకుడి పాత్రగా వినిపిస్తుంది. మరి ఇందులో నిజమెంతో తెలియాలి. ఇదే నిజమైతే రానాకిది మంచి అవకాశమే. %-%వెట్టేయాన్%-% తర్వాత రానా వెండి తెరపై కనిపించలేదు. అందులో విలన్ పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత మళ్లి ఇంత వరకూ మరో సినిమా చేయ లేదు. హీరోగానూ కనిపించలేదు. విలన్ గానూ కనిపిం చలేదు. మధ్యలో నిర్మాతగా మాత్రమే బిజీగా ఉన్నా డు. హిరణ్యకశిష ప్రాజెక్ట్ అనుకున్నా? అది కార్యరూపం దాల్చలేదు. ఇలా కొంత కాలంగా రానా బండి లాగుతున్నాడు. తాజాగా గురూజీ రూపంలో మరో అవకాశం దక్కినట్లు అయింది. విలన్ పాత్రలు రానాకి కొత్తేం కాదు. %-%బాహుబలి%-%తో పాన్ ఇండియాలోనే విలన్ గా ఫేమస్ అయ్యాడు. భల్లాల దేవ పాత్రతో తన కంటూ ఓ ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్నాడు. మళ్లీ అంతటి బలమైన పాత్రలు రాలేదు. ఈ నేపథ్యంలో త్రివిక్రమ్ ఆ రేంజ్ రోల్ ఇస్తున్నట్లే కనిపిస్తుంది.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143